

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

## కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

మంగళవారం 10 మార్చి 2026 18 పేజీలు


# ఈ నిర్లక్ష్యానికి బాధ్యులు ఎవరు..???




- పొగతో కమ్ముకున్న కరీంనగర్
- డంపింగ్ యార్డ్ సమస్యకు శాశ్వత పరిష్కారం ఎప్పుడు?
- చెత్త కుప్పలకు మంటలు... నగరమంతా దట్టమైన పొగ
- శ్వాసకోశ సమస్యలతో ఇబ్బందులు పడుతున్న ప్రజలు
- 16 కోట్ల రీసైక్లింగ్ యంత్రాలు పనిచేయక పేరుకుపోయిన చెత్త
- గత పాలకవర్గం, అధికారుల నిర్లక్ష్యమే కారణమా?



**సూర్య ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో**

కరీంనగర్ నగరాన్ని డంపింగ్ యార్డ్ సమస్య మరోసారి కలవరపెడుతోంది. డంపింగ్ యార్డ్‌లో పేరుకుపోయిన చెత్త కుప్పలకు సోమవారం ఉదయం భారీగా మంటలు అంటుకోవడంతో దట్టమైన పొగ నగరమంతా వ్యాపించింది. దీంతో పలు కాలనీల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఉదయం నుంచే గాలిలో వ్యాపించిన దట్టమైన పొగ కారణంగా ప్రజలు శ్వాస తీసుకోవడానికే ఇబ్బందులు పడిన పరిస్థితి ఏర్పడింది. చెత్తలో ప్లాస్టిక్, వైద్య వ్యర్థాలు, గృహ వ్యర్థాలు వంటి అనేక రకాల పదార్థాలు ఉండటంతో మంటలు అంటుకున్నప్పుడు విడుదలైన విషపూరిత పొగ నగర ప్రజల ఆరోగ్యానికి ప్రమాదకరంగా మారింది. ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధులు, శ్వాసకోశ సంబంధిత సమస్యలు ఉన్నవారు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. 2లో

## తాగునీటి సమస్య రాకుండా కలిసికట్టుగా కృషి చేద్దాం..

- ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక విజయవంతంలో నంబర్ వన్‌గా నిలవాలి..
- ఇందిరమ్మ ఇళ్లు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి..
- ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలి..
- రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్
- చిగురుమామిడి సైదాపూర్ మండలాల్లో సమావేశాలు..
- గ్రామాల్లో సమస్యల పరిష్కారం పై ప్రత్యేక దృష్టి..
- కరీంనగర్ జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా

8లో



## మైనార్టీ సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట




- 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని విజయవంతం చెయ్యండి
- గల్ఫ్ బాధితులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం
- ఉచిత కుట్టు మిషన్ల పంపిణీ కార్యక్రమంలో మంత్రి లక్ష్మణ్ కుమార్..

**సూర్య ధర్మపురి:**

ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం ధర్మపురి (మిగతా 2లో)



## భర్త మరణం తట్టుకోలేక భార్య ఆత్మబలిదానం....

### - మామిడాలపల్లిలో విషాదం...!

**సూర్య, వీణవంక**

అనురాగ బంధానికి ఆ మరణం సాక్ష్యంగా నిలిచింది. మూడు దశాబ్దాలకు పైగా తోడున్న భర్త శాశ్వతంగా దూరమవ్వడంతో, ఆ వియోగాన్ని తట్టుకోలేక ఓ భార్య తను కూడా తనువు చాలించింది. ఈ హృదయ విదారక ఘటన కరీంనగర్ జిల్లా వీణవంక మండలం (మిగతా 2లో)

## రైతుబంధు నిధులతో ఢిల్లీకి 'రాహుల్ బంధు'

- సీఎం సీటు కోసం రేవంత్ కప్పం
- ముఖ్యమంత్రిపై మండిపడ్డ కేటీఆర్

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

రాష్ట్రంలోని రైతన్నల కడుపు కొట్టి, తెలంగాణ సొమ్మును ఢిల్లీకి మూటలు గడుతున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ (మిగతా 2లో)



# ఈ నిర్లక్ష్యానికి బాధ్యులు ఎవరు..???

సూర్య ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో



**- రీసైక్లింగ్ లేక చెత్త కుప్పలు**

కరీంనగర్ నగరంలో ప్రతిరోజూ టన్నుల కొద్దీ చెత్త సేకరించబడుతోంది. అయితే ఈ చెత్తను సక్రమంగా రీసైక్లింగ్ చేయకపోవడంతో కొదుకుండా డంపింగ్ యార్డ్‌లో కుప్పలుగా పేరుకుపోతోంది. ఎండాకాలం పూర్తిగా ప్రారంభం కాకముందే చెత్తకు మంటలు అంటుకోవడం ప్రజల్లో ఆందోళన కలిగిస్తోంది.గతంలో స్మార్ట్ సిటీ పథకం కింద చెత్త రీసైక్లింగ్ కోసం సుమారు 16 కోట్ల రూపాయల వ్యయంతో యంత్రాలు ఏర్పాటు చేసినట్లు అధికారులు ప్రకటించారు. అయితే అవి పూర్తిస్థాయిలో పనిచేయకపోవడంతో చెత్తను సకాలంలో ప్రాసెస్ చేయలేకపోయారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఫలితంగా నగరంలోని చెత్త అంతా డంపింగ్ యార్డ్‌లోనే నిల్వ ఉండిపోయి భారీ కుప్పలుగా మారింది.

**- ఆరోగ్యంపై ప్రభావం**

చెత్తకు మంటలు అంటుకోవడంతో వెలువడే పొగలో విషపూరిత వాయువులు ఉండటంతో ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడుతోంది. పొగ కారణంగా అనేక మంది దగ్గు, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, కంటి మంట వంటి సమస్యలను ఎదుర్కొంటున్నట్లు స్థానికులు చెబుతున్నారు.నగరంలోని చెత్తలో ప్లాస్టిక్, రసాయన పదార్థాలు, వైద్య వ్యర్థాలు కూడా కలిసివుండటం వల్ల పలు వ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉందని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు.

**- గత పాలకవర్గం నిర్లక్ష్యమేనా?**

డంపింగ్ యార్డ్ సమస్య కొత్తది కాదు. గత కొన్ని సంవత్సరాలుగా ఇదే సమస్య కొనసాగుతోంది. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నగరపాలక సంస్థ సరైన చర్యలు తీసుకోకపోవడంతో ఈ సమస్య తీవ్రతరమైందని పలువురు ఆరోపిస్తున్నారు.గతంలో ఈ సమస్యపై బీజేపీ పార్టీ నాయకులు తీవ్రంగా విమర్శలు గుప్పించిన విషయం తెలిసిందే. చెత్త నిర్వహణలో వైఫల్యం కారణంగానే నగర ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అప్పట్లో ఆరోపణలు చేశారు.

**- కొత్త పాలకవర్గంపై ప్రజల ఆశలు**

ఇటీవల జరిగిన ఎన్నికల్లో బీజేపీ పార్టీకి చెందిన నాయకుడు కరీంనగర్ మేయర్‌గా బాధ్యతలు చేపట్టడంతో డంపింగ్ యార్డ్ సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని నగర ప్రజలు ఆశించారు. అయితే తాజాగా చెత్తకు మంటలు అంటుకొని నగరం పొగతో కమ్మేసినా తక్షణ చర్యలు తీసుకోలేదని స్థానికులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.నగరంలో ఇంత పెద్ద సమస్య నెలకొన్నప్పటికీ తాత్కాలిక చర్యలు కూడా సరైన విధంగా చేపట్టకపోవడం ప్రజల్లో ఆందోళన కలిగిస్తోంది.

**- అధికారుల నిర్లక్ష్యం?**

కార్పొరేషన్ స్థాయిలో ఉన్నతాధికారుల నుంచి కింది స్థాయి సిబ్బంది వరకు పారిశుద్ధ్యంపై సరైన శ్రద్ధ చూపకపోవడమే డంపింగ్ యార్డ్ సమస్యకు ప్రధాన కారణమని స్థానికులు అంటున్నారు. చెత్తను సమయానికి రీసైక్లింగ్ చేయకపోవడం, డంపింగ్ యార్డ్ నిర్వహణలో నిర్లక్ష్యం వహించడం వల్లే మంటలు చెలరేగే పరిస్థితి ఏర్పడిందని విమర్శలు వినిపిస్తున్నాయి.



**- శాశ్వత పరిష్కారం కోరుతున్న ప్రజలు**

కరీంనగర్ నగర ప్రజలు ఇప్పుడు ఒకటే ప్రశ్న అడుగుతున్నారు.. డంపింగ్ యార్డ్ సమస్యకు శాశ్వత పరిష్కారం ఎప్పుడు?ఇప్పటికైనా నగర మేయర్, కార్పొరేషన్ అధికారులు ప్రత్యేక దృష్టి సారించి యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. చెత్త రీసైక్లింగ్ వ్యవస్థను సమర్థవంతంగా అమలు చేసి డంపింగ్ యార్డ్ సమస్యకు త్వరగా పరిష్కారం చూపాలని డిమాండ్ చేస్తున్నారు.డంపింగ్ యార్డ్ సమస్యను త్వరగా పరిష్కరిస్తేనే కరీంనగర్ నగర ప్రజలు పరిశుభ్రమైన వాతావరణంలో ఆరోగ్యంగా జీవించగలరని వారు స్పష్టం చేస్తున్నారు.

# మైనార్టీ సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

(మొదటి పేజీ తరువాయి)

పట్టణ కేంద్రంలోని షాదీ ఖానాలో మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మైనార్టీ ముస్లిం మహిళలకు ఉచిత కుట్టు మిషన్ల పంపిణీ కార్యక్రమంలో మంత్రి కలెక్టర్ సత్యప్రసాద్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీల సంక్షేమానికి కట్టుబడి ఉందని అన్నారు. జగిత్యాల జిల్లాలో 590 మంది మహిళలు కుట్టు మిషన్లు కావాలని దరఖాస్తు చేసుకున్నారని మంత్రి తెలిపారు. మొదటి విడతలో 590 మంది మందికి కుట్టు మిషన్లు పంపిణీ చేస్తున్నామని మిగిలిన వారికి 99 రోజుల ప్రజాపాలన – ప్రణాళికలు అందజేస్తామని తెలిపారు. జిల్లాలో మైనార్టీ రుణాల కోసం అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని సంబంధిత శాఖ మంత్రితో మాట్లాడి రుణాలు అందించడానికి చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న 99 రోజుల ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి అధికారులు సమన్వయంతో పని చేయాలని మంత్రి పిలుపునిచ్చారు. ముఖ్యంగా పారిశుధ్యం అంశంతో పాటు పెండింగ్ ఫైళ్ల అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు మంత్రి సూచించారు. 99 రోజుల ప్రణాళికలో గ్రామ, పట్టణాలలో ఉన్న సమస్యలను పరిష్కారానికి అధికారులు కృషి చేయాలని మంత్రి సూచించారు. గల్ఫ్ బాధితుల కోసం



రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలుస్తుందని మంత్రి లక్ష్మణ్ కుమార్ తెలిపారు. ఉపాధి కోసం వివిధ దేశాలకు వెళ్లి అనుకోకుండా జరిగిన ప్రమాదంలో మరణిస్తే వారి కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నారని మంత్రి లక్ష్మణ్ కుమార్ అన్నారు. గల్ఫ్ బాధితులను ఆదుకో వడానికి ప్రభుత్వం బాధిత కుటుంబానికి రూ. 5 లక్షలు అందజేస్తుందని మంత్రి తెలిపారు. ధర్మపురి నియోజకవర్గంలోని 15మంది గల్ఫ్ బాధితులకు రూ.75 లక్షలు అందజేస్తున్నట్లు మంత్రి తెలిపారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల సంక్షేమమైనా ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ మాట్లాడుతూ ప్రజాపాలన– ప్రగతి ప్రణాళికలో భాగంగా అర్హులైన లబ్ధిదారులకు కుట్టు మిషన్లు అందజేస్తామని కలెక్టర్ తెలిపారు. జగిత్యాల జిల్లా నుండి పెద్ద సంఖ్యలో గల్ఫ్ దేశాలకు ఉపాధి కోసం వెళ్తున్నారని ప్రమాదవశాత్తు అక్కడ మరణిస్తే కుటుంబం ఇబ్బందులు పడుతుందని కలెక్టర్ అన్నారు. గల్ఫ్ బాధితులకు ఆదుకోవడానికి జిల్లాలో ఇప్పటి వరకు 250 మందికి రూ. 5 లక్షలు అందజేశామని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని మహిళలు ఆర్థిక అభివృద్ధి సాధించాలని ధర్మపురి మున్సిపల్ చైర్మన్ వేముల నాగలక్ష్మి అన్నారు. కార్యక్రమంలో ధర్మపురి నియోజకవర్గంలోని మార్కెట్ కమిటీ చైర్మన్లు, మున్సిపల్ కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**హెచ్చరిక**

ఇందుమూలముగా సమస్త జనులకు తెలియజేయునది ఏమనగా నా క్లయింట్ అయిన మంద లావణ్య, W/o. Late శ్రీనివాస్, నివాసం: గోపాల్‌పూర్ గ్రామము, కరీంనగర్ రూరల్ మండలం మరియు జిల్లా కరీంనగర్ గారు గౌరవనీయ సీనియర్ సివిల్ జడ్జ్,కరీంనగర్ యందు Partition and Separate Possession అనుదావా O.S. No. 17/2025 Defendant No.3 ఉన్నారు. ఇట్టి దావాను అనుములు @ మంద అంజవ్వ మరియు ఊరడి ఇందిర అనే వారు నా క్లయింట్‌తో పాటు మంద మల్లయ్య మరియు మంద నారాయణ అనే వారి పైన ఫైల్ చేయడం జరిగింది. పై దావా కోర్ట్‌లో పెండింగ్లో ఉన్నందున ఎవరు కూడా క్రింద చూపబడిన షెడ్యూల్ భూమిని క్రయ విక్రయం చేయరాదు. చేసినచో అవి చెల్లనేరవు మరియు వారికి ఏలాంటి హక్కులు సంక్రమించవు మరియు మా క్లయింటు తీసుకోబోవు చట్టరీత్యా చర్యలకు బాధ్యులు అగుదురు అని హెచ్చరించ నైనది. పైన పేర్కొన్న వ్యక్తులు క్రింద చూపబడిన భూమిని అమ్మడానికి ప్రయత్నిస్తున్నట్లు మా దృష్టికి వచ్చినం దున బహిరంగ ప్రకటన ద్వారా ఇట్టి విషయాన్ని తెలియజేయడం జరుగుతుంది. ఇట్టి భూమి గోపాల్‌పూర్ – దుర్శేడ్ గ్రామము, కరీంనగర్ రూరల్ మండలం మరియు జిల్లాలోని Sy. No. 195, విస్తీర్ణం: Ac. 01–07 గుంటలు దీనికి హద్దులు: తూ: కోరుకంటి నారాయణ రావు గారి భూమి, ప: SRSP కెనాల్ భూమి, ఉ: SRSP కెనాల్ భూమి, దః, మంద నారాయణ గారి భూమి,

ఇట్లు,

T.VENUGOPAL, Advocate

# భర్త మరణం తట్టుకోలేక భార్య ఆత్మబలిదానం...

(మొదటి పేజీ తరువాయి)

మామిడాలపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. వివరాల ప్రకారం.... మామిడాలపల్లికి చెందిన శంకరయ్య – పద్మ దంపతులకు ఒక కుమారుడు, కుమార్తె ఉన్నారు. పిల్లలిద్దరికీ వివాహాలు కావడంతో వారు వేర్వేరు ప్రాంతాల్లో స్థిరపడ్డారు. శంకరయ్య గత మూడేళ్లుగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతుండగా, పద్మ ఆయనకు కంటికి రెప్పలా సేవలందిస్తూ వస్తోంది. సోమవారం అనారోగ్యం క్షీణించి శంకరయ్య కన్నుమూశారు. అప్పటి వరకు సేవలు చేసిన భర్త విగతజీవిగా పడి ఉండటం చూసి పద్మ తట్టుకో లేకపోయింది. ఆయన లేని లోకంలో ఉండలేనని భావించి, ఒంటిపై పెట్రోల్ పోసుకుని నిప్పంటించుకుంది.స్థానికుల ద్వారా సమాచారం అందుకున్న వీణవంక ఎస్ఐ ఆవుల తిరుపతి వెంటనే సంఘటనా స్థలానికి చేరుకు న్నారు. మృతదేహాలను పరిశీలించి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నా రు. ఒకేరోజు భార్యాభర్తలు ఇద్దరూ మరణించడంతోమామిడాలపల్లి గ్రామం లో విషాద ఛాయలు అలముకున్నాయి. ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



# రైతుబంధు నిధులతో ఢిల్లీకి 'రాహుల్ బంధు'

(మొదటి పేజీ తరువాయి)

కేటీఆర్ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రేవంత్ రెడ్డి రాష్ట్రంలో 'రాహుల్ బంధు' అనే కొత్త పథకాన్ని అమలు చేస్తున్నారని ఆయన ఎద్దేవా చేశారు. సోమవారం సిరిసిల్లలో నిర్వహించిన నూతన కౌన్సిలర్ల ఆత్మీయ సన్మాన కార్యక్రమంలో కేటీఆర్ పాల్గొని మాట్లాడారు.

**- రైతులకు మొండిచేయి.. ఢిల్లీకి వేల కోట్లు**

?రైతులకు ఇవ్వాల్సిన రైతుబంధు నిధులను నిలిపివేసి, ఆ సొమ్మును రాహుల్ గాంధీ కుటుంబ అవసరాల కోసం మళ్లిస్తున్నారని కేటీఆర్ ఆరోపించారు. రాహుల్ గాంధీ కుటుంబానికి ఎప్పుడు అవసరం వచ్చినా రేవంత్ రెడ్డి వేల కోట్లు పంపిస్తున్నారన్నారు. ఏడాదికి వెయ్యి కోట్ల రూపాయల 'రాహుల్ బంధు' పథకం మాత్రం రాష్ట్రంలో పక్కాగా అమలవుతోందని,తన ముఖ్యమంత్రి పీఠాన్ని కాపాడుకోవడానికే రేవంత్ రెడ్డి ఒక సామంత రాజులా ఢిల్లీ గద్దెకు కప్పం కడుతున్నారని కేటీఆర్ విమర్శించారు. ఇప్పటికే నాలుగు సార్లు రైతుబంధును ఎగవేసి రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం వంచించిందని మండిపడ్డారు.

**-ఆరు గ్యారంటీలకు చట్టబద్ధత ఏదీ ?**

?ఎన్నికల సమయంలో సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే వంటి అగ్రనేతలు వచ్చి 100 రోజుల్లో ఆరు గ్యారంటీలకు చట్టబద్ధత కల్పిస్తామని హామీ ఇచ్చారని కేటీఆర్ గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చి ఏడాది గడుస్తున్నా ఆ ఊసే లేదని, ప్రజలను డిక్లరేషన్ల పేరుతో మోసం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పేదల భూములు లాక్కొని, ఇళ్లను కూలగొట్టి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తూ సంపాదిస్తున్న డబ్బును కూడా ఢిల్లీకే పంపుతున్నారని ధ్వజమెత్తారు.

**-అసెంబ్లీలో ప్రైవేట్ మెంబర్ బిల్లు**

?వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో ఆరు గ్యారంటీలకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ తరఫున 'ప్రైవేట్ మెంబర్ బిల్లు' ప్రవేశపెడతామని కేటీఆర్ ప్రకటించారు. తాము పెట్టబోయే బిల్లుకు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు కూడా మద్దతు తెలపాలన్న కేటీఆర్, వారి నాయకుడు రాహుల్ గాంధీ ఇచ్చిన హామీలనే మేము బిల్లు రూపంలో తెస్తున్నామన్నారు. ప్రభుత్వం మెడలు వంచైనా ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయిస్తామని ఆయన స్పష్టం చేశారు. అంతకు ముందు కేటీఆర్ సిరిసిల్లలోని ఐదవ వార్డులో నిర్మించిన కమ్యూనిటీ హాల్ ను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య, పట్టణ అధ్యక్షులు జిందం చక్రపాణి, పార్టీ సీనియర్ నాయకులు బొల్లి రామ్మోహన్, మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళా చక్రపాణి, వైస్ చైర్మన్ దార్ల సందీప్, స్థానిక నేతలు, నూతనంగా ఎన్నికైన కౌన్సిలర్లు పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com

రాజన్నసిరిసిల్ల

మంగళవారం 10 మార్చి 2026 3


# ప్రజావాణి అర్జీలు పెండింగ్‌లో పెట్టవద్దు

## - కలెక్టర్ గరిమ అగ్రవాల్ - ప్రజావాణికి 179 దరఖాస్తులు

**సూర్య రాజన్న సిరిసిల్ల**



ప్రజావాణి అర్జీలు పెండింగ్‌లో పెట్టవద్దని కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం ప్రజావాణి నిర్వహించగా, కలెక్టర్ గరిమ అగ్రవాల్ ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ప్రజావాణికి మొత్తం 179 దరఖాస్తులు రాగా, వాటిని సంబంధిత శాఖల అధికారులకు అందజేసి.. వాటిని పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. రెవెన్యూ శాఖకు 53, గృహ నిర్మాణ శాఖకు 29, డీఆర్డీఓ-20, సంక్షేమ శాఖకు-14, జిల్లా పంచాయతీ కార్యాలయం, ఎండీసెస్-12, ఉపాధి కల్పన శాఖ, వైద్య శాఖ, ఈఈ పీఆర్‌కు చొప్పున-04, పౌర సరఫరాల శాఖ, ఎస్సీ సంక్షేమ శాఖ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కు మూడు చొప్పున-03, విద్యా శాఖ, ఈఈ ఆర్ అండ్ బీ, నీటి పారుదల శాఖ, మున్సిపల్ కమిషనర్ సిరిసిల్ల, మిషన్ భగీరథకు రెండు చొప్పున, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్, జిల్లా ప్రణాళిక అధికారి, జిల్లా వ్యవసాయ అధికారి, ఎక్సైజు శాఖ, గిరిజన సంక్షేమ శాఖ, డీపీఆర్ఓ, పశు సంవర్ధక శాఖ, ఎస్సీ కార్యాలయానికి ఒకటి చొప్పున వచ్చాయి. ప్రజావాణిలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, ఆర్డీఓలు వెంకటేశ్వర్లు, రాధాభాయి తదితరులు పాల్గొన్నారు.

# మార్కండేయ ఆలయ నిర్మాణానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తాం

## - మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళా చక్రపాణి

## - మున్సిపల్ నూతన పాలకవర్గానికి పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఆత్మీయ సత్కారం

**సూర్య రాజన్న సిరిసిల్ల**



సిరిసిల్ల పట్టణంలోని మార్కండేయ దేవాలయ నిర్మాణానికి పార్టీలకు అతీతంగా అందరినీ కలుపుకొని కృషి చేస్తామని మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ చక్రపాణి హామీ ఇచ్చారు. సోమవారం స్థానిక పద్మశాలి కళ్యాణ మండపంలో పట్టణ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన మున్సిపల్ పాలక వర్గానికి పట్టణ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా ‘ఆత్మీయ సత్కారం’ నిర్వహించారు.పద్మశాలి సంఘం అధ్యక్షులు దూడం శంకర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ చక్రపాణి, వైస్ చైర్మన్ దార్ల సందీప్‌తో పాటు 39 వార్డుల నుంచి నూతనంగా ఎన్నికైన కౌన్సిలర్లను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ, గత ప్రభుత్వ హయాంలో మాజీ మంత్రి కేటీఆర్ చొరవతో పద్మశాలి భవన నిర్మాణానికి 5 ఎకరాల భూమి కేటాయించారని గుర్తు చేశారు. ప్రస్తుతం అర్ధాంతరంగా ఆగిపోయిన పద్మశాలి కళ్యాణ భవనం పనులను పూర్తి చేసేందుకు పద్మశాలి నాయకులతో కలిసి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, అవసరమైన నిధులు మంజూరయ్యేలా చొరవ చూపుతామన్నారు. మున్సిపల్ వైస్ చైర్మన్ దార్ల సందీప్ మాట్లాడుతూ.. పట్టణ అభివృద్ధిలో పద్మశాలి సంఘం పాత్ర కీలకమని, ఆలయ నిర్మాణానికి తమ వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు జిందం చక్రపాణి, పద్మశాలి యువజన సంఘం అధ్యక్షులు గుండ్లపల్లి పూర్ణచందర్, సీనియర్ నాయకులు బొల్లి రామ్మోహన్ తదితరులు పాల్గొని ప్రసంగించారు. ఈ సన్మాన కార్యక్రమంలో జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులు గాజుల బాలయ్య, పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు దూడం శంకర్, ప్రధాన కార్యదర్శి మండల సత్యం, సహాయ కార్యదర్శి కోడం శ్రీనివాస్ పాల్గొన్నారు. అలాగే ఉపాధ్యక్షులు గాజుల బాలయ్య, మొర రవి, క్యాషియర్ యెల్లె శ్రీనివాస్ మరియు వివిధ వార్డుల డైరెక్టర్లు, సంఘ సభ్యులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

# మర్రిగడ్డ ప్రభుత్వ పాఠశాలలో అమ్మ ఆశీర్వచన కార్యక్రమం

**సూర్య చందుర్తి**



స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మర్రిగడ్డలో పదవ తరగతి విద్యార్థులకు హాల్ టికెట్ల పంపిణీ కార్యక్రమం సోమవారం అత్యంత భావోద్వేగపూరిత వాతావరణంలో జరిగింది. ‘అమ్మ ఆశీర్వచనం’ పేరుతో నిర్వహించిన ఈ వినూత్న కార్యక్రమంలో విద్యార్థులు తమ తల్లుల పాదాలకు నమస్కరించి, వారి దివ్య ఆశీస్సులు తీసుకోవడం అందరినీ కదిలించింది.వార్షిక పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులలో మానసిక ధైర్యాన్ని, ఆత్మవిశ్వాసాన్ని నింపే ఉద్దేశంతో పాఠశాల యాజమాన్యం ఈ కార్యక్రమాన్ని చేపట్టింది. ఈ సందర్భంగా విద్యార్థులు తమ కన్నతల్లులకు పాదపూజ చేసి, వారి పాదాలకు నమస్కరించారు. అనంతరం మాతృమూర్తులు తమ పిల్లల నుదుట తిలకం దిద్ది, హాల్ టికెట్లను అందజేసి, పరీక్షల్లో ఘనవిజయం సాధించాలని నిండు మనసుతో దీవించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మండల విద్యాధికారి వినయ్ కుమార్ మాట్లాడుతూ పిల్లల ఎదుగుదలలో చదువులో తల్లి పాత్ర వెలకట్టలేనిదిఅని పరీక్షల సమయంలో విద్యార్థులు ఒత్తిడికి లోనుకాకుండా, కన్నతల్లి దీవెనలతో ప్రశాంతంగా పరీక్షలు రాయాలన్నదే మా సంకల్పం అని ఈ సంప్రదాయబద్ధమైన కార్యక్రమం విద్యార్థులలో బాధ్యత ను, పట్టుదలను పెంచుతుందని మేము విశ్వసిస్తున్నాము అని పేర్కొన్నారు.

**- తల్లిదండ్రుల సంతృప్తి**

పాఠశాల యాజమాన్యం పిల్లలలో సంస్కారంతో కూడిన విద్యను అందిస్తున్న తీరుపై తల్లిదండ్రులు ఉపాధ్యాయ బృందానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వినయ్ కుమార్ తో పాటు ఉపాధ్యాయులు గంగనర్సయ్య, వేణుగోపాల్, కనకయ్య, సావిత్రి, జ్యోతి రాణి, సరోజ, పద్మ, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

## - తిరుమల ఫర్టిలైజర్స్ ఆధ్వర్యంలో క్రీడాదుస్తుల పంపిణీ

**సూర్య చందుర్తి**



చందుర్తి మండల కేంద్రానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త, తిరుమల ఫర్టిలైజర్ అధినేత లింగాల మల్లయ్య ఆధ్వర్యంలో చందుర్తి ప్రీమియర్ సిపిఎల్-5 మెగా రామ్ క్రికెట్ టీమ్ క్రీడాకారులకు జెర్సీలను అందజేశారు. ఈ సందర్భంగా మల్లయ్య మాట్లాడుతూ.. యువకులు గ్రామీణ క్రీడలపై ఆసక్తి చూపుతూ, అన్ని రంగాల్లో రాణించాలని అన్నారు. తిరుమల ఫర్టిలైజర్స్ వారు గత కొన్ని ఏళ్లుగా గ్రామంలోని క్రీడాకారులను ప్రోత్సహిస్తూ అనేక సేవా కార్యక్రమాల్లో తమ వంతు సహాయం చేయడాన్ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులు పాల్గొన్నారు.

# డబుల్ బెడ్ రూమ్‌లు ఎందుకు పూర్తి చేయడం లేదు?

## - బుస్స వేణు

**సూర్య, తంగళ్లపల్లి**



మండలంలో నిర్మాణ దశలో ఉన్న సుమారు 100 బెడ్ రూమ్ ఇళ్లను ప్రభుత్వం ఎందుకు పూర్తి చేయడం లేదో చెప్పాలని సిరిసిల్ల జిల్లా పరిరక్షణ సమితి కన్వీనర్ బుస్స వేణు అన్నారు. తంగళ్ళపల్లి మండల కేంద్రంలో సోమవారం ఆయన మాట్లాడారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సుమారు రెండు సంవత్సరాలు కావస్తున్నా నిర్మాణ దశలో ఉన్న డబుల్ బెడ్ రూమ్‌లు పూర్తి చేయడం లేదని మండిపడ్డారు. నిర్మాణంలో ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను పూర్తి చేసి అర్హులైన పేదవారికి ఇవ్వాలని డిమాండ్ చేశారు. అభివృద్ధి చేస్తున్నాం అని జబ్బలు చరుచుకునే అధికార పార్టీ నాయకులు ఎందుకు పట్టించుకోవడంలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. పక్కనున్న వేములవాడ నియోజకవర్గంలో డబ్బులు బెడ్ రూమ్ ఇండ్లు పూర్తి దశకు చేరుకున్నాయని గుర్తు చేశారు. మరి తంగళ్ళపల్లి మండలంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదో చెప్పాలని ప్రశ్నించారు.

# తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు బోరు మోటార్ ఏర్పాటు

## - గజ సింగవరంలో బోరు మోటార్ ప్రారంభం

**సూర్య గంభీరావుపేట**



గంభీరావుపేట మండలంలోని గజ సింగవరం గ్రామంలో తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు ఏర్పాటు చేసిన బోరు మోటార్‌ను సోమవారం గ్రామ సర్పంచ్ ఉమ్మారెడ్డి విమల ఉపసర్పంచ్ భాస్కర్ పాలకవర్గ సభ్యులతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ విమల మాట్లాడుతూ... గ్రామంలోని 10వ వార్డు, 1వ వార్డుల్లో తాగునీటి సమస్య ఉన్న నేపథ్యంలో గ్రామస్తుల విజ్ఞప్తి మేరకు నూతనంగా బోరు మోటార్ పంపు సెట్‌ను ఏర్పాటు చేసి ప్రారంభించినట్లు తెలిపారు. దీని ద్వారా ఆయా వార్డుల ప్రజలకు తాగునీటి ఇబ్బందులు తగ్గుతాయని ఆమె పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్, పాలకవర్గ సభ్యులు జెల శంకర్, దేవయ్య, అంజయ్య, శ్రీను, రాములు, నాయకులు రాజేష్,చంద్రం,బాల,మల్లేశం పాల్గొన్నారు.

# తల్లీ బిడ్డల ఆరోగ్యమే గ్రామాభివృద్ధికి ప్రధానం

## - రేపాక సర్పంచ్ కాత మల్లేశం

**సూర్య,ఇల్లంతకుంట**



తల్లులు ఆరోగ్య లక్ష్మి సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకుని మంచి పౌష్టికాహారాన్ని తీసుకుంటేనే తల్లీ బిడ్డల ఆరోగ్యంతో గ్రామాభివృద్ధికి ప్రధానం అని రేపాక సర్పంచ్ కాత మల్లేశం పేర్కొన్నారు. సోమవారం మండలంలోని రేపాకలోని అంగన్వాడి కేంద్రం-3 (ఎస్సి) ఆరోగ్య లక్ష్మీ కమిటిని గ్రామ సర్పంచ్ కాత మల్లేశం ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది. అంగన్ వాడి కేంద్రంలో సమావేశమై ఆరోగ్య లక్ష్మి కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ కాత మల్లేశం మాట్లాడుతూ ఆరోగ్య లక్ష్మి సేవలను అర్హులందరు వినియోగించుకోవాలని సూచించారు.తల్లి బిడ్డల ఆరోగ్యమే గ్రామాభివృద్ధికి ప్రధానమని, ప్రతి ఒక్కరు మంచి పౌష్టికాహారాన్ని తీసుకొని ఆరోగ్యంగా ఉండాలని తెలిపారు. ఈ సందర్భంగా గర్భవంతులకు శ్రీమంతం, పిల్లలకు అక్షరాభ్యాసం చేయించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కోదాని మహేష్,పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ కుమార్, గ్రామైక్య మహిళా సంఘం అధ్యక్షురాలు రొండ్ల స్వరూప, ఉపాధ్యాయులు అమరేందర్, ప్రవంతి, అంగన్వాడీ టీచర్ మీసాల హంసలీల, ఆశ కార్యకర్త మొలంకాల పద్మ,గర్భవతులు, బాలింతలు, తల్లులు పాల్గొన్నారు.



నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com

జగిత్యాల

మంగళవారం 10 మార్చి 2026




# మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయండి

## - మంత్రిని కోరిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

**సూర్య జగిత్యాల**

జగిత్యాల నియోజకవర్గం లో మొక్కజొన్న పంట అధిక మొత్తంలో సాగు చేయడం జరిగిందని మొక్కజొన్న పంట కోత దశకు వచ్చినందున రైతులకు ఇబ్బంది లేకుండా, దళారుల చేతిలో మోసపోకుండా ప్రభుత్వం ద్వారా మార్క్ ఫెడ్ ఆధ్వర్యం లో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించాలని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ వ్యవసాయ శాఖ మంత్రి



తుమ్మల నాగేశ్వరరావుని కోరారు. సోమవారం మంత్రిని హైదరాబాదులోని ఆయన కార్యాలయంలో కలిసిన ఎమ్మెల్యే మొక్కజొన్న కోతకు సిద్దంగా వచ్చిందని త్వరలోనే కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసి రైతులకు మేలు చేకూరేలా చర్యలు తీసుకోవాలని కోరారు. దీనిపై సానుకూలంగా స్పందించిన మంత్రి త్వరితగతిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు మార్క్ ఫెడ్ ఆధ్వర్యం లో ఏర్పాటు చేయటానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ తెలిపారు.

# సీనియర్ సిటిజెన్లను కోఆప్షన్ మెంబర్లుగా నియమించాలి

## - మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌కు వినతి

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

పిల్లల నిరాదరణకు గురవుతున్న వయో వృద్ధులకు ఆసరాగా నిలుస్తున్న తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ జిల్లా, డివిజన్ల ప్రతినిధులకు జిల్లా లోని మున్సిపాలిటీల్లో కో అప్షన్ మెంబర్స్ గా నియమించాలని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌కు విజ్ఞప్తి చేశారు. ధర్మపురిలో మంత్రి క్యాంప్ కార్యాలయంలో అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో సీనియర్ సిటిజెన్స్ ప్రతినిధులు మంత్రిని కలిసి సమస్యలను విన్నవించారు. జగిత్యాల, మెట్ పల్లి, కోరుట్ల, ధర్మపురి, రాయికల్



మున్సిపాలిటీల్లో సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ ప్రతినిధులకు కోఅప్షన్ సభ్యులుగా నియమించాలని, జగిత్యాల జిల్లా కేంద్రంలో సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ జిల్లా కార్యాలయం, కౌన్సిలింగ్ కేంద్రానికి దరూర్ క్యాంపులో 5 గుంటల ప్రభుత్వ స్థలం, నిర్మాణంకు నిధులు కేటాయించాలని, కొంత కాలంగా ఆపివేసిన సీనియర్ సిటిజెన్స్ గుర్తింపు కార్డులు మళ్ళీ జారీ చేయించాలని అ వినతి పత్రంలో కోరారు. మంత్రి సమస్యల పరిష్కారం పట్ల సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో కోటిన్నర రూపాయల్తో వృద్ధాశ్రమం, డే కేర్ కేంద్రం ఏర్పాటు చేయడం పట్ల మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.సి. హన్మంత్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు బొల్లం విజయ్,ఎం.డి. యాకూబ్, కార్యదర్శి గౌరిశెట్టి విశ్వ నాథము, కోరుట్ల అధ్యక్షులు పబ్బా శివానందం, మెట్‌పల్లి అధ్యక్షులు వొజ్జల బుచ్చి రెడ్డి, ధర్మపురి అధ్యక్షులు కండ్లె గంగాధర్, జిల్లా, డివిజన్, మండలాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# సామాజిక మార్పుతోనే మహిళా సాధికారత...

## - సీనియర్ సివిల్ జడ్జి డి. నాగేశ్వర్ రావు

**సూర్య మెట్‌పల్లి**

సామాజిక మార్పుతోనే మహిళల్లో సాధికారత వస్తోందని సీనియర్ సివిల్ జడ్జ్ డి. నాగేశ్వర్ రావు అన్నారు.మహిళా దినోత్సవం సందర్భంగా, సోమవారం మండల్ లీగల్ సర్వీసెస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక న్యాయ విజ్ఞాన సదస్సులో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.ఎన్ని చట్టాలు ఉన్నప్పటికీ, సామాజికంగా వచ్చే మార్పులే మహిళలకు సాధికారత తెచ్చిపెడతాయని అన్నారు. అన్ని రంగాల్లో మహిళలు ముందడుగు వేస్తున్నప్పటికీ, పనిచేసే చోట వారు కొంత లైంగిక వేధింపుల్ని ఎదుర్కోవడం దురదృష్టకరం అన్నారు. వివిధ



రంగాల్లో పనిచేసే అలాంటి ఉద్యోగినిలు చట్టపరమైన రక్షణ కోసం మండల న్యాయసేవ కేంద్రాల్ని సంప్రదించవచ్చన్నారు. పురుషుల్లోనే కాదు, వారికన్నా మేమేం తక్కువ కాదని మహిళల్లోను మార్పు రావాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. అనంతరం ఆయన మహిళా న్యాయవాదులు సిబ్బందితో కలిసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జూనియర్ సివిల్ జడ్జి నారం అరుణ్ కుమార్, అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ చెర్లపల్లి ఆనంద్ గౌడ్, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ జి. ప్రణయ్, బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పసునూరి శ్రీనివాస్, కోశాధికారి పడిగెల శ్రీనివాస్, క్రీడా కార్యదర్శి బిగుల్లా శంకర్, మహిళా న్యాయవాదులు మామిడిపల్లి విజయలక్ష్మి, కాజీపేట స్రవంతి, మెడిచెల్మల సుమలత, మాలేపు సంధ్యా రాణి, లొకిని హరిచందన, సూపరింటెండెంట్ వసంత, కోర్టు సిబ్బంది ఇందిర, విజయలక్ష్మి, భాగ్య లక్ష్మి, మనీషా, సుష్మ, స్వాతి, సరిత, ఈశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమకారులపై పెట్టిన కేసులు ఎత్తివేయాలి

### - ఎమ్మార్పీఎస్ నేత నక్క సతీష్ మాదిగ

**సూర్య జగిత్యాల అర్బన్**



ఎస్సీ వర్గీకరణ పోరాటంలో భాగంగా తమపై నమోదైన కేసు విచారణ నిమిత్తం ఎమ్మార్పీఎస్ నాయకులు న్యాయవాది బిరుదుల లక్ష్మణ్‌తో కలిసి జగిత్యాల కోర్టుకు హాజరయ్యారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు, గతంలో మల్యాల ఎక్స్ రోడ్ వద్ద నిర్వహించిన రహదారి దిగ్బంధనంపై మల్యాల పోలీసులు కేసు నమోదు చేశారు. ఆ కేసులో ఎమ్మార్పీఎస్ నాయకులు మీసాల సాయిలు, నక్క సతీష్, సోమవారం కోర్టు విచారణకు వచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు నక్క సతీష్ మాట్లాడుతూ,పోరాటాలతోనే ఎస్సీ వర్గీకరణ సాధ్యమైందని ఎమ్మార్పీఎస్ నాయకులపై పెట్టిన కేసులు వెంటనే ఎత్తివేయాలని నక్క సతీష్ డిమాండ్ చేశారు.

## రాజ్యసభ సభ్యుడు వేం నరేందర్ రెడ్డిని కలిసిన సర్పంచ్ సతీష్

**సూర్య జగిత్యాల**



జగిత్యాల రూరల్ మండలం కన్నపూర్ గ్రామ సర్పంచ్ పొట్టవత్తిని సతీష్ రాజ్యసభ సభ్యుడు వేం నరేందర్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. సోమవారం హైదరాబాదులోని మినిస్టర్ క్వార్టర్స్‌లో జగిత్యాల శాసనసభ్యు లు డాక్టర్ సంజయ్ కుమార్‌తో కలిసి రాజ్యసభ సభ్యుడు వేం నరేందర్ రెడ్డిని మర్యాదపూర్వంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. కరీంనగర్ ఇంచార్జ్ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుని మర్యాద పూర్వంగా కలిశారు.ఈ సందర్భంగా కన్నాపూర్ గ్రామ అభివృద్ధికి నిధుల మంజూరు చేయాలని సర్పంచ్ కోరడం జరిగింది.

## ప్రజా సమస్యల పరిష్కార వేదిక ప్రజావాణి

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



ప్రజావాణి అర్జీలపై సమగ్ర విచారణ జరిపి సమస్యలను త్వరగా పరిష్కరించాలని అధికారులను జిల్లా అదనపు కలెక్టర్ బి.ఎస్ లత ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి 56 ఫిర్యాదులు, వినతులను స్వీకరించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ పలు సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని పలు మండలాల నుండి ప్రజలు సమస్యలు విన్నవించుకోడానికి ప్రజావాణికి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యలపై సమగ్ర విచారణ చేపట్టి పరిష్కారానికి చొరవ చూపాలని అన్నారు. ఈ కార్యక్రమం లో కోరుట్ల, మెట్‌పెల్లి, ఆర్డీవోలు జీవాకర్ రెడ్డి, నరసింహ రావు, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, తహసీల్దార్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పరీక్ష సామాగ్రి అందజేత

**సూర్యరాయికల్**



రాయికల్ స్నేహం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రాయికల్ మండలంలోని ఉప్పు మడుగు గ్రామంలో గల కస్తూర్బా గాంధీ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న సుమారు 50 మంది విద్యార్థులకు దాతల సహకారంతో ఎస్ఎల్ఎన్ కంప్యూటర్స్ దాసరి రాజ గణేష్,మామిడిపెల్లి రమేష్, బొడగం రఘువీర్ రెడ్డి సహకారంతో ట్రస్టు తరుపున విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ శోభారాణి,ట్రస్ట్ ఫౌండర్ సందెల విక్రమ్, ట్రస్ట్ సభ్యులు అన్వేష్, సునీల్, విజయ్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

**సూర్య పెగడపల్లి**



మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం 12 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను తాసిల్దార్ ఆనంద్ కుమార్, మార్కెట్ చైర్మన్ బుర్ర రాములు గౌడ్ తో కలిసి లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మోకినపల్లి గోపాల్, నాయకులు ఓరుగల శ్రీనివాస్, మ్యాక సుధాకర్ రెడ్డి, ఆర్ఐలు శ్రీనివాస్, జమున, ఉప సర్పంచ్లు శ్యాంసుందర్ రెడ్డి, విష్ణు, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా ఇసుకను తరలిస్తున్న లారీ పట్టివేత

**సూర్య-కథలాపూర్**

మండలంలోని బొమ్మెన గ్రామ శివారులో అక్రమంగా ఇసుకను తరలిస్తున్న లారీ డ్రైవర్, యజమానిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రవి కిరణ్ తెలిపారు. ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలి స్తున్న లారీని రెవెన్యూ అధికారులు పట్టుకొని పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు.

## వార్డు సభ్యులకు శిక్షణ

**సూర్య బీర్పూర్**



బీర్పూర్ మండల వార్డు సభ్యుల మొదటి బ్యాచ్ శిక్షణ కార్యక్రమం బీర్పూర్ రైతు వేదికలో ప్రారంభించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ కె. భీమేష్, ఎంపివో పి. మధుసూదన్, టీవోటిలు మల్లికార్జున్, సంతోష్ రావు, అక్బర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

# నిరుద్యోగులకు ఉపాధి కల్పించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**- పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణా రావు - పెద్దపల్లి ఐటీఐలో 6 నూతన షార్ట్ టర్మ్ కోర్సుల ప్రారంభం**

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక' 99 రోజుల యాక్షన్ ప్లాన్‌లో భాగంగా సోమవారం పెద్దపల్లి పట్టణంలోని ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో ఆరు షార్ట్ టర్మ్ కోర్సులను పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణా రావు ప్రారంభించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి ఈ శిక్షణ తరగతులను లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు నైపుణ్య శిక్షణ ఇచ్చి, వారిని ఉపాధి దిశగా నడిపించడమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఐటీఐలను పూర్తిగా విస్మరించిందని, అయితే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఐటీఐలను అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లు (ATC)గా మార్చి విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చిందని తెలిపారు. ఐటీఐలను ఆధునిక సాంకేతికతతో తీర్చిదిద్దుతూ ఏటీసీలుగా మార్చడం ద్వారా విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయి నైపుణ్యాలు అందుతున్నాయని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక కళాశాల అభివృద్ధి కోసం రూ. 1.75 లక్షల CSR నిధులను మంజూరు చేసినట్లు తెలిపారు. ప్రభుత్వ ఏటీసీ సెంటర్లలో అందిస్తున్న నూతన కోర్సులను, అవకాశాలను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా స్థిరపడాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నూగిళ్ల మల్లయ్య, కౌన్సిలర్లు, కళాశాల అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

# స్పందన మోడల్ స్కూల్‌లో గ్రాండ్ పేరెంట్స్ డే వేడుకలు

**- పిల్లలకు విలువలు నేర్పాలి, ప్రిన్సిపాల్ రవీందర్ రావు**

**సూర్య యైటింక్లయిన్ కాలనీ**



స్థానిక 8వ కాలనీలోని స్పందన మోడల్ స్కూల్‌లో సోమవారం గ్రాండ్ పేరెంట్స్ డేను వినూత్నంగా నిర్వహించారు. ఒకటి నుండి ఐదవ తరగతి వరకు చదువుతున్న విద్యార్థుల అమ్మమ్మలు, నానమ్మలు, తాతయ్యలకు టవల్ కప్పి, వస్త్రాలను సమర్పించి సన్మానించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ ఆర్. రవీందర్ రావు మాట్లాడుతూ మనవరాళ్లకు అతిగా ముద్దుపెట్టకుండా మంచి కథలు, నీతికథలు చెప్పి విలువలను బోధిస్తే వారు క్రమశిక్షణతో ఎదిగి సమాజానికి ఉపయోగపడే వ్యక్తులుగా మారుతారని తెలిపారు. అంతకుముందు చిన్నారులు గ్రాండ్ పేరెంట్స్‌కు స్వాగతం పలుకుతూ చేసిన నృత్య ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. అలాగే విద్యార్థులు నిర్వహించిన ఇంగ్లీష్ ఫీస్ట్ కార్యక్రమం కూడా విశేషంగా ఆకర్షించింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ వనిత, సునీత, రిజ్వానా, సుహాసిని, రమేష్, అమల, మాధవి తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# క్షేత్రస్థాయిలో ఆయిల్ పామ్ హార్వెస్టింగ్ మెళకువలు

**- ముత్తారంలో రైతులకు ప్రత్యేక శిక్షణ**

**సూర్య ముత్తారం**



ముత్తారం మండలంలోని రైతు వేదిక వేదికగా ఆయిల్ పామ్ సాగుపై రైతులకు అవగాహనతో పాటు ప్రత్యక్ష శిక్షణను ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ అధికారులు నిర్వహించారు. భవిష్యత్తులో ఆయిల్ పామ్ సాగు రైతులకు లాభదాయకమైన ఆదాయ వనరుగా మారుతుందని, అయితే అధిక దిగుబడి కోసం నాణ్యమైన గెలల ఎంపిక, సకాలంలో హార్వెస్టింగ్ (కోత) కీలకమని అధికారులు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా తోటల సాగులో ప్రభుత్వం అందిస్తున్న రాయితీలు, సబ్సిడీల గురించి రైతులకు విపులంగా వివరించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో భాగంగా క్షేత్రస్థాయిలో గెలల సేకరణ ఎలా చేయాలి? నాణ్యమైన గెలలను హార్వెస్టింగ్ చేసేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఏమిటి? అనే అంశాలపై రైతులకు డెమో ఇచ్చారు. ముఖ్య అతిథిగా హాజరైన ముత్తారం సర్పంచ్ రవీందర్ రావు మాట్లాడుతూ, సాగులో ఆధునిక పద్ధతులను అవలంబించడం వల్ల రైతులకు పెట్టుబడి తగ్గి లాభాలు పెరుగుతాయని, ఆయిల్ పామ్ పట్ల రైతులు ఆసక్తి చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీహెచఎసఓ జగన్మోహన్ రెడ్డి, హార్టికల్చర్ ఆఫీసర్ జ్యోతి, సీఈఓ కె. కళ్యాణ్కర్, ఫీల్డ్ ఆఫీసర్లు అజయ్, రంజిత్, హెచఈఓ రాజశేఖర్, అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# జిల్లా కోర్టులో ఘనంగా అన్నదాన కార్యక్రమం

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని జిల్లా కోర్టు ఆవరణలో సోమవారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ప్రతి సోమవారం నిర్వహించే అన్నదాన కార్యక్రమం ఘనంగా జరిగింది. జిల్లా కోర్టు జడ్జి కుంచాల సునీత నిర్ణయం మేరకు ప్రతి వారం నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాన్ని సోమవారం సీనియర్ న్యాయవాది (AGP), పెద్దపల్లి మున్సిపల్ 22వ వార్డు కౌన్సిలర్ ఉప్పు స్వరూప – రాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎజిపి ఉప్పు రాజు మాట్లాడుతూ ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా కోర్టు జడ్జి శ్రీమతి కుంచాల సునీత గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ అన్నం పరబ్రహ్మ స్వరూపమని, మనిషి జీవించడానికి ఆహారం అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు. ఇతర అవసరాలు లేకపోయినా మనిషి బ్రతకగలడేమో కానీ ఆహారం లేకుండా బ్రతకలేడని అన్నారు. దానాలన్నింటిలో కల్లా అన్నదానం అత్యంత శ్రేష్ఠమైనదని అన్నారు. ఈ కార్యక్రమంలో సుమారుగా 300 మంది పాల్గొన్నారు. ఇటువంటి పుణ్య కార్యక్రమంలో తమకు, తమ కుటుంబ సభ్యులకు అవకాశం కల్పించిన జిల్లా జడ్జి, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, ప్రజలకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# స్వచ్ఛ పెద్దపల్లి'గా తీర్చిదిద్దుదాం

**- మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య**

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**




తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక' కార్యక్రమంలో భాగంగా సోమవారం పెద్దపల్లి పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య జెండా ఊపి ఈ ర్యాలీని ప్రారంభించారు. మున్సిపల్ కార్యాలయం నుండి జెండా చౌరస్తా, మసీద్, అమర్ నగర్ చౌరస్తా మీదుగా జూనియర్ కాలేజీ మైదానం వరకు ఈ ర్యాలీ కొనసాగింది. ఈ సందర్భంగా చైర్మన్ నూగిల్ల మల్లయ్య మాట్లాడుతూ పెద్దపల్లి పట్టణాన్ని స్వచ్ఛ పట్టణంగా మార్చడమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ ప్రగతి ప్రణాళికను అమలు చేస్తోందన్నారు. పట్టణ ప్రజలు తమ ఇళ్లలో ఉత్పత్తి అయ్యే చెత్తను తడి, పొడి చెత్తగా వేరు చేసి మున్సిపల్ శానిటేషన్ సిబ్బందికి అందించాలని కోరారు. ఎమ్మెల్యే విజయరమణరావు సహకారంతో పెద్దపల్లి అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని, ఈ అభివృద్ధిలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పాల్గొన్న కౌన్సిలర్లకు, అధికారులకు, మున్సిపల్ సిబ్బందికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్, కౌన్సిలర్లు మోలుగురి కమల్, నల్లాల పద్మ సురేష్, అక్కేపల్లి సుజాత క్రాంతి, మున్సిపల్ మేనేజర్ లింగయ్య, ఏఈ సతీష్, టౌన్ ప్లానింగ్ అధికారి నరేష్, మెప్మా టీఎంసీ స్వప్న, మున్సిపల్, మెప్మా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శ్రీవాణి కళాశాలలో మహిళా దినోత్సవ వేడుకలు

**సూర్య సుల్తానాబాద్**




శ్రీవాణి డిగ్రీ, పీజీ కళశాలలో మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కళాశాల సెక్రటరీ, కరస్పాం డెంట్ లయన్ రేకులపల్లి శశాంక సుష్మ విద్యార్థి నిలు మంచి విద్యను అభ్యసించి ఒక లక్ష్యన్ని ఏర్పరచుకొని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని సూచిం చారు. మహిళలు తమ శక్తి సామర్థ్యా లను వారే స్వయంగా తెలుసుకొని వారికి ఇష్టమైన రంగాలలో రాణించాలి అవకాశాలు అందిపుచ్చుకొని కుటుంబం, సమాజ మార్పులో తమ వంతు బాధ్యత నిర్వహించాలని అన్నారు. కళాశాలలో పనిచేస్తున్న అధ్యాపక అధ్యాపకేతర మహిళలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ బండారి కమలా కర్, బాలసాని శ్రీనివాస్ మహిళా అధ్యాపకు రాలు రజిత, రచన, సౌజన్య, అనూష అధ్యాపక, అధ్యాపకేత్ర బృందం విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# మరణానంతరం కూడా వెలుగునిస్తున్న సరస్వతి నేత్రాలు

**సూర్య యైటింక్లయిన్ కాలనీ**



రెడ్డి కాలనీలో నివసించే జూకంటి సరస్వతి 62 ఆదివారం స్వగృహంలో గుండెపోటుతో కన్నుమూశారు. తల్లిని కోల్పోయిన తీవ్ర విషాదంలోనూ సమాజానికి మేలు చేయాలనే సంకల్పంతో కుటుంబ సభ్యులు ఆదర్శవంతమైన నిర్ణయం తీసుకున్నారు. సాధాశయ ఫౌండేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి చౌడవరపు లింగమూర్తి సమాచారం ఇవ్వడంతో సరస్వతి నేత్రాలను దానం చేసి మరో ఇద్దరికి చూపు ప్రసాదించేలా ముందుకు వచ్చారు. గతంలో వారి తండ్రి నేత్రాలను కూడా దానం చేసి ఇద్దరికి వెలుగులు నింపిన ఈ కుటుం బం నిజంగా ఆదర్శ కుటుంబమని లింగమూర్తి కొనియాడారు. సరస్వతి నేత్రాలను వాసన్ ఐ బ్యాంక్‌కు దానం చేయగా, ఐ బ్యాంక్ టెక్నీషియన్ ఉదయ్ సహకారంతో కార్నియాలను సేకరించి తరలించా రు. నేత్రదానానికి సహకరించిన కూతుర్లు విజయ శ్రీధర్, రాగిణి నవీన్‌లను సాధాశయ ఫౌండేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, జాతీయ అధ్యక్షుడు శ్రవణ్ కుమార్, జాతీయ ప్రచార కార్యదర్శి ప్రతినిధులు సానా రామ కృష్ణారెడ్డి, నూక రమేష్, చంద్ర మౌళి, మారెల్లి రాజిరెడ్డి, భీష్మాచారి తదితరులు అభినందించారు.

# మండల ప్రత్యేక అధికారి శ్రీనాథ్ పర్యటన

**సూర్య, సెంటినరీ కాలనీ**



ప్రజా పాలనా – ప్రగతి ప్రణాళిక కార్యక్రమం లో భాగంగా (99 డేస్ యాక్షన్ ప్లాన్ )రామగిరి మండల ప్రజా పరిషత్ కార్యాలయం , పన్నూరు గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని మండల స్పెషల్ ఆఫీసర్ శ్రీనాథ్ సోమవారం సందర్శించారు. మండలం లోని వివిధ గ్రామ పంచాయతీ లలో జరుగుతున్న రోజువారీ కార్యక్రమాలకు సంభందించి పంచాయతీ కార్యదర్శులతో సమీక్షా సమావేశం నిర్వహించి, పారిశుధ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు. గ్రామ పంచాయతీ కార్యాల యాలను పరిసరాలను పరిశుభ్రముగా ఉంచుకోవాలని పెండింగ్ ఫైల్ లను క్లియర్ చేయాలని, ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరేలా అవగాహనా కల్పించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమం లో ఎంపీడీవో బద్రి శైలజ రాణి, ఎంపీఓ మూల సమ్మిరెడ్డి, సూపరింటెండెంట్ దేవరకొండ. ఉమేష్, అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు

# ఆక్రమిత ప్రభుత్వ భూములు పేదలకు పంచుతాం

**- ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ**

**- హెల్త్ సెంటర్, వీవో భవన నిర్మాణ పనులకు భూమిపూజ**

**సూర్య, తిమ్మాపూర్**

ఆక్రమణలకు గురైన ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకొని పేదలకు పంచుతామని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. సోమవారం తిమ్మాపూర్‌లో నిర్మించనున్న ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రం,మహిళా సంఘ భవన నిర్మాణ పనులకు ఆయన భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా స్థానికులు కొందరు తిమ్మాపూర్ లో పలు చోట్ల ప్రభుత్వ భూములు ఆక్రమణలకు గురైనట్లుగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ దృష్టికి తీసుకు వచ్చినప్పుడు ఆయన పైవిధంగా స్పందించారు. ప్రభుత్వ స్థలాలు కబ్జాకు గురవుతుంటే చూస్తూ ఊర్కోబోమని ఆయన స్పష్టం చేశారు. తిమ్మాపూర్ లో సర్వేలు జరిపించి ఆక్రమణలకు గురైన భూములను తిరిగి స్వాధీనం చేసుకుంటామన్నారు. ఈ దిశగా రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. భూమి లేని నిరుపేదలకు ఆ స్థలాలు ఇచ్చి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని ఎమ్మెల్యే చెప్పారు. నిర్మాణం పనులు చేపట్టనున్న ఆరోగ్య ఉప కేంద్రం స్థలం వద్ద నీరు నిలవకుండా కాలువ ద్వారా మళ్లించాలని ఎమ్మెల్యే సంబంధిత అధికారులకు సూచించారు. వీవో భవన నిర్మాణాన్ని మే మాసాంతానికల్లా పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. అంతేకాకుండా నీటి సౌకర్యం కోసం వీవో భవనం వద్ద బోరు వెల్ వేస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేస్తున్నదని ఎమ్మెల్యే చెప్పారు. కోటి మంది మహిళ లను కోటీశ్వరులను చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం పని చేస్తున్నదన్నారు. ప్రభుత్వం ఇస్తున్న ప్రోత్సాహకాల వల్ల ఇప్పటికే ఎంతో మంది మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదిగారని ఆయన చెప్పారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో మహిళా సంఘాలను ఏమాత్రం పట్టించుకోలేద న్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటి వరకు మూడు పర్యాయాలు మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు ఇచ్చిన విషయాన్ని ఎమ్మెల్యే గుర్తు చేశారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పేరిట బీఆర్ఎస్ ప్రభుత్వం పేదలను మోసం చేసిందని డాక్టర్ కవ్వంపల్లి విమర్శించారు.కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసి పేదల సొంతింటి కలను సాకారం చేస్తున్నామని, ఇప్పటి వరకు తిమ్మాపూర్ గ్రామానికి 47 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశామని, మలి,తది విడతల్లో మరిన్ని ఇళ్లు మంజూరు చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ తహశీల్దార్ కర



శ్రీనివాస్ రెడ్డి, మండల అభివృద్ధి అధికారి మల్హోత్ర, ఎంపీవో ప్రదీప్, తిమ్మాపూర్ గ్రామ సర్పంచ్ గంకిడి లక్ష్మారెడ్డి, ఉప సర్పంచ్ పైడిపల్లి అంజిబాబు,మండల వైద్యాధికారి డాక్టర్ ప్రసిల్లా, డాక్టర్ పుల్లారావు,పశువైద్యాధికారి డా.టి.మౌనిక, పంచాయతీరాజ్ ఏఈ స్నేహజ్యోతి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుధగోని లక్ష్మినారాయణ గౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి రమేశ్, మండల పరిషత్ మాజీ అధ్యక్షుడు శ్రీగిరి రంగారావు, పార్టీ నాయకులు పోలు రాము,రమేశ్, చింతిరెడ్డి లక్ష్మారెడ్డి, ముప్పిడి సంపత్ రెడ్డి, నగునూరి శ్రీనివాస్, గ్రామ కార్యదర్శి చింతకింది చంద్రశేఖర్, వార్డు సభ్యులు చిలుకూరి రాజు, నగునూరి రజిత, బొర్ర వంశీ, పోతరాజుల స్వప్న, దేవేందర్, తమ్మనవేణి నర్సయ్య, మాతంగి అంజయ్య, జక్కని నవ్య,సతీష్,మల్లమ్మ,వీవోఏలు నగునూరి మంజుల, ఓరుగంటి శారదరెడ్డి, ఎండీ బిస్మిల్లా తదితరులు పాల్గొన్నారు.

## రసాయనాలు వదిలేద్దాం.. ప్రకృతి సాగు వైపు సాగుదాం

**- రైతు వేదికలో అధికారుల పిలుపు**

**సూర్య, తిమ్మాపూర్**



నేల తల్లి ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ, తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు గడించడమే లక్ష్యంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వ్యవసాయ ప్రకృతి మిషన్‌పై తిమ్మాపూర్ మండలం మల్లాపూర్ రైతు వేదికలో అవగాహన సదస్సు నిర్వహించారు.మండల వ్యవసాయ శాఖ అధికారి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రైతులు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ మిషన్‌లో భాగంగా మొదటి విడతలో మల్లాపూర్, మన్నెంపల్లి గ్రామాల నుండి మొత్తం 125 మంది రైతులను ఎంపిక చేసినట్లు అధికారులు వెల్లడించారు.ఎంపికైన రైతులకు ప్రకృతి సాగు పద్ధతులపై ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నారు.సదస్సులో వ్యవసాయ అధికారులు రైతులకు పలు కీలక సూచనలు చేశారు. రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించి, నేల స్వభావాన్ని బట్టి ఎరువులు వేయాలంటే భూసార పరీక్షలు తప్పనిసరని సూచించారు.రసాయనాలకు ప్రత్యామ్నాయంగా జీవామృతం, పచ్చిరొట్ట ఎరువుల వాడకం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. ఇవి నేలలో సూక్ష్మజీవుల సంఖ్యను పెంచి పంటను బలోపేతం చేస్తాయని తెలిపారు.ప్రకృతి సిద్ధమైన ఎరువుల వల్ల పెట్టుబడి ఖర్చు తగ్గి, నాణ్యమైన దిగుబడి వస్తుందని, తద్వారా రైతులకు ఆర్థిక వెసులుబాటు కలుగుతుందని స్పష్టం చేశారు.ఈ సదస్సులో మండల వ్యవసాయ అధికారి జె. సురేందర్, వ్యవసాయ విస్తరణ అధికారిణి కే.శ్రావణి మరియు మల్లాపూర్, మన్నెంపల్లి గ్రామాలకు చెందిన రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బిస్మిల్లా మసీదులో ఇఫ్తార్ విందు

**- హాజరైన జువ్వాడి నర్సింగరావు**

**సూర్య, మెట్‌పల్లి**



రంజాన్ నెల ఉపవాస దీక్ష సందర్భంగా సోమవారం కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సీనియర్ నాయకులు మహ్మద్ రయీస్, ముకీమ్, లతీఫ్, ఇంతియాజ్‌ల ఆధ్వర్యంలో బిస్మిల్లా మస్జిద్‌లో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు పాల్గొని ముస్లిం సోదరులకు ఇఫ్తార్ అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు ఖాజా అజీమ్, మాసుల ప్రవీణ్, నునుగొండ నరేష్, బత్తుల నరేష్, రెబ్బాస్ మహేష్, గుడికందుల అజయ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, ముస్లిం ప్రజలు పాల్గొన్నారు.

## ఇసుక రీచ్‌ను పునఃప్రారంభించాలి

**- ప్రజావాణిలో కలెక్టర్‌కు సర్పంచ్ వినతి**

**సూర్య, తిమ్మాపూర్**



తిమ్మాపూర్ మండలం రేణికుంట గ్రామంలోని ఇసుక రీచ్‌ను పునఃప్రారంభించాలని కోరుతూ సర్పంచ్ ఎలుక ఆంజనేయులు సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణిలో జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు.గతంలో రేణికుంట గ్రామం నుండి"మన ఇసుక" వాహనాల ద్వారా ఇసుక రవాణా జరిగేది, అయితే మోయ తుమ్మెద వాగులోకి వరద నీరు రావడంతో రీచ్ పనులకు అంతరాయం కలిగిందని సర్పంచ్ ఈ సందర్భంగా వివరించారు. ప్రస్తుతం వాగులో నీటి ప్రవాహం తగ్గినందున, తిరిగి రీచ్‌ను ప్రారంభించాలని ఆయన కోరారు.రీచ్ ఓపెన్ చేయడం వల్ల రేణికుంటలోని 50 ట్రాక్టర్ల యజమానులకు, కూలీలకు ఉపాధి దొరుకుతుంది.చుట్టుపక్కల 23 గ్రామాల ప్రజల ఇసుక అవసరాలు తీరుతాయి.ప్రభుత్వ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇసుక కొరత లేకుండా ఉంటుందని వివరించారు.సర్పంచ్ విన్నపంపై జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. సంబంధిత అధికారులతో మాట్లాడి, త్వరితగతిన రీచ్‌ను పునఃప్రారంభించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎలుక ఆంజనేయులు ఉప సర్పంచ్ ల్యాగాల దేవేందర్ రెడ్డి వార్డు సభ్యులు కొర్రి వంశీ కనపర్తి చంద్రశేఖర్ పాల్గొన్నారు

## ఉపాధి హామీ పనులను పరిశీలించిన సర్పంచ్ మాధరి శ్రీనివాస్

**సూర్య, గన్నేరువరం**



గన్నేరువరం మండలం మాదాపూర్ గ్రామంలోని జరుగుతున్న ఉపాధి హామీ పనులను సర్పంచ్ మాదరి శ్రీనివాస్ పరిశీలించారు వేసవి కాలం దృష్ట్యా పనికి వచ్చే కూలీలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని కొలతల ప్రకారం పనిచేసి అత్యధిక వేతనం పొందాలని సూచించారు తదనంతరం ఓఆర్ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేశారు.బిఆర్ఎస్ విధానం వల్ల కూలీలకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని ప్రభుత్వం వెంటనే ఈ విధానానికి స్వస్తి పలికి పాత పద్ధతిలోనే కూలీల హాజరు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి, పాలకవర్గ సభ్యులు సంపత్ కోమల, కత్తి శ్రీనివాస్, భూపాల రమేష్, మాదుగుల కరుణాకర్ రెడ్డి, మేటు అనిల్ ,ఆశ, రేణుక మరియు ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

## హుజురాబాద్‌లో ఉత్సాహంగా 2కే రన్

**సూర్య, హుజురాబాద్**



ప్రజా పాలన-ప్రగతి ప్రణాళికా కార్యక్రమములో భాగంగా సోమవారం హుజురాబాద్ పట్టణంలో ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు కలిసి 2కే రన్ చేశారు. మున్సిపల్ ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తా నుండి జమ్మికుంట రోడ్డులోని సాయిరూపా ఫంక్షన్ హాల్ వరకు వాకర్స్, అధికారులు, ప్రజలు 2కే రన్ లో పాల్గొన్నారు. ఈ 2కే రన్ లో హుజురాబాద్ ఏసిపి వాసంశెట్టి మాధవి, పురపాలక సంఘ చైర్పర్సన్ రౌంటాల సుహాసిని, మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసబ్ అహ్మద్, ఎంఈఓ విదవు శ్రీనివాస్, కౌన్సిలర్లు సొల్లు సునీత, వర్దినేని రవీందర్ రావు, ఎండి. ఖలిక్ హుస్సేన్, బొరగాల మొగిలి, మేనేజర్ భూపాల్ రెడ్డి, రిటైర్డ్ పిడి కొన్ని రాజిరెడ్డి, నరసింహా రెడ్డి, శ్రీనివాస్ పటేల్, సుధాకర్, రమాదేవి, రాజు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రెడ్డి కార్పొరేషన్‌కు వెంటనే నిధులు కేటాయించాలి

**- ఏప్రిల్‌లో కరీంనగర్ రెడ్డి బహిరంగ సభ**

**- రెడ్డి ఐక్య వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంధి తిరుపతిరెడ్డి**

**సూర్య, కరీంనగర్**



పేద రెడ్డి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేసి నిధులు కేటాయించకుండా, పాలకవర్గాన్ని ఏర్పాటు చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని వెంటనే రెడ్డి కార్పొరేషన్‌కు నిధులు కేటాయించాలని రెడ్డి ఐక్య వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంధి తిరుపతి రెడ్డి డిమాండ్ చేశారు.ఈ మేరకు తిరుపతి రెడ్డి మీడియాకు పత్రిక ప్రకటన విడుదల చేశారు. నెల రోజులలో కార్పొరేషన్ ఏర్పాటు చేయక పోతే ఎప్రిల్ నెల చివరి వారంలో కరీంనగర్‌లో రెడ్డి ఐక్య వేదిక ఆధ్వర్యంలో అన్ని రెడ్డి సంఘాలను కలుపుకొని రెడ్ల రణ భేరి పేర బహిరంగ సభ నిర్వహిస్తామని, ప్రభుత్వానికి తమ శక్తి చాటి చెప్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో అధికారంలోకి వచ్చిన వెంటనే రెడ్డి కార్పొరేషన్ రాష్ట్ర మంత్రివర్గం ఆమోదించడం జరిగింది. కానీ రెండు సంవత్సరాలు గడుస్తున్నా ఇప్పటివరకు నిధులు కేటాయించకుండా, పాలకవర్గాన్ని ఏర్పాటు చేయలేదని, వెంటనే పాలకవర్గాన్ని ఏర్పాటు చేసి రూ.2000 కోట్లతో ప్రత్యేక నిధిని కేటాయించాలని ఆయన కోరారు. కార్పొరేషన్ పై ప్రభుత్వం స్పందించకపోతే కార్పొరేషన్ నిధుల సాధన లక్ష్యంగా ఏప్రిల్ మాసంలో భారీ బహిరంగ సభకు సన్నద్ధం మవుతున్నట్లు తెలిపారు.

## ఎస్ఆర్ఆర్ ప్రభుత్వ కళాశాల బోటనీ హెడ్ డా. తిరుకోవెల శ్రీనివాస్‌కు ప్రొఫెసర్ పదోన్నతి

**సూర్య, కరీంనగర్**



కరీంనగర్‌లోని ఎస్ఆర్ఆర్ ప్రభుత్వ ఆర్ట్స్, సైన్స్ కళాశాల (స్వయంప్రతిపత్తి)లో బోటనీ విభాగాధిపతి డా.తిరుకోవెల శ్రీనివాస్ కెరీర్ అడ్వాన్స్‌మెంట్ స్కీమ్ (CAS) ద్వారా లెవల్-14లో ప్రొఫెసర్‌గా పదోన్నతి పొందారు. ఈ సందర్భంగా కళాశాలలో అధ్యాపకులు ఆయనను ఘనంగా అభినందించారు.1996లో ఉపాధ్యాయ వృత్తిలో ప్రవేశించిన డా.శ్రీనివాస్ జూనియర్ లెక్చరర్, అసిస్టెంట్ ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్‌గా సుమారు 15 సంవత్సరాలపాటు సేవలందించారు. ఇప్పటివరకు 110కిపైగా జాతీయ, అంతర్జాతీయ సదస్సుల్లో పాల్గొని 35 పేపర్ ప్రెజెంటేషన్లు, 45 పరిశోధనా వ్యాసాలు ప్రచురించారు. అదేవిధంగా 5 ఆన్‌లైన్ పుస్తకాలు, 3 పాఠ్యపుస్తకాలు రచించారు.ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.రామకృష్ణ, TGCGTA జనరల్ సెక్రటరీ డా.కె.సురేందర్ రెడ్డి, ఉప ప్రిన్సిపాల్స్ నితిన్ పాటక్, టి. రాజయ్య, BRAOU కోఆర్డినేటర్ డా.సత్యప్రకాశ్‌తో పాటు బోటనీ విభాగ అధ్యాపకులు డా.రౌతు రాధాకృష్ణన్, డా.పదాల తిరుపతి, డా.ఎం.డి. తహేర్ హుస్సేన్, కె. కళాజ్యోతి, డా.బుంగా తిరుపతి, ఎ.స్వరూపా రాణి, మహమ్మద్ తాజుద్దీన్ మరియు పీజీ విద్యార్థులు పాల్గొన్నారు. అధ్యాపకులు ఆయనను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

## అక్రమ ఇసుక రవాణా చేస్తున్న రెండు ట్రాక్టర్లు పట్టివేత

**సూర్య, ఇబ్రహీంపట్నం**

మల్లాపూర్ మండలం గుండంపల్లి ఒర్రె నుండి అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను పోలీసులు పట్టుకొని ఇద్దరు డ్రైవర్లు, ఒక యజమానిపై కేసు నమోదు చేశారు.గుండంపల్లి గ్రామానికి చెందిన డ్రైవర్లు వల్లేపు మణికుమార్, పొంగేవాడు సంతోష్ తమ యజమాని జక్కుల రాకేష్ ఆదేశాల మేరకు ఇసుకను గుండంపల్లి నుంచి ఇబ్రహీంపట్నంకు అక్రమంగా తరలిస్తుండగా ఇబ్రహీంపట్నం గ్రామ శివారులో పట్టుకున్నట్లు తెలిపారు. ఇబ్రహీంపట్నం జీపీఓ సుంకం తిరుపతి ఫిర్యాదు మేరకు ఇద్దరు డ్రైవర్లు, ట్రాక్టర్ల యజమాని పై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు ఇబ్రహీంపట్నం ఎస్సై తెలిపారు.

# సమస్యల పరిష్కారానికి చర్యలు

**- కమిషనర్ ప్రఫుల్ దేశాయ్**

**- కరీంనగర్ కార్పొరేషన్ ప్రజావాణీలో 23 దరఖాస్తులు స్వీకరణ**

**సూర్య కరీంనగర్**




కరీంనగర్ నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణీ కార్యక్రమంలో నగర ప్రజల నుంచి వివిధ విభాగాలకు సంబంధించిన మొత్తం 23 దరఖాస్తులు స్వీకరించినట్లు నగరపాలక సంస్థ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ తెలిపారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నగరపాలక సంస్థ కార్యాలయ సమావేశ మందిరంలో కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ ఆధ్వర్యంలో ప్రజావాణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థకు చెందిన రెవెన్యూ, టౌన్ ప్లానింగ్, ఇంజినీరింగ్, బర్త్ & డెత్ తదితర విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. నగర ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను విభాగాల వారీగా స్వీకరించారు.ఈ సందర్భంగా కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ కరీంనగర్ నగరపాలక సంస్థకు సంబంధించిన సమస్యలపై ప్రతి సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించే ప్రజావాణీ కార్యక్రమంలో దరఖాస్తులు స్వీకరిస్తామని తెలిపారు. వచ్చిన దరఖాస్తులను ప్రాధాన్యతగా పరిశీలించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. ప్రజలు నేరుగా ప్రజావాణీలో దరఖాస్తులు అందజేయడం ద్వారా సంబంధిత విభాగాల అధికారులు స్థానికంగా ఉండి సమస్యలను సమీక్షించి వారం రోజుల్లో పరిష్కారం చూపేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. నగర ప్రజలు ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణీ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.మరోవైపు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలోని పలు విభాగాలను కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ సందర్శించి తనిఖీలు నిర్వహించారు. సెక్షన్ల వారీగా కార్యాలయ చాంబర్లను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఫర్నిచర్, ర్యాకులను శుభ్రంగా నిర్వహించాలని సంబంధిత సెక్షన్ అధికారులను ఆదేశించారు. చాంబర్లలో పనికిరాని, చెడిపోయిన వస్తువులు ఉండకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ ఖాధర్ మొహియుద్దీన్తో పాటు పలు విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## గేదె దొంగతనం కేసు ఛేదన

**- ముగ్గురు నిందితులు అరెస్ట్**

**సూర్య కరీంనగర్**



కరీంనగర్ రూరల్ మండలంలోని నల్లగుంటపల్లి గ్రామానికి చెందిన విలాసాగరం స్వామి వ్యవసాయ భూమిలో కట్టివుంచిన గేదెను గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించగా, రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు నమోదైంది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టగా సోమవారం బొమ్మకల్ గ్రామ శివారులోని నేచర్ క్యూర్ హాస్పిటల్ వద్ద దొంగిలించబడిన గేదెతో పాటు ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకున్నారు.దుర్శేడ్ గ్రామానికి చెందిన నేరెళ్ల ప్రవీణ్, మేడ మహేష్, మొగిలి శంకర్ మద్యం వ్యసనంతో సులభంగా డబ్బులు సంపాదించాలనే ఉద్దేశంతో నల్లగుంటపల్లి గ్రామ శివారులో చెట్టుకు కట్టివుంచిన గేదెను దొంగిలించినట్లు విచారణలో ఒప్పుకున్నట్లు పోలీసులు తెలిపారు. దొంగిలించిన గేదె విలువ సుమారు రూ.55 వేల ఉంటుందని వెల్లడించారు.ఈ విషయాన్ని రూరల్ సీఐ ఏ. నిరంజన్ రెడ్డి తెలిపారు. కేసు దర్యాప్తులో ఎస్ఐ నరేష్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

**- మున్సిపల్ చైర్ పర్సన్ వడ్లూరి సరిత శ్రీనివాస్**

**సూర్య చొప్పదండి**



చొప్పదండి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశాన్ని ప్రధానోపాధ్యాయులు వైద్యుల రాజిరెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మున్సిపల్ చైర్ పర్సన్ వడ్లూరి సరిత-శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని, నిష్ణాతులైన ఉపాధ్యాయులచే గుణాత్మక బోధన లభిస్తుందన్నారు. విద్యార్థుల సమగ్ర అభివృద్ధి పాఠశాల స్థాయిలోనే రూపుదిద్దుకుంటుందన్నారు. అనంతరం మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ పెరుమాండ్ల మానస-గంగయ్య మాట్లాడుతూ విద్యార్థులు ఉపాధ్యాయుల సూచనలు పాటించితే భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు చేరతారన్నారు. కార్యక్రమంలో భాగంగామండల విద్యాధికారి పి.మోహన్ మాట్లా డుతూ వివిధ రంగాలలో రాణించిన వ్యక్తుల జీవిత చరిత్రలు చదవాలని తద్వారా ఇన్స్పిరేషన్ పొంది వారి బాటలో నడుస్తూ విజయ తీరానికి చేరవచ్చున్నారు. చివరగా హెచ్ఎం రాజిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు విలువలతో కూడిన పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు.క్రమశిక్షణ సమయపాలనతో పాటు క్రమం తప్పకుండా శ్రమిస్తే నిర్ధారించుకున్న లక్ష్యాన్ని తొం దరగా చేరుతారన్నారు.ఈ కార్యక్రమంలో 11వ డివిజన్ కౌన్సిలర్ మంగ,పాఠశాల శ్రేయోభిలాషి మాజీ జెడ్పిటిసి ఇప్పనపల్లి సాంబయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## కరీంనగర్‌లో 2కే రన్, ఈ-వేస్ట్ కలెక్షన్ డ్రైవ్ ప్రారంభం

**సూర్య కరీంనగర్**




పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని నగర మేయర్ కొలగాని శ్రీనివాస్, ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణలో భాగంగా సోమవారం కరీంనగర్ నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో 2కే రన్ మరియు ఎలక్ట్రానిక్ వ్యర్థాల సేకరణ డ్రైవ్ నిర్వహించారు.కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, సుడా చైర్మన్ నరేందర్ రెడ్డితో కలిసి మేయర్, ఎమ్మెల్యే జెండా ఊపి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం నగరపాలక సంస్థ కార్యా లయం నుంచి కలెక్టరేట్ మీదుగా అంబేద్కర్ స్టేడియం వరకు 2కే రన్ నిర్వహించారు. అక్కడ వాకర్స్‌తో కలిసి పరిశుభ్రత కార్యక్రమం చేపట్టి ప్లాస్టిక్, గాజు వ్యర్థాలను సేకరించారు.ఈ సందర్భంగా నగరంలో పారిశుధ్య పనులకు ప్రత్యేక దృష్టి సారిస్తూ ప్రతి రోజు డివిజన్లలో శుభ్రత కార్యక్ర మాలు నిర్వహిస్తున్నామని మేయర్ తెలిపారు. ఎమ్మెల్యే సత్యనారాయణ మాట్లాడుతూ ప్రజలు కూడా పరిశుభ్రతలో భాగస్వాములు కావాలని పిలు పునిచ్చారు. కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ ఎలక్ట్రానిక్ వ్యర్థాలను నగరపాలక సంస్థకు అందించాలని ప్రజలను కోరగా, సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో ప్రజలు భాగస్వాములు కావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ అధికారులు, పాలకవర్గ సభ్యులు, ట్రైనీ పోలీస్ సిబ్బంది, విద్యార్థులు, వాకర్స్ పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మహిళా డిగ్రీ కళాశాల ఈకో క్లబ్ ఆధ్వర్యంలో ప్లాస్టిక్ వ్యర్థాలపై అవగాహన

**సూర్య కరీంనగర్**

కరీంనగర్‌లోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల (స్వయంప్రతిపత్తి) ఈకో క్లబ్ ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిబా ఫూలే మునిసిపల్ పార్క్‌లో ప్లాస్టిక్ వ్యర్థాల నిర్మూలన, పరిశుభ్రత పరిరక్షణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమం ఈకో క్లబ్ కోఆర్డినేటర్, లైఫ్ సైన్సెస్ విభాగాధిపతి డా. నల్ల మనోజ్ కుమార్ మార్గదర్శకత్వంలో జరిగింది. ప్లాస్టిక్ వినియోగం వల్ల పర్యావరణం, మానవ ఆరోగ్యంపై కలిగే హానికర ప్రభావాలను వివరించి, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు అతియా సుల్తానా,రవళి కృష్ణ, డా.సుజాత, ప్రియాంక, రేఖా రాణి, నారాయణ, యకంబరం, రమ్య, రాఖా, మౌనిక పాల్గొన్నారు. విద్యార్థినులు పార్క్ పరిసరాల్లో ప్లాస్టిక్ చెత్తను సేకరించి శుభ్రత కార్యక్రమం నిర్వహించి పర్యావరణ పరిరక్షణకు కట్టుబడి పనిచేయాలని పిలుపునిచ్చారు.




## పాడి రైతుకు భరోసా...

**- పశువులకు ఉచితంగా గాలికుంటు టీకాలు**

**సూర్య, తిమ్మాపూర్**



తిమ్మాపూర్ మండలంలో గాలికుంటు వ్యాధి నివారణకు పశుసంవర్ధక శాఖ సిద్ధమైంది. ఈ నెల మార్చి 10 నుంచి ఏప్రిల్ 9 వరకు నెల రోజుల పాటు ఉచిత టీకా కార్యక్రమం నిర్వహించనున్నట్లు మండల పశువైద్యాధికారి మౌనిక తెలిపారు. పశు వైద్య సిబ్బంది నేరుగా గ్రామాలకే వచ్చి ఆవులు, గేదెలకు టీకాలు వేస్తారని పేర్కొన్నారు. గాలికుంటు వ్యాధి వల్ల పాల దిగుబడి తగ్గి రైతులు ఆర్థికంగా నష్టపోయే ప్రమాదం ఉందని, కాబట్టి పశుపోషకులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ పశువులకు తప్పనిసరిగా టీకాలు వేయించాలని ఆమె కోరారు.

## అక్రమ ఇసుక రవాణా చేస్తున్న వాహనాలు పట్టివేత

**సూర్య కరీంనగర్**





కరీంనగర్ రూరల్ పోలీసులు గ్రామాల్లో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా గొల్లపల్లి గ్రామానికి చెందిన భేతి సునీల్ రెడ్డి, బొమ్మకల్ గ్రామానికి చెందిన దుమ్మటి మల్లేశం, బండారి అరవింద్ అనువారు తమ ట్రాక్టర్ల యందు మానేరు వాగు నుండి ఇసుకను దొంగలించి తమ యొక్క ట్రాక్టర్లో నింపుకొని కరీంనగర్ వైపునకు తరలిస్తుండగా బొమ్మకల్ గ్రామంలోని లారీ అసోసియేషన్ చౌరస్తా వద్ద కరీంనగర్ రూరల్ పోలీసులు పట్టుకున్నారు మరియు నిన్నటి రోజున రాత్రి పోలీసులు వాహనాలు తనిఖీ నిర్వహిస్తుండగా అనుమానస్పదంగా వస్తున్న అశోక్ లేలాండ్ గూడ్స క్యారియర్‌ను తనిఖీ చేయగా వేములవాడకు చెందిన ఎర్రిల్లె సురేష్ అనునతడు తన యజమాని అయిన చొప్పరి శివప్రసాద్ ఆదేశాల మేరకు మానేరు వాగు నుండి ఇసుకను దొంగలించి అట్టి ఇసుకను జల్లెడ పట్టి సన్నగా చెరిగి మరియు ఎవ్వరికి అనుమానం రాకుండా సంచులలో నింపుకొని మరియు అశోక్ లేలాండ్ వాన్ లో అయితే అనుమానం రాదని అక్రమంగా తరలిస్తుండగా పోలీసులు తనిఖీల్లో పట్టుకున్నారు, మరియు ఎవరైనా అక్రమ ఇసుక రవాణాకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని కరీంనగర్ రూరల్ సీఐ ఏ నిరంజన్ రెడ్డి హెచ్చరించారు.

## పండుగలను పురస్కరించుకొని నిధులు కేటాయించాలి

**- బిఆర్ఎస్ కౌన్సిలర్లు**

**సూర్య, హుజూరాబాద్**



త్వరలో జరగనున్న పండుగలను పురస్కరించుకొని దేవాలయాలు, మసీదుల వద్ద పనులు జరిపేందుకు నిధులు కేటాయించాలని హుజూరాబాద్ మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు అన్నారు. సోమవారం హుజూరాబాద్ మున్సిపల్ కార్యాలయంలో కౌన్సిలర్లు గందె శ్రీనివాస్, వర్ధినేని రవీందర్ రావు,బండ సింధుజ, కేసిరెడ్డి లావణ్య, ప్రతాప మంజుల, ప్రతాప తార, సమ్రీన్‌లు మాట్లాడుతూ... మహా శివరాత్రి సందర్భంగా ప్రతాపవాడ శివాలయం వద్ద గత పాలకవర్గం నిధులు కేటాయించినట్లుగా ప్రస్తుత పాలకవర్గం కూడా నిధులు కేటాయించాలని, త్వరలో జరగనున్న శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీరామ కళ్యాణం నిర్వహించుకోవడానికి నిధులు కేటాయించాలని, రంజాన్ పండుగను పురస్కరించుకుని మసీదుల వద్ద ఏర్పాట్ల కోసం నిధులు కేటాయించాలని అన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసబ్ అహ్మద్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు ప్రతాప తిరుమల్ రెడ్డి, ప్రతాప కృష్ణ, ఎండి. గఫార్ తదితరులు పాల్గొన్నారు.

## ఫీల్డ్ అసిస్టెంట్‌పై కలెక్టర్‌కు ఫిర్యాదు

**సూర్య - మానకొండూర్**

మండలంలోని లక్ష్మీపూర్ గ్రామంలో ఫీల్డ్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న వీర్ల వెంకటేశం అనే ఫీల్డ్ అసిస్టెంట్‌పై అదే గ్రామానికి చెందిన జంగం అంజయ్య సోమవారం ప్రజావాణిలో జిల్లా పాలనాధికారికి ఫిర్యాదు చేశాడు. నిరుపేద కుటుంబాలకు లేబర్ కార్డు ఇప్పిస్తానంటూ ఒక్కొక్కరి వద్ద వేల రూపాయలు వసూలు చేస్తున్నట్టు వారు ఫిర్యాదులు పేర్కొన్నారు. ఉపాధి పని పేరుతో ఉపాధి హామీ కూలీలతో వారి స్వంత పనులును చేపిస్తున్నాడని ఆరోపించారు. కూలీలు ఉపాధి పనికి వెళ్లినప్పుడు అక్కడ ఫోటో తీసి అటెండెన్స్ తీసుకున్న తర్వాత ఆ కూలీలు వేరే పనులకు వెళ్లిపోతున్నారని.ఇలా దాదాపు గత 20 రోజులుగా జరుగుతోందని చెప్పుకొచ్చారు.కూలీలు పని చేయకపోయినా పని చేసినట్లు అటెండెన్స్ నమోదు చేస్తున్నాడని ఆరోపించాడు. విధుల పట్ల బాధ్యతారాహిత్యంగా, వ్యవహరిస్తున్న అక్రమాలకు పాల్పడుతున్న ఫీల్డ్ అసిస్టెంట్ వెంకటేశంపై విచారణ చేసి తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు.

# తాగునీటి సమస్య రాకుండా కలిసికట్టుగా కృషి చేద్దాం..

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక అమలులో చిగురుమామిడి సైదాపూర్ మండలాలను నంబర్ వన్‌గా నిలపాలని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. గ్రామాల్లో తాగునీటి సమస్య ఎక్కడా తలెత్తకుండా అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసికట్టుగా కృషి చేయాలని సూచించారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా సోమవారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి సైదాపూర్ మండలాల్లో జరిగిన సన్నాహక సమావేశాలకు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఇందులో జిల్లా మండల స్థాయి అధికారులు ఆయా మండలాల సర్పంచులు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశాల్లో మాట్లాడిన మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం గొప్ప కార్యక్రమం అని దీంతో గ్రామాలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసుకోవచ్చని పేర్కొన్నారు. గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలన్నారు. గ్రామాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పంచాయతీ కార్యదర్శులు సర్పంచులు మండల జిల్లా స్థాయి అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని మంత్రి స్పష్టం చేశారు. వేవంతంగా పనులు పూర్తి చేసి గృహప్రవేశాలకు సిద్ధం చేయాలని సూచించారు. అభివృద్ధి కార్యక్రమాలతో పాటు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు ఇసుక ఎలాంటి ఇబ్బందులు లేకుండా సరఫరా చేయాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసి విద్యార్థులకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పిస్తామని చెప్పారు. గ్రామాల్లో పిల్లలను ప్రైవేటు పాఠశాలలకు పంపాల్సిన అవసరం లేకుండా ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేస్తామని తెలిపారు. విద్యార్థులను ప్రైవేటు పాఠశాలలకు పంపని గ్రామాల్లో ఎంత పెద్ద పనైనా చేసి పెడతానని హామీ ఇచ్చారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణకు కూడా అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని, ప్రతి వ్యక్తికి సంబంధించిన హెల్త్ ప్రొఫైల్ తయారు చేసి ఆరోగ్య పరిస్థితులను పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. ప్రజల ఆరోగ్యాలు బాగుంటేనే గ్రామాలు బాగుంటాయని పేర్కొన్నారు. గ్రామాల్లో విద్య వైద్యము ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం తోపాటు తాగునీటి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు గ్రామాల్లో తాగునీటి సమస్య రాకుండా అధికారులు అప్రమత్తంగా





వ్యవహరించాలనీ ఆదేశించారు. ఎలాంటి నిర్లక్ష్యం వహించకుండా ప్రజలకు మెరుగైన సేవలందించాలన్నారు. చిగురుమామిడి లో జరిగిన సమావేశంలో జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా మాట్లాడుతూ అధికారుల మందిరము సమిష్టిగా కృషి చేసి కరీంనగర్ జిల్లాలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని సక్సెస్ చేస్తామని పేర్కొన్నారు. గ్రామాల వారీగా పంచాయతీ కార్యదర్శులు మండల అధికారులు తాగునీటి సమస్య రాకుండా మిషన్ మోడ్ పనిచేయాలని సూచించారు. గ్రామాల అభివృద్ధికి ప్రణాళిక రూపొందించాలని నిధులు నిధుల వినియోగంపై పకడ్బందీ ప్రణాళిక అవగాహనతో ముందుకు వెళ్లాలన్నారు. ప్రజల్ని కార్యక్రమంలో పెద్ద ఎత్తున భాగస్వామ్యం చేయాలని పేర్కొన్నారు. 99 రోజులపాటు ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించి గ్రామాలను సమూలంగా అభివృద్ధి చేయాలని పేర్కొన్నారు. ప్రజలు ప్రజా ప్రతినిధులు అధికారుల సహకారంతో పల్లెలను ప్రగతి పథంలో పయనించేలా చూస్తామన్నారు. ఆయా మండలాలకు సంబంధించి అధికారులు వివరాలు తెలిపారు. ఈ కార్యక్రమంలోస్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి, ఆర్డీవో కే మహేశ్వర్ డిపిఓ జగదీశ్వర్ డి ఆర్ డి ఓ శ్రీధర్ జిల్లా వైద్యాధికారి వెంకట రమణ సంక్షేమ అధికారి సరస్వతి హౌసింగ్ పిడి శ్రీనివాస్ స్పెషల్ ఆఫీసర్లు, వివిధ శాఖల జిల్లా మండల స్థాయి అధికారులు సర్పంచులు కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# గోదావరి పుష్కరాలు ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలి

**- సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ - 2027పుష్కరాల ఏర్పాట్లపై సమీక్ష**

**సూర్య ధర్మపురి:**

2027లో జరగనున్న గోదావరి పుష్కరాలు ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. గోదావరి పుష్కరాల ఏర్పాట్ల నేపథ్యంలో చేపట్టాల్సిన భూసేకరణ (ల్యాండ్ అక్విజిషన్), దేవాలయ అభివృద్ధి పనులపై మంత్రి కలెక్టర్ సత్య ప్రసాద్ తో కలిసి సోమవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ రానున్న గోదావరి పుష్కరాలు రాష్ట్రానికి అత్యంత ప్రతిష్ఠాత్మకమైన ఆధ్యాత్మిక కార్యక్రమమని తెలిపారు. పుష్కరాలకు దేశం నలుమూలల నుంచి భారీ సంఖ్యలో భక్తులు తరలివస్తారని పేర్కొన్నారు. అందువల్ల



భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ముందస్తుగా సమగ్ర ప్రణాళికతో ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. పుష్కరాలకు అవసరమైన భూముల సేకరణ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేసి అభివృద్ధి పనులను త్వరితగతిన ప్రారంభించాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ మాట్లాడుతూ 2027 గోదావరి పుష్కరాల సందర్భంగా ధర్మపురి క్షేత్రానికి వచ్చే భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందని తెలిపారు. ఘాట్లు, రహదారులు, పార్కింగ్ స్థలాలు, తాగునీరు, పారిశుధ్యం, భద్రత వంటి మౌలిక సదుపా యాలను సమగ్రంగా అభివృద్ధి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. పుష్కరాల ఏర్పాట్లలో ఎటువంటి లోపాలు లేకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. ఈ సమావేశంలో జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, మున్సిపల్ చైర్‌పర్సన్ వేముల నాగలక్ష్మి, దేవాల య ఈవో సంకటాల శ్రీనివాస్, తహసీల్దార్ శ్రీనివాసరావు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజనను సద్వినియోగం చేసుకోండి:

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పిలుపునిచ్చారు. సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో ఈ పథకంపై అవగాహన కల్పించే ప్రచార రథాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా పాలన--ప్రగతి ప్రణాళికలో భాగంగా మార్చి 6 నుంచి జూన్ 12 వరకు 99 రోజులపాటు టీజీ రెడ్కో ఆధ్వర్యంలో పథకం పై విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గృహాల పైకప్పులపై సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేసుకుంటే విద్యుత్ బిల్లులు తగ్గడంతో పాటు పర్యావరణానికి మేలు జరుగుతుందని పేర్కొన్నారు.మూడు కిలోవాట్ల సామర్థ్యం గల సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేస్తే కేంద్ర ప్రభుత్వం రూ.78 వేల సబ్సిడీ అందిస్తుందని, నెలకు సుమారు రూ.2 వేల వరకు విద్యుత్ బిల్లులో ఆదా సాధ్యమవుతుందని తెలిపారు. ప్రతి గ్రామపంచాయతీలో కనీసం 10 మంది లబ్ధిదారులు ఈ పథకాన్ని వినియోగించుకునేలా




చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో టీజీఎన్‌పీడీసీఎల్ ఎస్ఈ వి. గంగాధర్, డీఈ రాజబ్రహ్మయ్య చారి, రెడ్కో జిల్లా మేనేజర్ డి. మనోహర్, జిల్లా సహకార అధికారి శ్రీమాల తదితరులు పాల్గొన్నారు.

# మెరుగైన ఆరోగ్య సేవలు అందించాలి..

**- ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో ఆరోగ్యానికి అధిక ప్రాధాన్యం..**

**- ఆరోగ్య పరిరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలి..**

**- జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా..**

**- వైద్య ఆరోగ్యశాఖ అధికారులతో సమీక్ష**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**




ప్రజలకు మెరుగైన, నాణ్యమైన ఆరోగ్య సేవలు అందించాలని కరీంనగర్ జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా వైద్యాధికారులకు సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో ఆరోగ్యానికి అత్యంత ప్రాధాన్యం ఉందని, గ్రామీణ స్థాయిలో ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.
సోమవారం రాత్రి కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లాలోని వైద్య ఆరోగ్య శాఖ కార్యక్రమాల పురోగతిపై కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. గ్రామాల్లో ఆరోగ్య సేవలు మరింత బలోపేతం అయ్యేలా కార్యాచరణ రూపొందించాలని, ప్రతి గ్రామానికి ఆరోగ్య సేవలు సమర్థంగా చేరేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఆరోగ్యశాఖ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని, క్షేత్రస్థాయిలో ప్రజలకు అన్ని విధాలుగా సేవలు అందించేలా అధికారులు కృషి చేయాలని సూచించారు. ప్రత్యేకంగా తల్లి--శిశు ఆరోగ్యం, టీకా కార్యక్రమాలు, వ్యాధుల నియంత్రణ. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పనితీరుపై అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజలకు సకాలంలో వైద్య సేవలు అందేలా అన్ని ఆరోగ్య కేంద్రాల్లో సదుపాయాలు మెరుగుపరచాలని తెలిపారు. ప్రభుత్వ వైద్యం పై ప్రజల్లో మరింత నమ్మకం పెంచాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, ప్రోగ్రాం అధికారి సనా, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి సాజిత, వీవో ఎన్‌సీడీ ఉమశ్రీ, డిప్యూటీ డీఎంహెచ్‌వోలు రాజగోపాల్, చంద్రశేఖర్, సూపరింటెండెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# నల్లగొండ నారసింహుని హుండీ లెక్కింపు

**- ఎనిమిది రోజుల్లో రూ.17.62 లక్షల ఆదాయం**

**సూర్య, తిమ్మాపూర్**

తిమ్మాపూర్ మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం, భక్తుల ఇలవేల్పు నల్లగొండ శ్రీ సీతారామ లక్ష్మీనరసింహ స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా ముగిశాయి. ఎనిమిది రోజుల పాటు కన్నులపండువగా జరిగిన ఈ వేడుకలకు వేలాదిగా భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. బ్రహ్మోత్సవాల ముగింపు అనంతరం, ఆలయ నిబంధనల ప్రకారం హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని నిర్వహించారు.ఆలయ కార్యనిర్వహణాధికారి నాగుల అనిల్ కుమార్, ఆలయ కమిటీ చైర్మన్ బండారిపల్లి లక్ష్మణ్ సమక్షంలో సిబ్బంది హుండీలను తెరిచి లెక్కించారు. గత 8 రోజుల్లో భక్తులు స్వామివారికి సమర్పించిన కట్నకానుకల ద్వారా రూ. 17,62,523 నగదు ఆదాయం వచ్చినట్లు అధికారులు వెల్లడించారు. నగదుతో పాటు భక్తులు మొక్కుబడిగా చెల్లించిన బంగారం, వెండి వస్తువులు కూడా లభించాయి. గత ఏడాదితో పోలిస్తే ఈ సంవత్సరం ఆదాయం గణనీయంగా పెరిగిందని, ఇది ఆలయ చరిత్రలోనే విశేషమని పేర్కొన్నారు.ఈ ఏడాది బ్రహ్మోత్సవాలకు భక్తుల తాకిడి అనూహ్యంగా పెరిగిందని చైర్మన్ లక్ష్మణ్ తెలిపారు. భక్తులకు ఎండ వేడి నుండి ఉపశమనం కలిగించేలా చలువ పందిళ్లు, మంచినీటి వసతి, అన్నప్రసాదం వంటి అన్ని ఏర్పాట్లను ముందస్తుగా పూర్తి చేశామని ఆయన వివరించారు. ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, భక్తులు ప్రశాంతంగా స్వామివారిని దర్శించుకునేలా ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఆలయ అభివృద్ధిపై ఆయన మాట్లాడుతూ..ప్రభుత్వ సహకారంతో మరియు భక్తుల విరాళాలతో దేవాలయాన్ని గతంలో కంటే ఎంతో సుందరంగా తీర్చిదిద్దాము.రాబోయే రోజుల్లో మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టి, ఈ క్షేత్రాన్ని మరింత విస్తరిస్తాము. దీనివల్ల భక్తుల సంఖ్య పెరగడమే కాకుండా ప్రభుత్వానికి కూడా ఆదాయం పెరుగుతుంది అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ జింక మారుతి, కరీంనగర్ డివిజన్ ఇన్ స్పెక్టర్ పి. సత్యనారాయణ, డైరెక్టర్లు గాజుల అంజయ్య, బూత్కూరి శ్రీనివాస్, కందుకూరి లక్ష్మీరాజం, జింక శ్రీనివాస్,కవ్వంపల్లి మహేష్, గోలి లక్ష్మీ నరసయ్యలు పాల్గొన్నారు.



# సైబర్ మోసాలకు కేంద్రంగా మారిన సోషల్ మీడియా వేదికలు.

**- సైబర్ మోసాలకు గురైతే1930 కి ధైర్యంగా ఫిర్యాదు చేయాలి. - సైబర్ క్రైమ్ డిఎస్పి వెంకటరమణ.**

**- నర్సింగ్ విద్యార్థినులకు సైబర్ నేరాలపై అవగాహన**

**సూర్య జగిత్యాల**

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని జగిత్యాల పట్టణంలోని ప్రభుత్వ మహిళా నర్సింగ్ కళాశాలలో సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సైబర్ క్రైమ్ డీఎస్పీ వెంకటరమణ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థినులకు సైబర్ భద్రతపై సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ మహిళలు, ముఖ్యంగా విద్యార్థినులు సోషల్ మీడియా వేదికల ద్వారా జరుగుతున్న వివిధ రకాల మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. సైబర్ స్టాకింగ్, సైబర్ బుల్లీయింగ్ వంటి సమస్యలు ఇటీవలి కాలంలో పెరుగుతున్నాయని, సోషల్ మీడియా లేదా మెసేజింగ్ యాప్స్ ద్వారా అసభ్యకరమైన సందేశాలు పంపడం, వేధించడం, బెదిరించడం వంటి చర్యలు సైబర్ నేరాల పరిధిలోకి వస్తాయని వివరించారు. ఇలాంటి ఘటనలు ఎదురైనప్పుడు భయపడకుండా వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని సూచించారు.అలాగే ఫేక్ సోషల్ మీడియా ప్రొఫైల్ల ద్వారా జరుగుతున్న




మోసాలపై అవగాహన కల్పించారు. ఇతరుల పేరుతో నకిలీ ఖాతాలను సృష్టించి డబ్బులు అడగడం, వ్యక్తిగత వివరాలు సేకరించడం వంటి ఘటనలు ఎక్కువగా జరుగుతున్నాయని తెలిపారు. అందువల్ల సోషల్ మీడియాలో తెలియని వ్యక్తులతో వ్యక్తిగత వివరాలు పంచుకోవద్దని సూచించారు. విదేశాల్లో ఉద్యోగం, గిఫ్ట్ పంపిస్తున్నామని చెప్పి డబ్బులు అడిగే మోసాలకు గురికాకుండా జాగ్రత్తగా ఉండాలని తెలిపారు.అదేవిధంగా ఫిషింగ్ లింకులు పంపించి డేటా దొంగిలించడం, ఓటీపీలు తీసుకోవడం వంటి సైబర్ మోసాల గురించి వివరించారు. సోషల్ మీడియా ఖాతాలకు బలమైన పాస్వర్డ్లు ఉపయోగించడం, ప్రైవసీ సెట్టింగ్స్ను సరిచేసుకోవడం, అనుమానాస్పద లింకులను క్లిక్ చేయకపోవడం వంటి భద్రతా చర్యలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. సైబర్ మోసాలకు గురైనప్పుడు వెంటనే 1930 హెల్ప్లైన్ నంబర్కు కాల్ చేయాలని, అలాగే ట్రైజూం://ఎ.ఎవతీఎతీఅఎవ.స్త్రశీజ.ఆఅ వెబ్సైట్ ద్వారా ఆన్లైన్లో కూడా ఫిర్యాదు నమోదు చేయవచ్చని తెలిపారు. బాధితులు ఆలస్యం చేయకుండా వెంటనే సమాచారం అందిస్తే మోసపోయిన డబ్బులను తిరిగి పొందే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని చెప్పారు. కార్యక్రమం అనంతరం విద్యార్థినులు అడిగిన వివిధ సందేహాలకు అధికారులు సమాధానాలు ఇచ్చారు. సైబర్ నేరాల నివారణకు ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉండాలని సూచిస్తూ విద్యార్థినులతో సైబర్ క్రైమ్ అవగాహన ప్రతిజ్ఞ చేయించారు. సైబర్ భద్రతపై అవగాహన పెంచేందుకు పోస్టర్ ప్రెజెంటేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టౌన్ ఇన్స్పెక్టర్ కరుణాకర్, సైబర్ క్రైమ్ ఎస్.ఐ లు కృష్ణ, దినేష్, టౌన్ ఎస్.ఐ సుప్రియా, కళాశాల సిబ్బంది, కళా బృంద సభ్యులు సుమారు 250 మంది నర్సింగ్ విద్యార్థినులు పాల్గొన్నారు.

# పోక్సో కేసులో నిందితుడికి 13 ఏళ్ల కఠిన కారాగార శిక్ష

**- రూ.13 వేల జరిమానా - బాధితురాలి కుటుంబానికి రూ.2 లక్షల పరిహారం చెల్లించాలని కోర్టు ఆదేశం**

**సూర్య-గోదావరిఖని:**

ప్రేమ పేరుతో వేధింపులకు గురిచేసి బాలిక ఆత్మహత్యకు కారణమైన పోక్సో కేసులో నిందితుడికి సోమవారం పెద్దపల్లి ఫాస్ట్ ట్రాక్ స్పెషల్ కోర్టు 13 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష విధించింది. అలాగే రూ.13 వేల జరిమానా విధిస్తూ, బాధితురాలి కుటుంబానికి రూ.2 లక్షల పరిహారం చెల్లించాలని కోర్టు ఆదేశించింది. పోలీసుల వివరాల ప్రకారం మంథని ముత్తారం మండలం ఖమ్మంపల్లి గ్రామానికి చెందిన మంథని కిరణ్ ఏ నికిల్ (24) అనే వ్యక్తి 2018లో గోదావరిఖనికి చెందిన బాలికను ప్రేమ పేరుతో వెంటపడి, ప్రేమించమని, పెళ్లి చేసుకోవాలని బెదిరిస్తూ నిరంతరం వేధింపులకు గురిచేశాడు. ఈ వేధింపులను తట్టుకోలేక బాధితురాలు తీవ్ర మానసిక వేదనతో ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. ఈ ఘటనపై గోదావరిఖని 1 టౌన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు అందడంతో అప్పటి ఎస్హెచ్ఓ వెంకటేశ్వర్లు, ఎస్ఐ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అనంతరం నిందితుడిని అరెస్టు చేసి జ్యుడీషియల్ రిమాండ్కు పంపించారు. పూర్తి స్థాయి దర్యాప్తు అనంతరం తదుపరి సీఐ పి.రమేష్ కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు. ఈ కేసు విచారణ పెద్దపల్లి ఫాస్ట్ ట్రాక్ స్పెషల్ కోర్టులో కొనసాగగా న్యాయమూర్తి కె.స్వప్న రాణి ఇరుపక్షాల వాదనలు, సాక్ష్యాలను పరిశీలించి నిందితుడు నేరం చేసినట్లు నిర్ధారించి 13 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.13 వేల జరిమానా విధించారు. అలాగే బాధితురాలి కుటుంబానికి రూ.2 లక్షల పరిహారం చెల్లించాలని తీర్పు వెలువరించారు. నిందితుడికి శిక్ష పడేందుకు పబ్లిక్ ప్రాసిక్యూటర్ రవీందర్ సాక్షులను సమర్థంగా ప్రవేశపెట్టి నేరాన్ని రుజువు చేయడంలో కీలక పాత్ర పోషించారు. ఈ కేసులో సాక్షులను సమర్థంగా ప్రవేశపెట్టడంలో పెద్దపల్లి డీసీపీ బి.రాంరెడ్డి, గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్ పర్యవేక్షణలో ప్రస్తుత గోదావరిఖని 1 టౌన్ ఇన్స్పెక్టర్ ఏ.ఇంద్రసేన రెడ్డి, కోర్టు కానిస్టేబుల్ అరుగొండ సతీష్ కుమార్, కోర్టు మానిటరింగ్ సిస్టమ్ హెడ్ కానిస్టేబుల్ పి.కోటేశ్వరరావు సహకరించారు. ఈ సందర్భంగా రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ప్రాసిక్యూషన్ బృందాన్ని అభినందించారు.

# ఆడబిడ్డ పెళ్లికి భరోసా కల్యాణ లక్ష్మి

**- పేద మధ్యతరగతి ప్రజలకు వరం సిఎంఆర్ఎఫ్ - ప్రజా సంక్షేమ కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం**

**- చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**

**సూర్య గంగాధర**



తెలంగాణ రాష్ట్రంలోని ఆడబిడ్డలకు భరోసా, ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం పని చేస్తుందని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పేర్కొన్నారు. గంగాధర మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పేద, మధ్య తరగతి ఆడబిడ్డల పెళ్ళికి కళ్యాణ లక్ష్మి ఎంతో తోడ్పాటు ఇస్తుందాన్నారు. వివిధ గ్రామాలకు చెందిన 90 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి క్రింద 90లక్షల 10పదివేల 440 ఆర్థిక సాయం మంజూరు అయిందన్నారు. 40 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి క్రింద రూ:10లక్షల 86వేల ఆర్థిక సహాయం మంజూరు అయిందన్నారు. ఇది ఆర్థిక భరోసా కల్పిస్తోందని పేర్కొన్నారు. అలాగే అనారోగ్యంతో, ప్రమాదాల్లో గాయపడి ప్రైవేటు ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న పేద, మధ్యతరగతి ప్రజలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఆపదలో అండగా నిలుస్తుంది అన్నారు. చొప్పదండి నియోజకవర్గం ప్రజలకు అన్ని విధాలుగా ఆదుకొని అండగా ఉంటామని పేర్కొన్నారు. కల్యాణ లక్ష్మి, ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తసిల్దార్ అంబటి రజిత ఎండిఓ దమ్మని రాము, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పురుమల్ల మనోహర్, సర్పంచ్ల సంఘం మండల అధ్యక్షుడు ముద్దం నగేష్, మాజీ సింగిల్ విండో చైర్మన్ వెలిచాల తిర్మల్ రావు,రామిడి రాజిరెడ్డి,గునుకొండ బాబు, బారాజు ప్రభాకర్ రెడ్డి,పడాల భాగ్యలక్ష్మి రాజన్న, వేముల భాస్కర్,కడారి హారిక కనకయ్య,రాచమల్ల రవి,బాబ లక్ష్మి మధు,చిందం ఆంజనేయులు,బిర్ల ఆనందం,రెండ్ల శ్రీనివాస్,బాసవేణి శ్రీనివాస్,అరె తెజ శ్రీ రాజశేఖర్, సాగి అజయ్ రావు, కర్ర విద్యా సాగర్ రెడ్డి,మంత్రి మహేందర్, గంగాధర ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## శాఖల వారీగా ప్రజావాణి దరఖాస్తుల సమీక్ష

**- జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా**

**- ప్రజావాణికి 352 దరఖాస్తులు**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యత ఇస్తామని, శాఖల వారీగా సమీక్షించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అన్నారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు. దరఖాస్తుల పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అధికారులు ప్రజావాణి దరఖాస్తులకు ప్రాధాన్యతనిస్తూ వెను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు.వారి పరిధిలో లేని దరఖాస్తులను మరో శాఖకు బదిలీ చేయాలని సూచించారు. క్షేత్రస్థాయిలో ప్రతి దరఖాస్తు పై విచారించి సమస్య పరిష్కరించాలని ఆదేశించారు. శాఖల వారీగా దరఖాస్తుల పెండింగ్ అంశాన్ని సమీక్షిస్తానని తెలిపారు. దరఖాస్తులను తమ వద్ద పెండింగ్లో ఉంచవద్దని అన్నారు. ప్రజావాణి కార్యక్రమానికి సోమవారం 352 దరఖాస్తులు వచ్చాయి. ప్రజావాణిలో వృద్ధులు, దివ్యాంగులు కూర్చున్న చోటకే వెళ్లి జిల్లా కలెక్టర్ వారి నుండి దరఖాస్తులు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్, లక్ష్మి కిరణ్, ఆర్డిఓ మహేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## 14న బండి సంజయ్ 'అంజన్న ఆశీర్వాద యాత్ర'

**సూర్య కరీంనగర్**

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఈ నెల 14న "అంజన్న ఆశీర్వాద యాత్ర" పేరిట మహా పాదయాత్ర చేపట్టనున్నారు. ఉదయం 7 గంటలకు కరీంనగర్లోని మహాశక్తి ఆలయం నుండి ప్రారంభమయ్యే ఈ పాదయాత్ర రేకుర్తి, కొత్తపల్లి, గంగాధర, కొడిమ్యాల, మల్యాల మార్గంలో కొనసాగి కొండగట్టు అంజన్న ఆలయానికి చేరుకోనుంది.సుమారు 40 కిలోమీటర్ల మేర కాలినడకన జరిగే ఈ యాత్రలో నూతనంగా ఎన్నికైన బీజేపీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు కలిసి దాదాపు 10 వేల మంది పాల్గొననున్నట్లు సమాచారం. సాయంత్రం 4 గంటల ప్రాంతంలో కొండగట్టు చేరుకుని అంజన్నకు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకోనున్నారు.మహా పాదయాత్ర ఏర్పాట్ల కోసం డాక్టర్ గంగిడి మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో కమిటీ ఏర్పాటు చేశారు. యాత్రకు గ్రామాల ప్రజలు మంగళహారతులు, పూల జల్లులతో స్వాగతం పలకడానికి సిద్ధమవుతున్నారు. భక్తిపాటలు, డప్పు చప్పుళ్లతో ఈ ఆధ్యాత్మిక యాత్ర కొనసాగనుంది.

## మెగా ఫైనల్ కోసం బిగ్ స్క్రీన్ ఏర్పాటు

**సూర్య, వీణవంక**



ప్రపంచ దేశవ్యాప్తంగా అత్యంత ఆదరణ పొందిన క్రికెట్ ఫైనల్ లోకి టీమిండియా దూసుకు పోవడంతో మ్యాచ్ అంతా ఆసక్తికరంగా తిలకించేందుకు వీణవంక మండలంలోని పోతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన గ్రామస్తులు భారీ స్క్రీన్ ఏర్పాటు చేశారు. సాయంత్రం 7 గంటలకు ప్రారంభమైన మ్యాచ్ ను గ్రామ ప్రజలంతా వీక్షిస్తూ ఇండియా బ్యాటింగ్ చేస్తున్నప్పుడు వచ్చిన పరుగులతో సంతోషం వ్యక్తం చేస్తూ సంబరాలలో మునిగితేలారు. చివరి వరకు మ్యాచ్ ను తిలకించి ఇండియా విజయం సాధించడంతో బాణసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు.

## దొంగలు కారుతో ఢీ కొట్టిన సెక్యూరిటీ కార్డును ఆదుకోవాలి

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఆర్జీ-3 మ్యాక్ సెక్యూరిటీ కాంట్రాక్ట్ వద్ద పనిచేస్తున్న బొజ్జపల్లి శ్రీసాయి అనే ప్రైవేట్ గార్డ్ను ఆదుకోవాలని ఐఎఫ్టియు రాష్ట్ర అధ్యక్షులు ఆకుల వెంకన్న కోరారు. ఈ మేరకు సోమవారం సెంటినరీ కాలనీలోని ఆర్జీ-3 జీఎం కార్యాలయంలో జిఎంకు సుంకర మధుసూదన్ కు వినతి పత్రం అందించారు. మార్చ్ 6వ తేదీన రాత్రి షిఫ్టులో సి సి-13 బి బెల్టు వద్ద డ్యూటీ చేస్తున్న క్రమంలో ఉదయం 3 గంటల 30 నిమిషాలకు దొంగలు వచ్చి రోలర్స్ కారులో లోడు చేస్తుండగా ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్ అడ్డుకున్నాడు. ఈ యొక్క ప్రైవేట్ గార్డ్ పై నుండి దొంగలు కారు తో గుద్ది వెళ్లిపోయారు. దీనివల్ల ఈ యొక్క ప్రైవేటు సెక్యూరిటీ గార్డ్ గాయాల పాలు అయ్యాడు. గాయాలపాలైన ఈ ప్రైవేటు గార్డ్ కు ఉచిత వైద్యం, వేతనముతో కూడిన సెలవు ఇవ్వాలని కోరారు. అదేవిధంగా ఇతడిని గాయపరిచిన దొంగలపై కేసు పెట్టాలని జిఎం దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్జీ-3 సెక్యూరిటీ అధికారి షబ్బీర్ దృష్టికి కూడా తీసుకెళ్లడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎం.రమేష్, వి కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

# ధర్మారంలో రూ. 12 లక్షలతో నిర్మించిన అంగన్వాడీ భవనం ప్రారంభం

**- ముఖ్య అతిథిగా కోరుట్ల కాంగ్రెస్ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు**

**సూర్య కోరుట్ల**



కోరుట్ల మండలం ధర్మారం గ్రామంలో నూతనంగా నిర్మించిన అంగన్వాడీ భవనాన్ని సోమవారం ఘనంగా ప్రారంభించారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో 12 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన ఈ భవనాన్ని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు, స్థానిక సర్పంచ్ దొడ రంజిత్ రెడ్డితో కలిసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాల మరమ్మతుల కోసం మరో 3 లక్షల రూపాయల నిధులను మంజూరు చేశారు.?భవన ప్రారంభోత్సవం అనంతరం ఏర్పాటు చేసిన సభలో జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం పరుగులు పెడుతున్నాయని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యా, వైద్య రంగాలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారని పేర్కొన్నారు. ధర్మారం పాఠశాలలో విద్యార్థులు పడుతున్న ఇబ్బందులను సర్పంచ్ రంజిత్ రెడ్డి తన దృష్టికి తీసుకురాగా, వెంటనే స్పందించి మంత్రులు, ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి నిధులు మంజూరు చేయించామని తెలిపారు.మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,రూ. 500లకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రైతు రుణమాఫీ వంటి పథకాలతో పాటు, రేషన్ దుకాణాల ద్వారా సన్నబియ్యం పంపిణీ చేస్తూ పేదల ఆకాంక్షలను ప్రభుత్వం నెరవేరుస్తోందని ఆయన వివరించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ కొత్త రేషన్ కార్డులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.?సర్పంచ్ దొడ రంజిత్ రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థుల సమస్యలను గుర్తించి, నిధులు మంజూరు చేయించి భవన నిర్మాణానికి సహకరించిన జువ్వాడి నర్సింగరావుకు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కోరుట్ల మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి, వైస్ చైర్మన్ వెంకటేష్ గౌడ్, మల్లాపూర్ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పుష్పలత నర్సయ్య, ఉప సర్పంచ్ గణేష్, వివిధ గ్రామాల సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజా పాలనలో పారిశుద్ధ్యం మెరుగుదల

**సూర్య ఎండపల్లి**



ఎండపల్లి మండలంలోని గోడిసెలపేట గ్రామంలో సోమవారం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం లో భాగంగా గ్రామ సర్పంచ్ కందికట్ల అమృత రాజేష్ టెంకాయ కొట్టి పారిశుధ్య పనులు ,రోడ్డుకు ఇరువైపులా ఉన్న పిచ్చిముక్కలు, చెత్త, మట్టిదిబ్బలు, జేసిబి సహాయం తో తొలగింపు కార్యక్రమం కొనసాగుతుంది ఈ కార్యక్రమం లో గ్రామ పంచాయతీ సెక్రటరీ హాఫీజ్, వార్డు సభ్యులు, పంచాయతీ సిబ్బంది , యువకులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

# వేద స్కూల్ ప్రిన్సిపాల్ పి.శ్యామ్ సుందర్ రెడ్డికి గౌరవ డాక్టరేట్ పురస్కారం

**సూర్య - మానకొండూర్ :**



మండల కేంద్రంలోని వేద హై స్కూల్ కరస్పాండెంట్ డా. పరసా శ్యామ్ సుందర్ రెడ్డి,(ఏం.ఎస్సి. ఎం.ఎల్.ఐ.ఎస్, బిఈడి)కి మార్చి 7వ తేదీన పాండిచ్చేరిలో జరిగిన కాన్వొకేషన్ సభలో ఎడ్యుకేషన్ విభాగంలో ప్రతిభా పాటవాలు కల్గిన కొంతమందికి వారి సేవలు గుర్తించి జర్మనీకి చెందిన ఇంటర్నేషనల్ పీస్ యూనివర్సిటీ వారు గౌరవ డాక్టరేట్ పురస్కారాన్ని ప్రదానం చేశారు. సుమారుగా 30 సంవత్సరాలు పైబడి విద్యా రంగంలో చేసిన విశిష్ట సేవలు, సమాజ అభివృద్ధికి అందించిన సహకారం,వేల మంది విద్యార్థు లలో విలువలతో కూడిన విద్యను ప్రోత్సహించడంలో చూపిన కృషికి గాను ఈ గౌరవ డాక్టరేట్‌ను పరసా శ్యామ్ సుందర్ రెడ్డికి ప్రదానం చేసినట్లు యూనివర్సిటీ ప్రతినిధులు తెలిపారు.డిల్లీ నగరంలో,ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో ఉన్నతమైన విద్య అందించి రిటైర్మెంట్ తర్వాత వేద హై స్కూల్ ద్వారా గ్రామీణ ప్రాంత మధ్యతరగతి కుటుంబ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూ,వారి భవిష్యత్తు నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తున్న డా. పి.శ్యామ్ సుందర్ రెడ్డిని స్థానిక ప్రజలు, విద్యావేత్తలు, స్నేహితులు ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు.ఈ సందర్భంగా ఆయనకు అభినందనలు వెల్లువెత్తాయి.

# సావిత్రిబాయి పూలే ఇంటర్నేషనల్ అవార్డు

**- ఢిల్లీలో అందుకున్న అంగన్వాడీ టీచర్ సాయిూశ్వరి**

**సూర్య కోరుట్ల**

పట్టణానికి చెందిన అంగన్వాడీ టీచర్ మ్యాకల సాయిూశ్వరి అంతర్జాతీయ స్థాయిలో అరుదైన గౌరవాన్ని అందుకున్నారు. సమాజానికి చేసిన విశిష్ట సేవలను గుర్తిస్తూ అమెరికాలోని లూసియానా యూనివర్సిటీ 2026 సంవత్సరానికి గాను ప్రదానం చేస్తున్న సావిత్రిబాయి పూలే బెస్ట్ ఉమెన్ లీడర్‌షిప్ ఇంటర్నేషనల్ అవార్డుకు ఆమె ఎంపికయ్యారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా యూనివర్సిటీ ప్రతినిధులు ఆమెకు ఈ అవార్డును అందజేశారు.కోరుట్ల పట్టణ కేంద్రంలో అంగన్వాడీ టీచర్‌గా సేవలందిస్తున్న సాయిూశ్వరి, అంగన్వాడీ టీచర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షురాలిగా కొనసాగుతూ ఉద్యోగుల హక్కుల సాధన కోసం ఎన్నో సంవత్సరాలుగా ఉద్యమాలు నిర్వహిస్తున్నారు. అంగన్వాడీ సిబ్బంది సంక్షేమం, వారి సమస్యల పరిష్కారం కోసం ఆమె చేసిన కృషికి గుర్తింపుగానే ఈ అంతర్జాతీయ అవార్డు లభించింది.ఈ అవార్డు ప్రదాన కార్యక్రమంలో నేషనల్ డైరెక్టర్ డాక్టర్ రాధికా, నేషనల్ సెక్రటరీ డాక్టర్ రమేష్ దిగంకురి, స్టేట్ కోఆర్డినేటర్ డాక్టర్ కాయితి శంకర్ తదితరులు పాల్గొన్నారు. సాయిూశ్వరి ఈ అవార్డుకు ఎంపిక కావడం పట్ల అంగన్వాడీ టీచర్ సంఘాల నాయకులు, సహచరులు, స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ ఆమెకు అభినందనలు తెలిపారు.





# రహదారి భద్రతపై అవగాహన కార్యక్రమం

**- విద్యార్థులకు రహదారి భద్రత పైన పోటీలు**

**- మండల విద్యాధికారి ఏ. నరేంద్ర చారి**

**సూర్య - ఎలిగేడు**



ఎలిగేడు మండలంలోని సుల్తాన్‌పూర్ గ్రామంలో సోమవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రహదారి భద్రతపై విద్యార్థుల్లో చైతన్యం కల్పించేందుకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పాఠశాల ప్రాంగణంలో జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులకు రహదారి నియమాలపై అవగాహన పెంపొందించేందుకు వివిధ పోటీలను నిర్వహించారు. “రహదారి భద్రత -- జీవన రక్షణ” అనే అంశంపై వ్యాసరచన పోటీ నిర్వహించగా, ట్రాఫిక్ నిబంధనలు, మోటార్ వాహన చట్టాలు, అత్యవసర సేవలపై క్విజ్ పోటీ నిర్వహించారు. విద్యార్థులు పోటీల్లో ఆసక్తిగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి మండల విద్యాధికారి ప్రధానో పాధ్యాయులు ఏ. నరేంద్ర చారి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రతి విద్యార్థి బాధ్యతాయుతమైన పౌరుడిగా ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, అలాగే కుటుంబ సభ్యులకు కూడా రహదారి భద్రతపై అవగాహన కల్పించాలని సూచించారు.అనంతరం ఉపాధ్యాయులు బి. బాలకృష్ణ (భౌతిక శాస్త్రం) రహదారి భద్రతలో విజ్ఞాన శాస్త్రం పాత్రతో పాటు హెల్మెట్ ధరించడం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. శ్రీమతి ఆర్. పద్మ (సోషల్ స్టడీస్) సామాజిక బాధ్యతగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాల్సిన అవసరాన్ని తెలియజేశారు.పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఏ. నరేంద్ర చారి చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. కార్యక్రమం చివర్లో విద్యార్థులందరూ రహదారి భద్రతపై ప్రతిజ్ఞ చేసి కార్యక్రమాన్ని ముగించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

# యాదవ సంఘం అధ్యక్షునిగా రాజమల్లు

**సూర్య పెగడపల్లి**



మండలంలోని ఏడుమోటలపల్లి యాదవ కుల సంఘం గ్రామ కమిటీ ఎన్నిక సోమవారం నిర్వహించారు. యాదవ సంఘం అధ్యక్షులుగా వీరబోయిన రాజమల్లు, ఉపాధ్యక్షులుగా వీరబోయిన తిరుపతి, కోశాధికారిగా సలెందుల రవి ని సంఘ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు రాజమల్లు మాట్లాడుతూ యాదవ కులస్తుల, సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని, యాదవుల హక్కుల కోసం పోరాడుతానన్నారు. ఈ కార్యక్రమంలో కుల సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# చొప్పదండిలో “ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక” 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమం

**సూర్య చొప్పదండి**



ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ ప్రణాళిక కార్య క్రమం పురస్కరించుకొని చొప్పదండి పురపాలక సంఘం కార్యాలయము నుండి గాంధీ విగ్రహం వరకు మున్సిపల్ చైర్ పర్సన్ వడ్లూరి సరిత ఆధ్వర్యములో జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల విద్యార్థులు, మెప్మా ఆర్పిలు, మరియు కార్యాలయ సిబ్బందిచే ర్యాలీ, 2కె రన్ నిర్వహించారు.. ఈ సందర్భంగా చైర్పర్సన్ సరిత మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత, తడి-పొడి చెత్త వేర్వేరు సేకరణ తదితర అంశములపై ప్రసంగించారు, అనంతరం కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ పాలకవర్గం,, సిబ్బంది, నాయకులు ప్రతిజ్ఞ చేశారు... ఇట్టి కార్యక్రమములో కౌన్సిల్ సభ్యులు వైస్ చైర్పర్సన్ పెరుమాండ్ల మానస, 4వ వార్డు కౌన్సిలర్ కనుమల్ల రాజశేఖర్, 5వ వార్డు కౌన్సిలర్ వడ్లూరి అనూష, 6వ వార్డు కౌన్సిలర్ ఒలుగుత్తుల సురేష్, 8వ వార్డు కౌన్సిలర్ రాజన్నల రాజు, 9వ వార్డు కౌన్సిలర్ గుర్రం రాజేందర్ రెడ్డి, 10వ వార్డు కౌన్సిలర్ గుర్రం సుజిత్, మున్సిపల్ కమిషనర్ టి. మనోహర్, కార్యాలయ మేనేజర్ డి.ప్రశాంత్ కుమార్, ఇంచార్జీ సానిటరీ ఇన్స్పెక్టర్ ఎ. అంజయ్య, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ ఎస్. శివాణి, మెప్మా టియంసి యం. అనిత, సీనియర్ అకౌంటెంట్ యం. నరేందర్, పాఠశాల ఉపాధ్యాయులు, వై. తిరుపతి కార్యాలయ సిబ్బంది మరియు స్థానిక ప్రజాప్రతినిదులు వడ్లూరి శ్రీనివాస్, చిల్ల శ్రావన్ కుమార్, వడ్లూరి శ్యాంసుందర్, కొత్త గంగారెడ్డి, జిట్ట కుమార్, పెరుమాండ్ల గంగయ్య తదితరులు పాల్గొన్నారు..

# లక్ష్మీ నగర్ అభివృద్ధికి భారీగా నిధులు మంజూరు

**- కృతజ్ఞతలు తెలిపిన సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు**

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం రత్నాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని ఓల్డ్ లధ్నాపూర్ (లక్ష్మీ నగర్) ఆర్‌ఆర్ సైట్ అభివృద్ధి కోసం భారీగా నిధులు మంజూర్ అయ్యాయని సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు తెలిపారు. రూ.1.50 కోట్ల నిధులు మంజూర్ అయ్యాయి. లక్ష్మీ నగర్‌లో సీసీ-సిమెంట్ రోడ్డుల నిర్మాణానికి రూ.ఒక కోటి, త్రాగునీటి సౌకర్యం కల్పించేందుకు రూ.25 లక్షలు, విద్యుత్ సరఫరాకు మెరుగుపర్చేందుకు రూ.25 లక్షల నిధులను సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మొదటి విడత లో భాగంగా మంజూరు చేశారు. 2025-2026 ఆర్థిక సంవత్సరంలో డీ.ఎం.ఎఫ్.టి నిధులను మంజూరు చేయడం జరిగింది. సింగరేణి యాజమాన్యం మెగా ఓపెన్ కాస్ట్ అనుమతుల కొరకు గత డిసెంబర్ 19వ తేదీన సెంటినర్ కాలనీ జేఎన్టీయూ కాలేజ్ ఆవరణలో ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించారు. ఈ క్రమంలో స్థానిక సర్పంచ్ పల్లె.ప్రతిమ పీవీరావు ఈ ప్రాంతంలో లధ్నాపూర్ ఆర్‌ఆర్ సైట్ కు జరిగిన అన్యాయంపై సవివరంగా వివరించారు. దీనితో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష జనవరి 6వ తేదీన లక్ష్మీ నగర్ ప్లాట్లలో పర్యటించారు. సమస్య తీవ్రంగా ఉందని గుర్తించి నిధులు మంజూరు చేశారు. నిధులు మంజూరు చేసినందుకు మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుకు, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షకు స్థానిక సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు, లధ్నాపూర్ సర్పంచ్ వనం రాంచంద్ర రావు, ఉప సర్పంచ్ భద్రపు ప్రవళిక ప్రశాంత్, వార్డ్ సభ్యులు, వార్డ్ సభ్యులు పబ్బా స్రవంతి వెంకటేష్, కెక్కర్ల ఉష అశోక్, జక్కుల పద్మ చందన్, కలవేన రవి, ఖండే లక్ష్మీ గట్టయ్య, ఖండే.సాహితీ పోచం, బత్తిని ప్రశాంత్, అల్లి రమేష్, పున్నశీ మణి తేజ, జుట్టు యశోద సత్యనారాయణ, బత్తుల రాజమణి రమేష్ లు కృతజ్ఞతలు తెలిపారు.

# చెత్త రహిత రామగుండం కోసం 5కే రన్

## - ప్రజల సహకారమే కీలకం - ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్

**సూర్య-గోదావరిఖని:** రామగుండం నగరాన్ని చెత్త రహితంగా తీర్చిదిద్దడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని రామగుండం శాసన సభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ పిలుపునిచ్చారు. ప్రజా పాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా సోమవారం రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయం ఆవరణలో నిర్వహించిన 5కే రన్‌ను నగర మేయర్ మహంకాళి స్వామితో కలిసి ఎమ్మెల్యే పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. నగర పాలక సంస్థ కార్యాలయం నుంచి గోదావరిఖని ప్రధాన చౌరస్తా వరకు ఈ రన్ నిర్వహించగా, అక్కడ మానవహారం చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం రెండేళ్ల కాలంలో అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తూ రాజకీయాలకు అతీతంగా ప్రజలకు అద్భుతమైన పరిపాలన అందిస్తోందని వివరించారు. ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక ప్రధాన ఉద్దేశ్యం నగరాన్ని పరిశుభ్రమైన, సుందరమైన నగరంగా తీర్చిదిద్దడమేనని



తెలిపారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు పచ్చదనం, ల్యాండ్‌స్కేప్‌లతో నగరాన్ని అందంగా అభివృద్ధి చేయాలని, ఇందులో ప్రజల సహకారమే అత్యంత కీలకమని అన్నారు. నగర మేయర్ మహంకాళి స్వామి మాట్లాడుతూ ప్రజా పాలన-ప్రగతి ప్రణాళికను విజయవంతం చేయడానికి అందరూ సహకరించాలని హాజరైన వారితో ప్రతిజ్ఞ చేయించారు. తమ పాలకవర్గం సానిటేషన్‌కు ప్రథమ ప్రాధాన్యం ఇస్తోందని, పారిశుద్ధ్య నిర్వహణను మెరుగుపర్చేందుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ప్రజలు చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయకుండా నగర పాలక సంస్థ స్వచ్ఛ వాహనాలకు మాత్రమే అందించాలని కోరారు. చెత్తను బయట వేయడం ద్వారా ప్రజల ఆరోగ్యానికి హాని కలిగించే వారిపై జరిమానాలు విధిస్తామని హెచ్చరించారు. ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ నాయకత్వంలో సుమారు రూ.800 కోట్ల వ్యయంతో నగరంలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, త్వరలో రామగుండం నగర రూపురేఖలు మారనున్నాయని మేయర్ తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ పాతపెల్లి ఎల్లయ్య, పలువురు కార్పొరేటర్లు, నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకటస్వామి, ఎస్ఈ గురువీర, ఈఈ పీవీ రామన్, ఏసీపీ శ్రీహరి, టీపీఎస్ నవీన్, సూపరింటెండెంట్ పబ్బాల శ్రీనివాస్, సీడీపీవో అలేఖ్య పటేల్, వన్‌టౌన్ సీఐ ఇంద్రసేనారెడ్డి, మెప్మా సిబ్బంది, ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, నగర పాలక సంస్థ ఉద్యోగులు, వాకర్స్ అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం మొత్తం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్, మేయర్ మహంకాళి స్వామి పరుగెడుతూ పాల్గొని అందరినీ ఉత్సాహపరిచారు.

# ధర్మపురిలో కలెక్టర్ సత్యప్రసాద్ ఆకస్మిక తనిఖీలు

## - గోదావరి నది తీరం పరిశీలన - పారిశుధ్య పనులపై పలు సూచనలు

## - సామాజిక ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీ

**సూర్య ధర్మపురి:** జగిత్యాల జిల్లా ధర్మపురి పట్టణంలోని పలు ప్రాంతాలను జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ సోమవారం పరిశీలించి సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా గోదావరి తీరం వద్ద పారిశుద్ధ్య పరిస్థితులను ఆయన పరిశీలించి అక్కడ నిర్వహిస్తున్న శుభ్రత పనులపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. గోదావరి తీరం వద్దకు పెద్ద సంఖ్యలో భక్తులు, ప్రజలు వచ్చే నేపథ్యంలో పరిసర ప్రాంతాల్లో ఎక్కడా చెత్త పేరుకుపోకుండా మున్సిపల్ అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. నిత్యం శుభ్రత పనులు నిర్వహిస్తూ ప్రజలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని కల్పించాలని ఆదేశించారు. గోదావరి తీర ప్రాంతంలో చెత్తను సమయానికి తొలగించడం, చెత్త బుట్టలను ఏర్పాటు చేయడం, ప్రజల్లో అవగాహన కల్పించడం వంటి చర్యలు చేపట్టాలని ఆయన సూచించారు. అలాగే గోదావరి తీరం, పరిసర



ప్రాంతాలు పరిశుభ్రంగా ఉండేలా మున్సిపల్ సిబ్బంది క్రమం తప్పకుండా పర్యవేక్షణ చేయాలని తెలిపారు. 2027 లో గోదావరి పుష్కరాలు రానున్న నేపథ్యంలో గోదావరి నది తీరంలో పారిశుధ్యం, స్నాన ఘాట్ల పనులపై తగిన శ్రద్ధ వహించి భక్తులకు తగిన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. అనంతరం ధర్మపురి పట్టణ కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఆకస్మికంగా తనిఖీ చేసి ఓపి, ఐపీ సేవలు, రికార్డ్స్, ల్యాబ్ రికార్డ్స్, ఐపీ రికార్డ్స్, మెడికల్ ఫార్మసీని పరిశీలించారు. ఆసుపత్రిలో వైద్య సేవలను గురించి నేరుగా పేషంట్లని వివరాలు అడిగి తెలుసుకున్నారు.వైద్య సేవలు మెరుగు పరచాలని డాక్టర్లు సమయ పాలన పాటించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. రోజుకు ఎన్ని ఓ.పి.లను చూస్తున్నారు అని అడిగి తెలుసుకున్నారు.సామాజిక ఆరోగ్య కేంద్రంలో ముందస్తు వ్యాధుల పట్ల డెంగ్యూ వైరల్ ఫీవర్లకు మందులు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఎక్స్పైర్ అయినటువంటి మెడిసిన్ ఉండకుండా చూసుకోవాలన్నారు. డాక్టర్లను వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా చూడాలని సామాజిక ఆరోగ్య కేంద్రం ఆవరణలోని పున్న మంచినీటి సౌకర్యాలను ఎప్పటికప్పుడు నాణ్యతమైన వంట సామాగ్రి మంచి భోజనం అందించాలి ఆదేశించారు. ఈ పరిశీలనలో రెవెన్యూ డివిజనల్ అధికారి మధు సూదన్, జిల్లా ఆస్పత్రి కోఆర్డినేషన్ అధికారి డాక్టర్ రామకృష్ణ, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు, ఎమ్మార్వో శ్రీనివాస్, ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# సెస్ కార్మికుల 72గంటల విధుల బహిష్కరణ

**సూర్య సిరిసిల్ల టౌన్:** సెస్ కార్మికుల న్యాయమైన డిమాండ్ల పరిష్కారానికై 72గంటల విధుల బహిష్కరణ నిరసనను విజయవంతం చేయాలని తెలంగాణ స్టేట్ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నలువాల స్వామి పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల11వ తేదీ ఉదయం 6 గంటల నుండి 14వ తేదీ ఉదయం 6 వరకు సెస్ కార్మికులు చేస్తున్న విధుల బహిష్కరణ నిరసన కార్యక్రమానికి సిరిసిల్ల జిల్లా ప్రజలు సహకరించాల కోరారు. ఈనెల 11వ తేదీనుండి 14వ తేదీ వరకు సెస్ కార్మికులు తమ న్యాయమైన న్యాయమైన డిమాండ్లను పరిష్కరించడంలో యాజమాన్యం పాలకవర్గం




మొండి వైఖరిని ప్రదర్శిస్తుందని అన్నారు.వేములవాడ,సిరిసిల్ల,చొప్పదండి, మానకొండూరు ఎమ్మెల్యేలకు సిరిసిల్ల జిల్లాలో ప్రతి గ్రామ సర్పంచ్ లకు,మున్సిపల్ చైర్మన్ లకు, సెస్ చైర్మన్,సెస్ ఎండి,డైరెక్టర్లకు,సెస్ ప్రతినిధులకు అందరికీ 72 గంటలు విధుల బహిష్కరణ నిరసన కార్యక్రమం మెమొరండాలు అందివ్వడం జరిగింది. సెస్ కార్మికుల సమస్యలపైన పలు దఫాలుగా చైర్మన్,ఎండి,కమిషనర్,కలెక్టర్ లకు ఇవ్వడం జరిగిందని ఇట్టి సమస్యలకు పరిష్కరించక పోవడంతో 72 గంటల విధులు బహిష్కరణ చేపట్టబోతున్నమని తెలియజేశారు.సిరిసిల్ల జిల్లాలో ఉన్న ప్రజలు,పవర్లూమ్స్,రైతులు, వినియోగదారులు,వ్యాపారస్తులు ప్రతి ఒక్కరు సహకరించగలరని కోరారు.విధుల బహిష్కరణ నిరసన కార్యక్రమంలో ఏదైనా జరిగితే దానికి పూర్తి బాధ్యత సెస్ ఎండి,పాలకవర్గం భరించాల్సి ఉంటుందని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో టీజీయూఈఈయు కరీంనగర్ జిల్లా అధ్యక్షులు సంతోష్ నాయక్,కార్యదర్శి రాచకొండ శ్రీనివాస్,శివ తదితరులు పాల్గొన్నారు.

# వీణవంకలో వృద్ధురాలిపై దొంగతనం

## - 2.5 తులాల బంగారు గొలుసు అపహరణ

**సూర్య, వీణవంక**



వీణవంక మండలంలోని శ్రీరాములపేట గ్రామంలో సోమవారం తెల్లవారుజామున చోరీ కలకలం రేపింది. గ్రామానికి చెందిన నార్ల కమలమ్మ (70) అనే వృద్ధురాలు తెల్లవారుజామున సుమారు 4.45 గంటల సమయంలో ఇంట్లో ఉండగా గుర్తు తెలియని దుండగులు చొరబడ్డారు. ఆమె మెడలోని దాదాపు 2.5 తులాల బంగారు పుస్తెల తాడును బలవంతంగా తెంపుకొని పారిపోయారు. ?వెంటనే స్పందించిన పోలీసులు గ్రామ సర్పంచ్ ద్వారా సమాచారం అందుకున్న వెంటనే జమ్మికుంట రూరల్ సిఐ కె. లక్ష్మీనారాయణ, వీణవంక ఎస్ఐ ఆవుల తిరుపతి తమ సిబ్బందితో కలిసి ఘటనా స్థలానికి చేరుకున్నారు. బాధితురాలి ఇంటి వద్దే ఫిర్యాదును స్వీకరించి, అక్కడికక్కడే ఆన్‌సైట్ ఎఫ్.ఐ.ఆర్ నమోదు చేశారు. అనంతరం ఎఫ్.ఐ.ఆర్ కాపీని బాధితురాలికి అందజేసి, నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు. వృద్ధురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని, నిందితులను త్వరలోనే పట్టుకుంటాం అని ఎస్ఐ ఈ సందర్భంగా తెలిపారు.

# మత్తుతో యువత జీవితాలు చిత్తు

## - సిఐ టి. కరుణాకర్

**సూర్య, హుజురాబాద్ రూరల్**



విద్యను అభ్యసించే సమయంలో యువత దృష్టి విద్యపైనే ఉండాలని, మత్తుకు బానిసైతే జీవితాలు చిత్తు అని హుజురాబాద్ టౌన్ సిఐ టి. కరుణాకర్ అన్నారు. సోమవారం హుజురాబాద్ మండలం రాంపూర్ గ్రామంలో హుజురాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరంలో ఆయన యాంటీ డ్రగ్ రోడ్ సేఫ్టీ, సైబర్ క్రైమ్ అనే అంశాలపై అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... డ్రగ్స్ విషయంలో విద్యార్థులు దూరంగా ఉండాలని, జీవితంలో ఒక్కసారి డ్రగ్స్ కు అలవాటు పడితే ఎన్నో బాధలు అనుభవించాల్సి వస్తుందని అన్నారు. వీటిని వాడటం ద్వారా ఎన్నో కుటుంబాలు నష్టపోయేటువంటి అవకాశం ఉందని అన్నారు. రోడ్డు భద్రత పట్ల విద్యార్థులు జాగ్రత్తగా ఉండాలని, వాహనాల పై ప్రయాణించే సమయంలో హెల్మెట్ ధరించాలని, ఎప్పుడు కూడా రోడ్డు నియమ, నిబంధనలను పాటించాలని కోరారు. ఇంతేకాక ప్రస్తుత కాలంలో జరుగుతున్న సైబర్ క్రైమ్ ల విషయంలో విద్యార్థులందరూ చాలా జాగ్రత్తగా ఉండాలని, సైబర్ నేరగాళ్లకు దొరక్కుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఈ సదస్సులో ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ డాక్టర్ సరళ, ఝాన్సీ రాణి, హైస్కూల్ హెడ్ మాస్టర్ ప్రదీప్, ప్రాథమిక పాఠశాల హెడ్ మాస్టర్ రజిత, వాలంటీర్లు పాల్గొన్నారు.

# వరద కాలువ ద్వారా పంట పొలాలకు సాగునీరు

**సూర్య పెగడపల్లి**

మండలంలోని నందగిరి గ్రామ వరి పొలాలు నీరు లేక ఎండిపోతున్నాయని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కుమార్ తీసుకెళ్లగా సంబంధిత అధికారులతో మాట్లాడి చర్యలు చేపట్టడంతో వరద కెనాల్ నుండి నందగిరిలోని పెద్ద చెరువు అయితు పల్లి చెరువులకు నీటిని నింపి లింగాపూర్ వరకు నీరు అందేలా చర్యలు చేపట్టారు. నందగిరి గ్రామ చెరువులో సోమవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నందయ్య, గ్రామ సర్పంచ్ ధనియాల రజిత సురేష్ నీటి జలాలకు పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నందగిరి అయితు పల్లి గ్రామ రైతులు హర్షం వ్యక్తం చేస్తూ మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్, నాయకులు ఓరగల శ్రీనివాస్, కదారి తిరుపతి విజయభాస్కర్, కిషన్, వంశీధర్ రావు, ఉపసర్పంచ్ శేఖర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ తౌటు లావణ్య గంగాధర్ , మారంపెల్లి భాస్కర్, శంకర్, పటేల్ సత్యనారాయణ రెడ్డి, సుంకర రవి, చెవుల శేఖర్ గర్వాంద రమేష్ గౌడ్ మాడిశెట్టి లక్ష్మీనారాయణ గోపు అశోక్ రెడ్డి,నాగుల లచ్చయ్య,కుమ్మరి వీరయ్య, పన్నాటి రవి, మాల రాయమల్లు, మాల కనుకయ్య, మ్యాకల మల్లయ్య, కోమల్ల తిరుపతి, తోడేటి తిరుపతి రైతులు పాల్గొన్నారు.



# మహిళా ప్రగతికి 'విప్' బాటలు

## - రూ. 50 లక్షలతో ఐదు 'శక్తి' భవనాలు

**సూర్య, వేములవాడ**

మహిళా సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్ద పీట వేస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. వేములవాడ అర్బన్ మండలంలో సోమవారం రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పర్యటించారు. వేములవాడ అర్బన్ మండలం అనుపురం మారుపాక చీర్లవంచ గుర్రవానిపల్లి, కోడుముంజ గ్రామాల్లో 50 లక్షలతో ఐదు మహిళా సమైక్య సంఘం నిర్మాణానికి విప్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి పేద కుటుంబానికి అండగా నిలుస్తున్నాయని తెలిపారు. మహిళలు సాధికారత సాధించే వరకు ప్రజా ప్రభుత్వం ఆడబిడ్డలకు అండగా ఉంటుందన్నారు. మహిళలు వారి కాళ్ల మీద వారు నిలబడేలా.. ఆర్థికంగా నిలబెడుతూ



వ్యాపార రంగంలో నిలదొక్కుకునేలా చర్యలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చర్యలు తీసుకుంటున్నారని అందులో భాగంగా కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయాలని సంకల్పించారని తెలిపారు. గతంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి మహిళా తల్లులను లక్ష అధికారులు చేయాలని పావలా వడ్డీ రుణాలు అందించి మహిళా సంఘాలకు బలమైన ఊతమిచ్చారని గుర్తు చేశారు. మహిళలను లక్ష్యాధికారులుగా తీర్చిదిద్దాలని ఆయన సంకల్పించారని తెలిపారు. అయితే గత ప్రభుత్వం మహిళా సంఘాలను పట్టించు కోకుండా, సభ్యులను కేవలం సమావేశాలకు మాత్రమే పరిమితం చేసిందని విమర్శించారు. ప్రస్తుత ప్రజా ప్రభుత్వంలో మహిళా సంఘాలపై ప్రత్యేక దృష్టి సారించామని, ఇప్పటి వరకు మూడు సార్లు మహిళా సంఘాలు చెల్లించిన వడ్డీ మొత్తాన్ని వారి ఖాతాల్లో జమ చేశామని వెల్లడించారు. మహిళల సాధికారత కోసం మహాలక్ష్మి పథకం కింద ఉచిత బస్సు ప్రయాణం, గృహలక్ష్మి పథకం ద్వారా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి 5 లక్షల ఆర్థిక సహాయం,500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ అందించే పథకం వంటి కార్యక్రమాలు ప్రజలకు ఉపశమనం కలిగిస్తున్నాయని పేర్కొన్నారు.

## మహిళలు, విద్యార్థుల్లో సైబర్ భద్రతపై చైతన్యం

**సూర్య-గోదావరిఖని:**



అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలు, విద్యార్థుల్లో సైబర్ భద్రతపై అవగాహన పెంచేందుకు రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆధ్వర్యంలో సోమవారం ఇక్కడి పలు విద్యాసంస్థల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ డీఎస్పీ డి.వెంకట రంగారెడ్డి, ఇన్‌స్పెక్టర్ జె.కృష్ణమూర్తి, సైబర్ క్రైమ్స్ ఇన్‌స్పెక్టర్ నాగపూరి శ్రీనివాస్ కుదరకని పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ, పీజీ కాలేజీ, సింగరేణి మెడికల్ కాలేజీలో మహిళలు, కళాశాల విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. అదేవిధంగా కమిషనరేట్ పరిధిలోని ప్రతి పోలీస్ స్టేషన్‌కు చెందిన సైబర్ వారియర్స్ కూడా అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని అవగాహన కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా డీఎస్పీ డి.వెంకట రంగారెడ్డి మాట్లాడుతూ సైబర్ నేరాల నుండి రక్షణ కోసం పలు సూచనలు చేశారు. ఆన్లైన్ గేమ్స్, ట్రేడింగ్ ఇన్వెస్ట్మెంట్లు, లోన్ యాప్స్, డిజిటల్ అరెస్ట్, మల్టీ లెవెల్ మార్కెటింగ్, క్రిప్టో కరెన్సీ, ఫెడెక్స్ కొరియర్ మోసాలు, ఓటీపీ మోసాలు, ఓఎల్ఎక్స్ మోసాల వంటి మోసాలకు ప్రజలు గురికాకుండా జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. అలాగే తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు వస్తాయని చెప్పే ఆన్లైన్ యాప్స్‌లో ఎట్టి పరిస్థితుల్లోనూ పెట్టుబడులు పెట్టవద్దని సూచించారు. మ్యాట్రిమోనియల్ వెబ్‌సైట్లు, ఇతర మార్గాల ద్వారా పరిచయం అయ్యే అపరిచిత వ్యక్తుల కాల్స్, సందేశాలను నమ్మి మోసపోకూడదని, సైబర్ మోసాల పట్ల ప్రజలు ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని రామగుండం సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ జె.కృష్ణమూర్తి తెలిపారు.

## వీధి కుక్కల బెడద నివారణకు రెస్క్యూ టీం

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని పలు వీధుల్లో వీధి కుక్కలతో ఇబ్బంది పడుతున్న ప్రజల బాధలు నివారించడానికి సోమవారం హుజురాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ రొంటాల సుహాసిని ఆధ్వర్యంలో అధికారులు రెస్క్యూ టీమ్ సభ్యులతో కుక్కలను పట్టించారు. పలు వీధుల్లో వీధి కుక్కల వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, అవి కరవడం వల్ల అనేక మంది గాయాల పాలవుతున్నారని పలు ఫిర్యాదులు రావడంతో స్పందించిన చైర్ పర్సన్ సుహాసిని రెస్క్యూ టీమ్ ను పిలిపించారు. వారు మామిండ్లవాడలోని పలు ప్రాంతాల్లో వీధి కుక్కలను పట్టుకుని వెళ్లారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసబ్ అహ్మద్, కౌన్సిలర్ ఎండి. ఖాలిక్ హుస్సేన్, సొల్లు సునీత, మేనేజర్ భూపాల్ రెడ్డి, సానిటరీ ఇన్స్పెక్టర్ బి. కిరణ్, ఎన్విరాన్ మెంట్ అధికారి వినయ్, పలువురు సిబ్బంది పాల్గొన్నారు.



## మహిళలు అభివృద్ధి చెందితేనే సమాజ అభివృద్ధి

### - మాజీ ఎమ్మెల్యే వి. సతీష్ కుమార్

**సూర్య, హుజురాబాద్ రూరల్**



సమాజంలో సగానికి పైగా ఉన్న మహిళలు అభివృద్ధి చెందుతేనే సమాజం అభివృద్ధి చెందినట్లు అవుతుందని కిట్స్ కార్యదర్శి, మాజీ శాసనసభ సభ్యుడు వి. సతీష్ కుమార్ అన్నారు. సోమవారం హుజురాబాద్ మండలం సింగాపూర్ కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం ఉమెన్ ప్రొటెక్షన్ సెల్ విభాగం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు జరిగాయి. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆధునిక కాలంలో మహిళలు అన్ని రంగాలలో పని చేస్తున్నారని అన్నారు. వైద్యులు, ఇంజనీర్లు, అధ్యాపకులు, ఉపాధ్యాయులు మొదలగు వృత్తులు మాత్రమే కాకుండా సాంకేతిక శాస్త్రీయ రంగాలలో ముందంజలో ఉన్నారన్నారు. ఈ కాలంలో జరుగుతున్న ఇంజనీరింగ్ అడ్మిషన్లు, మెడికల్ కాలేజీ అడ్మిషన్లలో బాలికలు అధిక సంఖ్యలో ఎంపిక అవుతున్నారని అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే. శంకర్ మాట్లాడుతూ కళాశాలలో చదువులో మాత్రమే కాకుండా బాలికలు అన్ని కార్యక్రమాలలో భాగస్వామ్యం పంచుకుంటు న్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఉమెన్ ప్రొటెక్షన్ సెల్, హ్యూమానిటీస్, సైన్స్ విభాగ అధిపతి, డాక్టర్ కె. మధులత, శిక్షణ అధికారిని డాక్టర్ కే. విజయ లక్ష్మి, కళాశాల డీన్ అకాడమిక్స్ డాక్టర్ జి. మల్లయ్య, కళాశాల రిజిస్ట్రార్, డాక్టర్ వి. రాజేశ్వర రావు, డాక్టర్ శశికళ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు మహిళలను సత్కరించి మెహిందీ పోటీలను నిర్వహించారు.

## గ్రామ సమస్యలు పరిష్కరించాలని మంత్రి అడ్లూరికి వినతి

**సూర్య వెల్గటూర్**



జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం కిష్రావుపేట గ్రామంలోని మౌలిక సదుపాయాల కల్పన, పెండింగ్ పనులు,నిధుల మంజూరు కోసం గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు, గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు పలువురు రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను ధర్మపురి క్యాంపు కార్యాలయంలో సోమవారం కలిసి వినతిపత్రం అందజేశారు. గ్రామాల్లోని తాగునీరు, డ్రైనేజీలు, రహదారులు,కమ్యూనిటీ హాల్స్ అభివృద్ధి వంటి సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వినతుల ద్వారా విజ్ఞప్తి చేశారు. వినతిపత్రంలోని ప్రధాన అంశాలు గ్రామంలో వడ్ల సెంటర్ కోసం స్థలం కేటాయింపు, భూమి చదునుకోసం నిధుల మంజూరు, పోచమ్మ ఆలయం నుంచి సిసి రోడ్డు ,డ్రైనేజి నిర్మాణం,పెద్దమ్మ ఆలయంలోకి సిసి రోడ్డు,ఎస్సి కాలని(మాల)లో డ్రైనేజి నిర్మాణం,బ్రహ్మాండ్లపల్లి లో సిసి, డ్రైనేజి,మున్నూరుకాపు,ఎస్సి కమ్యూనిటీ హాల్స్ కు ప్రహరీ గోడ,ఎస్సికాలని లో ఉన్న చర్చి వరకు సిసి,డ్రైనేజి,వేసవికాలంలో త్రాగునీటి కోసం5బోర్లు,శ్రీనాగపెల్లి లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో సిసి రోడ్డు మరియు యాదవ సంఘం కమ్యూనిటీ హాల్ కు నిధులు మంజూరు చేయాలని కోరుతూ వినతిపత్రంలో పేర్కొన్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కోటిలింగాల ఆలయ కమిటీ చైర్మన్ పూదరి రమేష్,గ్రామశాఖ అధ్యక్షులు దుంపేట సత్యం, నాయకులు మాచర్ల రాజేందర్,గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు ఎట్టెశీ నర్సయ్య, బక్కశెట్టి మహేష్,ఇంజపూరి శేఖర్ పాల్గొన్నారు.

## ఘనంగా 'ఖని' గీతాంజలి హై స్కూల్‌లో కల్చరల్ ఫెస్ట్

### - ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్, మేయర్ మహంకాళి స్వామి

**సూర్య-గోదావరిఖని:**



పట్టణంలోని గీతాంజలి హై స్కూల్‌లో సోమవారం కల్చరల్ ఫెస్ట్ ఘనంగా జరిగింది. రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్, నగర మేయర్ మహంకాళి స్వామి ఈ కల్చరల్ ఫెస్ట్ కు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలను వీక్షించి వారి ప్రతిభను అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు సాంస్కృతిక కార్యక్రమాల్లో కూడా చురుకుగా పాల్గొని తమ ప్రతిభను వెలికి తీయాలని సూచించారు. ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంతో పాటు వారి వ్యక్తిత్వ వికాసానికి దోహదపడతాయని అన్నారు. పాఠశాల నిర్వాహకులు రవీందర్ రెడ్డి, విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ పాతపల్లి ఎల్లయ్య, కార్పొరేటర్ తాళ్లపల్లి యుగేందర్, ట్రస్మా ప్రతినిధులు బండారి యాదగిరి గౌడ్, కొత్త శ్రీనివాస్ రెడ్డి, చందుపట్ల తిరుపతిరెడ్డి, మంజు రెడ్డి, అదర్ సందే సమ్మారావు తదితరులు పాల్గొన్నారు.

## వార్డు సభ్యులకు శిక్షణ కార్యక్రమం

### - 12 గ్రామాల వార్డు సభ్యులకు ఐదు రోజుల శిక్షణ పూర్తి

### - ఎంపీడీవో భాస్కర్ రావు

**సూర్య - ఎలిగేడు**



ఎలిగేడు మండలంలోని 12 గ్రామాల వార్డు సభ్యులకు శిక్షణ కార్యక్రమాన్ని సోమవారం ఎలిగేడు రైతు వేదికలో ప్రారంభించారు. ఈ శిక్షణ కార్యక్రమం మార్చి 9 నుంచి మార్చి 13 వరకు ఐదు రోజుల పాటు నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామాల్లో వార్డు సభ్యుల విధులు, బాధ్యతలు గ్రామ అభివృద్ధిలో వారి పాత్రపై వివరించారు. అలాగే మహిళా సంక్షేమ శాఖ, సఖి కేంద్రం, సంక్షేమ శాఖల ద్వారా అందించే సేవల గురించి కూడా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి భాస్కర్ రావు, మండల పంచాయతీ అధికారి కిరణ్, సమగ్ర శిశు అభివృద్ధి సేవల పథకం సూపర్వైజర్ సూర్యకళ, జిల్లా మహిళా సంక్షేమ శాఖ సమన్వయకర్తలు అరుణ, శ్యామల, సుచిత్ర, మహిళా సంక్షేమ శాఖ సిబ్బంది, శిక్షకులు సురేష్, శివతో పాటు పంచాయతీ కార్యదర్శులు, అంగన్వాడీ టీచర్లు, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## సులబ్ కార్మికులందరికీ చట్టబద్ధ హక్కులు అమలు చేయాలి

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థలో పనిచేస్తున్న సులబ్ కార్మికులందరికీ చట్టబద్ధ హక్కులు అమలు చేయాలని సింగరేణి సులబ్ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్టీయూ) రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.అశోక్ సోమవారం ఆర్జీ-2 డిజిఎం అరవిందరావు కి వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.అశోక్ మాట్లాడుతూ పీఎఫ్, ఈఎస్ఐ, బోనస్, విడిఏ, ఏరియర్స్ ఇన్సూరెన్స్ సౌకర్యాలను అమలు చేయాలని,సింగరేణి సంస్థలో సుమారు 20013 మంది సులబ్ కార్మికులు పనిచేస్తున్నారని, వీరు సమాజంలో ఎవరు చేయని పనిచేస్తున్న వారికి ఇతర విభాగాల్లో ఇస్తున్నటువంటి హక్కులు, సౌకర్యాలు అమలు కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. యాజమాన్యం వీరిని రెండో తరగతి పౌరులుగా చూస్తుందని, సులభ్ ఇంటర్నేషనల్ స్వచ్ఛంద సంస్థ పేరిట ఈ కార్మికులను మోసం చేస్తూ వీరికి నేటికీ పీఎఫ్, ఈఎస్ఐ, బోనస్, ఇన్సూరెన్స్, ఉచిత వైద్యం, విడిఏ, ఏరియర్స్ తదితర చట్టబద్ధం హక్కులు అమలు కావడం లేదని, ఇట్టి విషయాలపై అనేక సార్లు యూనియన్ తరపున డైరెక్టర్లకు స్థానిక జీఎంలకు పలు దఫాలుగా వినతిపత్రాలు అందచేయడం జరిగిందని తెలిపారు.వెంటనే యాజమాన్యం ఇట్టి విషయాలను పూర్తిస్థాయిలో పరిశీలన చేసి ఈ కార్మికులకు తగు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్.లత, కే.వెంకటమ్మ, సరోజన, మల్లేష్, ఏ.రమేష్, స్వప్న, రాజేశ్వరి, కలమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# విజ్ఞాన, విహారయాత్రలో ఊషన్నపల్లి పాఠశాల పిల్లలు

## - కరీంనగర్ లోని మానేరు డ్యాం, డీర్, ఉజ్వల పార్కుల సందర్శన

**సూర్య కాల్వశ్రీరాంపూర్**

కాల్వశ్రీరాంపూర్ మండలం ఊషన్నపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల పిల్లలు సోమవారం విజ్ఞాన, విహారయాత్రకు కరీంనగర్ కు వెళ్లారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య ఈ విజ్ఞాన విహారయాత్రకు నేతృత్వం వహించారు. పాఠశాలకు చెందిన 46 మంది బాలబాలికలతో పాటు ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, పిల్లల తల్లిదండ్రులతో కలిసి జింకల పార్క్, ఉజ్వల పార్క్, తీగల వంతెన, మానేరు డ్యాం వంటి ముఖ్యమైన ప్రదేశాలను సందర్శించారు. ఉజ్వల పార్కులోని అందమైన పూదోటలను అక్కడి ప్రకృతి అందాలను చూసి ఆనందించారు. పచ్చని చెట్ల చల్లదనంలో పిల్లలు సేద తీరారు. అంత్యాక్షరి ఆడుకున్నారు. పార్కులో ఆనందంతో గంతులు వేశారు. జింకల పార్క్‌లో రకరకాల జంతువులు, పక్షులను చూసి, సంతోషపడ్డారు. పాఠ్యపుస్తకాల్లో తప్ప ఎప్పుడూ ఇలాంటి వాటిని చూడని పాఠశాల పిల్లలు పార్కులో వాటిని ప్రత్యక్షంగా చూశారు.



అక్కడి పక్షులు, జంతువులను చూసి సంతోషపడ్డారు.కొత్తగా నిర్మించిన తీగల వంతెనను పరిశీలిస్తూ దానిపై నడిచారు. అక్కడి అద్భుత దృశ్యాలను చూసి పిల్లలు గంతులు వేశారు. తర్వాత మానేరు డ్యాం దాని పరిసర ప్రాంతాలను చూశారు. అందులో బోటింగ్ చేస్తూ మిక్కిలి సంతోషపడ్డారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య, ఉపాధ్యాయినులు బండారి స్రవంతి, గోపిశెట్టి సుప్రియ, బండారి సరిత, పిల్లల తల్లిదండ్రులు ధరణి మణికంఠ, పైడిపల్లి అనూష, అనవేన రమాదేవి, పిటిఎస్ పైడిపల్లి లింగయ్య, విజయలక్ష్మి, ధరణి రజని, కొత్తపల్లి విజయలక్ష్మి, పిల్లలు, పలువురు పాల్గొన్నారు.





### - పిల్లల అభ్యసనం వేగవంతమవుతుంది



విజ్ఞాన, విహారయాత్ర వల్ల పిల్లలకు నేర్చుకునే సామర్థ్యం పెరుగుతుంది. వారి అభ్యసనం వేగవంతమవుతుంది. పిల్లలు స్వయంగా చూసినవాటిని ఎక్కువకాలం గుర్తుంచుకునే అవకాశం ఉంది. అందువల్లనే పిల్లల్ని ప్రతిఏటా ప్రాముఖ్యత, చారిత్రక నేపథ్యం కలిగిన ప్రాంతాలకు తీసుకువెళు న్నాను. వారు ఆనందంగా నేర్చుకునే వాతావరణాన్ని కలిగిస్తున్నాను. పిల్లలు తరగతి గదిలోనే కాకుండా పరిసరాల నుంచి ప్రాముఖ్యత కలిగిన ప్రదేశాల నుంచి అనేక విషయాలు నేర్చుకుంటారు. దీనివల్ల పిల్లల్లో మానసిక వికాసం కలుగుతుంది. పిల్లల సర్వతోముఖాభివృద్దే లక్ష్యంగా పనిచేస్తున్నాను. **- ఈర్ల సమ్మయ్య, ప్రధానోపాధ్యాయుడు**

### వివిధ ప్రాంతాల సందర్శన బాగుంది



విజ్ఞాన, విహారయాత్రకు వెళ్లి వివిధ ప్రాంతాలను సందర్శించడం నాకు చాలా బాగా నచ్చింది. ఒక్క రోజులోనే అనేక విషయాలను తెలుసుకున్నా. టూర్ బాగుంది, జీవితంలో దీన్ని మర్చిపోలేను. మానేరు డ్యాంలో బోటింగ్ చేస్తున్నప్పుడు గాలిలో తేలిపోయినట్లు అనిపించింది. నీటిపై వెళ్తా ఉంటే చల్లని గాలి చక్కటి అనుభూతినే ఇచ్చింది. మా ప్రధానోపాధ్యా యులు సమ్మయ్య సార్ ఎంతో రిస్క్ తీసుకొని మాకు అనేక ప్రాంతాలను చూపించినందుకు వారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నా.

**- చీర రుతిక, 4వ తరగతి**

### లేడి పిల్లల పరుగులు నన్ను ఆకర్షించాయి



ఉజ్వల పార్కులో బొమ్మ ట్రైన్ లో ప్రయాణించడం నాకు చాలా సంతోషం వేసింది. అక్కడ పిల్లలు ఆడుకోవడానికి అనేక రకాల ఆట వస్తువులు ఉన్నాయి. వాటన్నిటితో ఆడుకున్నాను. భోజనాలు ముగించుకొని డీర్ పార్క్ వెళ్లి అక్కడ రకరకాల జంతువులు, పక్షులను చూశాను. అక్కడ నాకు అన్నీ కొత్తగా అనిపించాయి. లేడి పిల్లల గంతులు దుప్పిలు, మెకం, ఈము పక్షులు, కుందేళ్లు, చిలుకలు, నెమళ్లు వంటివి నన్ను బాగా ఆకర్షించాయి. వాటిని చూస్తూ ఉంటే ఇంకా చూడాలనిపించింది. ఈ యాత్ర వల్ల ఆనందం, సంతోషమే కాకుండా అనేక విషయాలను తెలుసుకున్నాను. ప్రత్యక్షంగా వాటిని చూశాను. **-పొన్నాల శ్రీనిధి, 5వ తరగతి**

### పార్కుల్లో ఆటలాడుకున్నాం



ఉజ్వల, డీర్ పార్కుల్లో అనేకమైన ఆటలాడుకున్నాం. స్నేహితులతో రోజంతా సంతోషంగా గడిపాను. చాలా కొత్త విషయాలను తెలుసుకున్నాను. అల్లంత దూరంలో లేళ్లు, దుప్పిలు, మెకం వంటి జంతువులు నీళ్లు తాగి పోతుండడం, అవి చెట్ల ఆకులు తింటుండడం, కాలువ నీటిలో తాబేళ్లు, బాతులు పరిగెడుతుండటాన్ని చూసి చాలా సంతోషించాను. ఈ విజ్ఞాన, విహారయాత్ర నన్ను ఎంతో ఆకర్షించింది. అంతులేని అనుభూతిని మిగిల్చింది. ఈ మధుర జ్ఞాపకాలను నేనెప్పటికీ మర్చిపోను.

**-మేడి అనిరుధ్, 3వ తరగతి**

# నా భూమిని ఆన్లైన్ చేసి పట్టాదార్ పాస్ బుక్కులు ఇప్పించాలి.

## - కలెక్టర్ కు ప్రజావాణిలో వినతి. - ప్రభుత్వ పథకాలు అందకుండా పోతున్నాయని కలెక్టర్ ముందు ఆవేదన.

## - వికలాంగుడైన కుమారుడుతో కలిసి ప్రజావాణికి ఎల్లవ్వ.

**సూర్య చిగురుమామిడి**

చిగురుమామిడి మండలం రామంచ గ్రామానికి చెందిన దర్శనం ఎల్లవ్వ తన వికలాంగుడైన కుమారుడితో కలిసి కరీంనగర్ లో సోమవారం జరిగిన ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా ను కలిసి విజ్ఞప్తి చేసినట్లు బాధిత కుటుంబ సభ్యులు తెలిపారు. పాత రెవెన్యూ రికార్డులో తమ భూమి సరిగా ఉన్నప్పటికీ ఆన్లైన్లో నమోదు కాకపోవడంతో నాన్న ఇబ్బందులు పడుతున్నానని ప్రభువు విచారణ చేసి తమకు న్యాయం చేయాలని బాధితుడు కోరుతూ ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ చిత్రమిశ్రా ను కలిసి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా బాధితులు మాట్లాడుతూ తన భర్త దర్శనం పెద్ద రాజయ్య గత పది



సంవత్సరాల క్రితం అనారోగ్యంతో మృతి చెందా రని,తన పేరు మీద ఉన్న సర్వే నెంబర్ 455లో ఉన్న ఎకరం 20గుంటల భూమిని ఇద్దరి కుమా రులు, కూతురు పేరు మీద విరసత్ చేయాలని అధికారులకు దరఖాస్తు చేసుకున్నామని చెప్పారు. ఎలాంటి వివాదం లేని తమ భూమిని పాత వన్ బి రికార్డులను పరిశీలించి తమకు ఆన్లైన్ చేయాలని అధికారులను చాలాసార్లు వేడు కున్నట్లు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లినట్లు చెప్పారు. తమ భూమి ఆన్లైన్లో లేకపోవడం, పట్టాదారు పాస్ బుక్కులు రాకపోవడంతో ప్రభుత్వ పథకాలు అందడం లేదని వారు దీనంగా చెప్పారు. వెంటనే అధికారులతో తగు విచారణ జరిపించి తమకు విరాసత చేసి ఆదుకోవాలని ఎల్లవ్వ, కుమారులు దర్శన స్వామి, దర్శనం శంకర్ లు కోరారు. అధికారులతో వెంటనే విచారణ చేయించి సమస్యను పరిష్కరిస్తానని చెప్పిన జిల్లా కలెక్టర్ కు భాదిత కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.



# 'బోనాల' సహకారంతో పాఠశాల విద్యార్థులకు బహుమతులు అందజేత

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగుండం కార్పొరేషన్ పరిధిలోని వెంకట్రావు పల్లె, కే.కే.నగర్, జడ్పీ.హెచ్.ఎస్ స్కూల్ లో వార్షికోత్సవం సందర్భంగా జరిగిన ఆటల పోటీల్లో పాల్గొని గెలుపొందిన విద్యార్థిని, విద్యార్థులకు సుందరం ఫౌండేషన్ ఫౌండర్ బోనాల వెంకటస్వామి సహకారం అందించారు., ఫౌండేషన్ సెక్రటరీ చిప్పకుర్తి అరవింద్, కుక్క హరిప్రసాద్ చేతుల మీదుగా దాదాపు రూ.6,000 బహుమతులు సోమవారం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు అనుపపురం.కొమురయ్య, వార్డు కౌన్సిలర్ బుర్ర శశికళ-ముత్యాలు గౌడ్, స్కూల్ చైర్మన్ మున్ని, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు. అలాగే సహాయ సహకారాలు అందించిన సుందరం ఫౌండేషన్ ఫౌండర్ బోనాల వెంకటస్వామికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ, ఫౌండేషన్ సభ్యులను శాలువాలతో ఘనంగా సత్కరించారు.

# 19వ డివిజన్ గవర్నమెంట్ హాస్పిటల్‌లో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం.

**సూర్య యైటింక్లయిన్ కాలనీ**



సోమవారం 8వ కాలనీ ప్రజాపాలనలో భాగంగా 19వ డివిజన్ గవర్నమెంట్ హాస్పిటల్‌లో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ రాజమొగిలి , 17వ డివిజన్ కార్పొరేటర్ అనుము స్వరూప రాములు , 19వ డివిజన్ కార్పొరేటర్ మరెల్లి సుశీల రాజిరెడ్డి , 20వ డివిజన్ కార్పొరేటర్ తల్ల రాజయ్య పాల్గొని కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా పరిసరాలను పరిశు భ్రంగా ఉంచుకోవాలని, చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా మున్సిపల్ వాహనాల్లో వేయాలని ప్రజలకు సూచించారు. అలాగే హాస్పిటల్‌లో ఏర్పాటు చేసిన అన్ని సదుపాయాలను ప్రజలు వినియోగించుకోవాలని, ఎలాంటి మౌలిక సదుపాయాల లోపాలు ఉన్నా తమ దృష్టికి తీసుకువస్తే వాటిని ఉన్నత అధికారులకు తెలియజేసి పరిష్కరించేలా కృషి చేస్తామని కార్పొరేటర్ మరెల్లి సుశీల రాజిరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో ప్రజలు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు. అనంతరం హాస్పిటల్‌లో ఏర్పాటు చేసిన ఓపీ రూమ్స్ ల్యాబ్‌లను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. కార్యక్రమానికి ముందు కార్పొరేటర్లకు ఘనంగా సన్మానం నిర్వహించారు. ఈ సన్మాన కార్యక్రమంలో డా. దేవీనా ఎమ్.ఓ, వెంకటమ్మ ఫార్మా సూపర్వైజర్, కె. సునీత కుమారి హెచ్‌వీ, బి. స్వర్ణ హెచ్‌వీ,ఎస్. స్రేజా హెచ్‌వీ, జి. మహేశ్వరి హెచ్‌వీ, జి. అమూల్య హెచ్‌వీ, చి. నాగేశ్వరి, వి. మంజుల, ఓ. స్వరూప, కె. నాగమణి, కె. సుజాత, బి. సుభద్ర తదితరులు పాల్గొన్నారు.

# రైస్ మిల్లుల వ్యవస్థను కాపాడండి.

## - జిల్లా అధ్యక్షుడు చేపూరి నాగరాజు

**సూర్య సిరిసిల్ల టౌన్**

తెలంగాణ రాష్ట్రంలో రైతులకు ప్రభుత్వానికి వారధిగా ఉండే రైస్ మిల్లుల వ్యవస్థను కాపాడాలంటూ రాజన్న సిరిసిల్ల జిల్లా పారా బాయిల్డ్ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. రాజన్న సిరిసిల్ల జిల్లా పారా బాయిల్డ్ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు చేపూరి నాగరాజు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రైస్ మిల్లర్ల పరిస్థితి దుర్గంగా ఉన్నదని ఇప్పటికే మూడో వంతు రైస్ మిల్లుర్లు డిఫాల్ట్ గా ఉన్నాయన్నారు. తెచ్చిన అప్పులకు మిత్తిలు కట్టలేక కరీంనగర్ జిల్లాలో తణుకు స్వప్న ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న రని తెలిపారు. డిఫాల్ట్ మిల్లర్లకు విధించిన 25% పెనాల్టీని 12% వడ్డీని మాఫీ చేసి నాలుగు వాయిదాలలో బియ్యం పెట్టి సివిల్ సప్లై బాకీ తీర్చుటకు అనుమతించాలని కోరారు. మిల్లర్లకు ప్రభుత్వం నుండి రావాల్సిన బకాయిలు ఇప్పించాలని డిఫాల్ట్ రైస్ మిల్లర్లు ఆత్మహత్యలను ఆపాలని వారి డిమాండ్ చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో గరిపెల్లి ప్రభాకర్,చీటీ నారాయణ రావు,బుస శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

**సూర్య, కోరుట్ల**

మండల కేంద్రంలోని మహిళా సమాఖ్య కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కోరుట్ల పట్టణ ప్రథమ పౌరులు తిరుమల వసంత గంగాధర్, మరియు కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు తిరుమల గంగాధర్ హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర కీలకమని కొనియాడారు. అనంతరం 17వ వార్డు కౌన్సిలర్ నాగరాణి ప్రసంగిస్తూ మహిళా సాధికారత గురించి వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా విచ్చేసిన ప్రభుత్వ ఉపాధ్యాయురాలు, కవి మరియు రచయిత్రి కటకం కవిత మహిళల హక్కులు, బాధ్యతలు




మరియు సమాజంలో మహిళలు ఎదుర్కొంటున్న సవాళ్లపై అవగాహన కల్పించారు. మహిళలు ధైర్యంగా ముందడుగు వేయాలని ఆమె ఉద్బోధించారు.ఈ కార్యక్రమానికి ఎన్యం రాధ అధ్యక్షత వహించగా, చెన్నె మమత కార్యక్రమ నిర్వహణ బాధ్యతలు చేపట్టారు. అతిథులుగా నాగరాజు దివ్య, శ్రీమతి సువారి గంగమ్మ (అంగన్వాడీ టీచర్) తదితరులు పాల్గొన్నారు. చివరగా కాంగ్రెస్ పార్టీ కోరుట్ల మహిళా అధ్యక్షురాలు మచ్చ కవిత ప్రసంగించి అందరికీ ధన్యవాదాలు తెలిపారు. కోర్టు RP లు కనుకల మానస, కొంకటి గీత, గుండేటి లహరి, గంగాదేవి వనిత లు పాల్గొన్నారు.?అలాగే చెన్న కమల, సుతారి స్వప్న, రాచకొండ సాయిమ్మ ఇంకా మహిళా సమాఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.వివిధ రంగాలలో పనిచేస్తున్నటు వంటి 18 మంది మహిళలను శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సీపీఐ పట్టణ కార్యదర్శి ముక్కొ ,జిల్లా కార్యదర్శి చెన్న విశ్వనాథం, జోడి కార్మిక సంఘం జిల్లా నాయకులు సుతారి రాములు, మొహన్ తదితరులు పాల్గొన్నారు.

# హుజూరాబాద్ ఇన్చార్జి ఏఎల్ఓగా చక్రధర్ రెడ్డి

**సూర్య, హుజూరాబాద్**



హుజూరాబాద్ ఇంచార్జీ సహాయ కార్మిక శాఖ అధి కారి (ఏఎల్వో) గా చక్రధర్ రెడ్డి సోమవారం కార్మిక శాఖ కార్యాలయంలో పదవి బాధ్యతలు స్వీకరించారు. ఇంతకాలం హుజురాబాద్ ఏఎల్వో గా ఉన్న డి. చందన విధుల పట్ల నిర్లక్ష్యం, అవినీతి, ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో కార్మిక శాఖ ఉన్నతాధి కారులు విచారణ జరిపి ఆమెను సస్పెండ్ చేశారు. దాంతో కరీంనగర్ కార్మిక శాఖ అధికారిగా పని చేస్తున్న చక్రధర్ రెడ్డిని హుజు రాబాద్ ఇంచార్జి ఏఎల్వో గా నియమిస్తూ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేయడంతో, ఆయన పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కార్మికులు తమ సమస్యల కోసం కార్యాలయంలో తనను సంప్రదించాలని, ఇక ముందు క్లెయిమ్ ల విషయంలో ఎవరు ఇబ్బంది పడాల్సిన అవసరం లేదని, పెండింగ్ లేకుండా చూడడం జరుగుతుందని అన్నారు.

## ఈ నెల 15న కాన్షీరామ్ జయంతిని విజయవంతం చేద్దాం

**సూర్య, సిరిసిల్ల టౌన్**




మార్చి 15న సిరిసిల్ల అంబేద్కర్ విగ్రహం వద్ద మాన్యవర్ కాన్షీరామ్ జయంతి బహిరంగ సభ అనుమతి ఇచ్చిన డీఎస్పీకి బీఎస్పీ కృతజ్ఞతలు బహుజన ఆశాజ్యోతి,బహుజన్ సమాజ్ పార్టీ వ్యవస్థాపకులు మాన్యవర్ శ్రీ కాన్షీరామ్ జయంతిని పురస్కరించుకుని ఈ నెల 15వ తేదీన సిరిసిల్లలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిర్వహించనున్న భారీ బహిరంగ సభకు అనుమతి మంజూరు చేసిన సిరిసిల్ల డీఎస్పీకి బీఎస్పీ పక్షాన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని జిల్లా అధ్యక్షులు కొమ్మాట అశోక్ తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు బహుజన రాజ్యాధికారమే లక్ష్యంగా కాన్షీరామ్ చేసిన పోరాటాన్ని,ఆశయాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు.ఈ బహిరంగ సభను విజయవంతం చేయడానికి రాజన్న సిరిసిల్ల జిల్లా నలుమూలల నుండి బహుజన బిడ్డలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు,అభిమానులు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపు ఇచ్చారు.ఈ కార్యక్రమం లో జోనల్ కో-ఆర్డినేటర్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏనుగుందుల వెంకన్న,పార్టీ నాయకులు లింగంపల్లి మహేష్,ఎడ్ల అరుణ్,కొమ్మెట వేణు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్ వాడీ సేవలు సద్వినియోగం చేసుకోవాలి

**- కౌన్సిలర్ రామతీర్థపు మాధవి**

**- చిన్నారులకు అన్నప్రాశన, గర్భిణులకు శ్రీమంతం**

**సూర్య, వేములవాడ**



వేములవాడ పట్టణంలోని 9 వార్డులోని అంగన్వాడీ కేంద్రంలో సోమవారం చిన్నారులకు అన్నప్రాశన, గర్భిణీలకు శ్రీమంతం కార్యక్రమాలను బీఆర్ఎస్ నాయకురాలు, కౌన్సిలర్ రామతీర్థపు మాధవి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మాతా శిశువుల సంక్షేమం విషయంలో ప్రస్తుత ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శిస్తోందని ఆరోపించారు. గత బీఆర్ ఎస్ ప్రభుత్వ హయాంలో మాతాశిశు ఆరోగ్యం కోసం ప్రతిష్టాత్మక కార్యక్ర మాలు ఉండేవని, ఆడబిడ్డ పుడితే 13 వేలు, మగబిడ్డ పుడితే 12 వేల రూపాయల ఆర్థిక సాయం నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో జమ అయ్యే దని ఆమె గుర్తు చేశారు. కానీ నేడు ఆ ఆర్థిక భరోసా ఎక్కడా కనిపించడం లేదని, బాలింతలకు ఎంతో ఉపయోగకరంగా ఉన్న 'కేసీఆర్ కిట్లు' ప్రస్తుత ప్రభుత్వంలో అందకపోవడం దురదృష్టకరమని పేర్కొన్నారు. అంగన్వాడీ సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరుతూనే, ప్రభుత్వం ఇప్పటికైనా మాతాశిశు సంక్షేమంపై దృష్టి సారించాలని, గతంలోని సంక్షేమ పథకాలను పునరుద్ధరించాలని ఆమె డిమాండ్ చేశారు. అనంతరం గర్భిణీ లకు పండ్లు, పూలు, పౌష్టికాహార కిట్లను పంపిణీ చేశారు. కార్యక్రమములో అంగన్వాడీ టీచర్ కే లత, ఏఎన్ఎం సృజన, ఆశ వర్కర్ లత పాల్గొన్నారు.

## జేఎన్టీయూహెచ్ ఏఐ పై వర్క్ షాప్

**-ప్రిన్సిపాల్ డా. విష్ణువర్ధన్**

**సూర్య, సెంటినరీ కాలనీ**



జేఎన్టీయూహెచ్ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ మంథని లోని కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించ నున్న జనరేటివ్ ఏఐ డాటా సైన్స్ వర్క్ షాప్ కు సంబంధించిన బ్రోచర్‌ను కళాశాల ప్రిన్సిపాల్ డా. బులుసు విష్ణు వర్ధన్ సోమవారం కళాశాలలో విడుదల చేశారు. ఈ వర్క్‌షాప్‌ను మార్చి 10,11, 12 తేదీలలో జేఎన్టీ యూ మంథని లో నిర్వహించనున్నారు.ఈ సందర్భంగా వర్క్‌షాప్ కన్వీనర్ డా. పి. తిరుపతి మాట్లాడుతూ, విద్యార్థులకు కృత్రిమ మేధస్సు, జనరేటివ్ ఏఐ, డేటా సైన్స్ వంటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాలపై అవగాహన కల్పిం చడమే ఈ వర్క్‌షాప్ లక్ష్యమని తెలిపారు.ఈ కార్యక్రమంలో సీఎస్ఈ విభాగానికి చెందిన విద్యార్థులు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు పాల్గొన్నారు.

## సివిల్స్ ర్యాంకర్ తల్లిదండ్రులను సన్మానించిన సంఘం నేతలు

**సూర్య, సెంటినరీ కాలనీ**



సెంటినరీ కాలనీకి చెందిన పద్మశాలి సంఘం నేతలు సోమవారం సివిల్స్ లో 55వ ర్యాంకు సాధించిన గూడెల్లి సృజన తల్లిదండ్రులను సన్మానించారు. సృజన తల్లిదండ్రులు గుడెల్లి రాజేశం-రాణిలను శాలువాలతో సత్కరించి అభినందన తెలిపారు. ఈ కార్యక్రమంలో నేతలు ఎలిగేటి ఆనందం, సుంకే ప్రవీణ్, ముషం అశోక్, కొలిపాక సత్తయ్య, సతీష్, దొంతుల రవి, అల్లి వెంకటేశం పాల్గొన్నారు.

## 10వ తరగతి విద్యార్థులకు మోటివేషనల్ తరగతులు

**- ఎక్సామ్ ప్యాడ్స్ పంపిణీ**

**సూర్య, జగిత్యాల**



"శ్రీ సత్యసాయి సేవా సమితి "ఆధ్వర్యంలో జగిత్యాల మండలం తాటిపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్ లో 10వ తరగతి విద్యార్థులకు మోటివేషనల్ తరగతులను నిర్వహించారు. ఇందులో భాగంగా గోల్ సెట్టింగ్ ఐడియాస్, సక్సెస్ మంత్ర,సెల్ఫ్ కాన్ఫిడెన్స్, ఎక్సా మ్ ప్రిపేరషన్, మోరల్ వాల్యూస్, తదితర అంశాలను చక్కని ఉదాహార ణలతో కన్వీనర్, సీనియర్ కన్వీనర్ వివరించడం జరిగింది. తదనంతరం సత్య సాయి స్వామి వారి కానుక గా విద్యార్థులందరికి ఎక్సామ్ పాడ్స్, పెన్స్, బిస్కట్ పాకెట్స్ అందచేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో సత్యసాయి సంస్థ తరపున కన్వీనర్ బట్టు రాజేందర్ , చిటుమల్ల లక్ష్మీనారా యణ , వంగల లక్ష్మీనారాయణ , గూడూరు మురళీధర్ రావు, పాఠశాల తరపున ఉపాధ్యాయులు లతీఫ్ , కూరగాయల చంద్రశేఖర్ , గంగారాం , సవిత , సునీత , దేవి , శ్రీకాంత్ పాల్గొన్నారు.

## నూకపల్లి ఉన్నత పాఠశాలలో మహిళ దినోత్సవ వేడుకలు

**సూర్య, మల్యాల**




మల్యాల మండ లం నూకపల్లి ఉన్నత పాఠశా లలో మహిళా దినోత్సవ వేడుక లు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా మాల్యా ల మండల విద్యాధికారి జయ సింహారావు పాల్గొన్నారు ఈ సందర్భంగా జయసింహారావు మాట్లాడుతూ మహిళలు అనేక రంగా ల్లో రాణిస్తున్నారు సమాజంలో రోజురోజుకు పెరిగి పోతున్న పోకడల తో ఆదిలోనే తల్లిగా, చెల్లిగా, అక్కగా, గృహిణిగా, ఉపా ధ్యాయురాలుగా చిన్నప్ప టినుండే విద్యార్థులలో నైతిక విలువలను సాంప్రదా యాలను సాం స్కృతిని నేర్పించి భావి భారత పౌరులుగా తీర్చిదిద్దాలని ఉపాధ్యా యులను కోరనైనది, విద్యార్థినులలో ఆత్మ స్థైర్యాన్ని నింపి సమాజాన్ని శాసించే స్థాయిలో ఆడపిల్లలను తయారు చేయాలని కోరినారు, సమాజంలో మహిళల అన్నీ రంగాలలో రాణిస్తున్నారు అని,వారి సేవలను కొనియాడారు. అనంతరం పాఠశాలలు పనిచేస్తున్న మహిళ ఉపాధ్యాయులు లకు శాలువాలతో సన్మానించి మెమోటోలు అందజేశారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి ఉచిత గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలు

**- డాక్టర్ రవీందర్ రెడ్డి**

**సూర్య, హుజూరాబాద్**



పశు వైద్య, పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో మండలంలోని అన్ని గ్రామాలలో ఈనెల 10 నుండి ఏప్రిల్ 9 వరకు నిర్వహిస్తున్నట్లు సింగాపూర్ గ్రామ పశు వైద్యాధికారి డాక్టర్ రవీందర్ రెడ్డి అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ పాడి పశువులకు 8వ విడత ఉచిత గాలి కుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం నిర్వహించబడుతుందని, కావున రైతులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## సింగరేణి ఉద్యోగి కూతురు సివిల్స్ లో ర్యాంక్ సాధించడం అభినందనీయం

**-జీఎంలు సుంకర,కొలిపాక**

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఇటీవల ప్రకటించిన యూపీఎస్సీ పరీక్ష ఫలితాలలో అఖిలభారత స్థాయిలో 55వ ర్యాంకును సాధించిన గూడెల్లి సృజన కు రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు లు అభినందనలు తెలియజేశారు. సోమవారం జీఎం కార్యాలయం నందు జరిగిన కార్యక్రమంలో ఆమె తల్లిదండ్రులు గూడెల్లి రాజేశం-రాణి లను జీఎంలు శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛా నీ అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన సింగరేణి ఉద్యోగి కూతురు సివిల్స్ లో ర్యాంక్ సాధించడం చాల సంతోషంగా ఉందని, భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదిగి దేశ సేవ చేయాలని ఆకాంక్షించారు.అలాగే నేటి యువత ఇలాంటి వారిని ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు.తదుపరి సృజన తల్లిదండ్రులకు కార్పోరేట్ జనరల్ మేనేజర్ (పర్సనల్, ఐఆర్ అండ్ పియం) కవిత నాయుడు వారికి ఫోన్ చేసి అభినందలు తెలిపారు.కార్యక్రమంలో ఎస్వోటుజిఎంలు మొలంగూరి.రామ్మోహన్, బండి సత్య నారాయణ, విభాగాధిపతులు బి.టి.మురళీ కృష్ణ, బి.వి.సత్య నారాయణ, బేలుగు. సుదర్శనం, సి.జె.సురేఖ, కనవేనా ఐలయ్య తో పాటు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అపరభద్రాద్రిలో అధికారుల తీరుపై
# విచారణ జరిపి చర్యలు తీసుకోవాలి

- చైర్మన్ పాలక మండలిని సంప్రదించకుండానే ఏకపక్ష నిర్ణయాలు
- పెళ్లి చేసుకునే వారి నుండి రసీదు లేకుండా ఇష్టానుసారంగా వసూళ్లు
- గత 10 సం.ల నుండి ఎలాంటి ట్రాన్స్ఫర్లు లేకుండా పై అధికారులతో కుమ్మక్కు
- ఇదే విషయమై ప్రజావాణిలో & ఏ.సి, డీ.సి కి ఫిర్యాదు
- ఆలయానికి పర్మనెంట్ ఈ.ఓను నియమించాలి - దేవస్థాన చైర్మన్ ఇంగిలే రామారావు

**సూర్య, ఇల్లందకుంట**
అపర భద్రాద్రిగా పేరుగాంచిన ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో అధికారుల తీరుపై విచారణ జరిపి చర్యలు చేపట్టాలని ఆలయ చైర్మన్ పాలకవర్గం సోమవారం ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. ఇదే విషయమై దేవాదాయ ధర్మాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ సుప్రియకి, వరంగల్ దేవాదాయ ధర్మాదాయ డిప్యూటీ కమిషనర్ సునీతకి కూడా ఫిర్యాదు చేశారు. ప్రస్తుత కార్యనిర్వహణ అధికారి దేవస్థాన చైర్మన్, పాలకవర్గాన్ని సంప్రదించకుండానే ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటూ ఆలయ అభివృద్ధికి గండి కొడుతున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. అంతే కాకుండా తహసిల్దార్ కార్యాలయం నుండి ప్రతి నెల వచ్చే కిరాయి రూ.11,649 వివరాలను తెలపడం లేదని, అలాగే పోలీస్ స్టేషన్ నుండి వచ్చే కిరాయి వివరాలను కూడా వెల్లడించడం లేదని, టెంపుల్ కు సంబంధించిన స్థలాలు స్వీట్ షాపులు, గాజుల షాపులు, బొమ్మల షాపులను వేరే వాళ్లకు లీజుకి ఇచ్చుకుంటూ ఆలయానికి గండి కొడుతున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. లడ్డు పులిహోర టెండర్లను గతంలో ఇచ్చిన వ్యక్తికే మళ్లీ టెండర్ లేకుండానే ఇవ్వడం వల్ల లడ్డు పులిహోరలో నాణ్యత కరువైందని ఫిర్యాదులో పేర్కొన్నారు. దేవస్థానంలో పెళ్లి చేసుకునే వారి వద్ద నుండి ఇష్టానుసారంగా రసీదు లేకుండా డబ్బులు వసూలు చేస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. దేవస్థానంలో ఉన్న అధికారులు గత పది సంవత్సరాలుగా ట్రాన్స్ఫర్లు లేకుండా వారి ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని, వీరు వీరి పై అధికారులకు ముడుపులు చెల్లించడం వల్లనే వీరిని ట్రాన్స్ఫర్ చేయకుండా ఒకే చోట ఉంచడం జరుగుతుందని గ్రామ ప్రజలు భక్తులు చర్చించుకుంటున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. షాపింగ్ కాంప్లెక్స్ పూర్తికాక స్లాబ్ పైన నీరు నిలిచిపోయి కూలిపోయే ప్రమాదంలో ఉన్నా కూడా ఈవో నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారని, దేవస్థాన ఫండ్ నుండి దాదాపు పది లక్షల రూపాయలను వర్క్ చేసుకోవడానికి ఏ.ఈ, డీఈలు ఎస్టిమేషన్ వేసి ఇచ్చినా కూడా ఈ.వోపై అధికారులకు వర్కు పర్మిషన్ ఇవ్వకుండా మభ్యపెడుతున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. 2024-2025 సంవత్సరాల బ్రహ్మోత్సవాల హుండీ వివరాలను తెలియపరచడం లేదని, ఈ సంవత్సరానికి సంబంధించిన బ్రహ్మోత్సవాలు జాతర పనులను కూడా ఆలయ చైర్మన్ పాలక వర్గాన్ని సంప్రదించకుండానే చేపిస్తూ ఏకపక్ష నిర్ణయాలతో ఆలయ అభివృద్ధికి గండి కొడుతున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. గ్రామ ప్రజలు భక్తులు ఎన్నిసార్లు వచ్చి చెప్పినా కూడా వారిని పట్టించుకోవడంలేదని, భక్తుల మనోభావాలు దెబ్బతినకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని, అలాగే ఈ ఆలయానికి శాశ్వత ఈ.ఓ ను నియమించాలని ఫిర్యాదులో పేర్కొన్నారు.





# రోడ్డు ఆక్రమణలపై హెచ్చరికలు ఆశ్చర్యకరం
## - మాజీ కార్పొరేటర్ ఎ.వి. రమణ

**సూర్య, కరీంనగర్**
కరీంనగర్ నగరంలోని భగత్‌నగర్ మరియు రామచంద్రాపూర్ ప్రాంతాల్లో జరుగుతున్న రోడ్డు ఆక్రమణల అంశాన్ని ఇటీవల జిల్లా కలెక్టర్ దృష్టికి వినతిపత్రం ద్వారా తీసుకువెళ్లిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో మాజీ మేయర్, ప్రస్తుత డిప్యూటీ మేయర్ సునీల్ రావు పత్రికల ద్వారా చేసిన హెచ్చరికలపై మాజీ కార్పొరేటర్, అడ్వకేట్ ఎ.వి. రమణ అభ్యంతరం వ్యక్తం చేశారు.భగత్‌నగర్‌లోని పూర్వ కార్పొరేటర్ కార్యాలయ నిర్మాణంపై ప్రశ్నలు లేవనెత్తింది ఒక వ్యక్తి కాదని, ప్రజా బాధ్యతతోనే తాను జిల్లా కలెక్టర్ దృష్టికి ఈ విషయాన్ని తీసుకువెళ్లినట్లు ఎ.వి. రమణ పేర్కొన్నారు.డిప్యూటీ మేయర్ తన ప్రకటనలో ఉపయోగించిన "మేము" అనే పదం ఎవరిని సూచిస్తోందని ఆయన ప్రశ్నించారు. "మీలా ఎంత మంది ఉన్నారు? లేక అది ఆధిపత్య ధోరణి, అహంకారానికి ప్రతిబింబమా?" అనే అనుమానాలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయని అన్నారు.రిజిస్ట్రేషన్ అయిన ప్రతి డాక్యుమెంట్ చట్టబద్ధమైనదే అని చెప్పలేమని, నిజంగా స్థలం కొనుగోలు చేసి నిర్మాణం చేపడితే మునిసిపల్ అనుమతులు తీసుకుని సెట్‌బ్యాక్ నిబంధనలు పాటించాల్సిన బాధ్యత ఉందని ఎ.వి. రమణ పేర్కొన్నారు. 15 అడుగుల రోడ్డు వదిలి అమ్మినట్లు చెబుతున్నప్పుడు కూడా సెట్‌బ్యాక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాల్సి ఉంటుందని అన్నారు.ఒక సీనియర్ ప్రజా ప్రతినిధి స్వయంగా నిబంధనలు ఉల్లంఘిస్తే సాధారణ ప్రజల పరిస్థితి ఏమిటి అనే ప్రశ్న తలెత్తుతుందని ఆయన వ్యాఖ్యానించారు. మునిసిపల్ అధికారులు సెట్‌బ్యాక్, అనుమతుల పేరుతో సాధారణ ప్రజలను వేధించడం, నిర్మాణాలు కూల్చడం జరుగుతుండగా నిబంధనలు అందరికీ సమానంగా అమలు కావాలని డిమాండ్ చేశారు.పత్రికల ద్వారా భయపెట్టే ప్రయత్నాలు చేసినా తాను భయపడబోనని స్పష్టం చేసిన ఎ.వి. రమణ, సరైన ఆధారాలు ఉంటే అధికారుల ముందు ఉంచి నిజాయితీని నిరూపించుకోవాలని సునీల్ రావుకు సూచించారు. ఈ విషయంపై అధికారులు స్పందించకపోతే ఆ బాధ్యత కూడా సంబంధిత అధికారులపైనే ఉంటుందని ఆయన తెలిపారు.

# ఇళ్ల పట్టాల పంపిణీపై ఆరోపణలు
## - కొలనూర్ గ్రామస్థులు కలెక్టర్‌కు ఫిర్యాదు

**సూర్య, కోనరావుపేట**
రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలంలోని కోలనూర్ గ్రామంలో ఇళ్ల పట్టాల పంపిణీలో అక్రమాలు జరిగాయని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఈ మేరకు సోమవారం జిల్లా కలెక్టర్‌కు గ్రామస్తులు వినతిపత్రం సమర్పించి విచారణ జరిపి న్యాయం చేయాలని కోరారు. గ్రామస్థుల తెలిపిన వివరాల ప్రకారం సుమారు 25 సంవత్సరాల క్రితం అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ కాలనీలో పేద కుటుంబాలకు ఒక్కొక్కరికి 150 చదరపు గజాల చొప్పున ఇళ్ల పట్టాలను కేటాయించింది. అయితే గ్రామంలోని అర్హులైన నిరుపేదలకు పట్టాలు అందకుండా



ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన వారికి కేటాయించారని పేర్కొన్నారు.అదే విధంగా ప్రభుత్వం ఇచ్చిన స్థలాల్లో ఇళ్లు నిర్మించిన కొందరు వాటిని ఇతరులకు విక్రయిస్తున్నారని, కేటాయించిన 150 చదరపు గజాలకు అదనంగా సుమారు మూడు గుంటల భూమిని అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించుకుని కబ్జా చేస్తున్నారని గ్రామస్తులు ఫిర్యాదులో వివరించారు.ఈ వ్యవహారంపై అధికారులు సమగ్ర విచారణ జరిపి అక్రమ రిజిస్ట్రేషన్లను రద్దు చేయాలని, అర్హులైన నిరు పేదలకు ఇళ్ల పట్టాలు అందేలా చర్యలు తీసుకోవాలని వీరబోయిన తిరుపతి, తుడి దేవేందర్ రావు, తాళ్లపెల్లి శేఖర్, సుద్దాల చంద్రయ్య, వీరబోయిన దేవేందర్, వెన్నమనేని సాయి, పెద్ది పరుశరాములు కోరుతున్నారు.

# సమస్య నీది... పరిష్కారం మాది...
- తిమ్మాపూర్ మండలంలో ప్రజావాణి

**సూర్య, తిమ్మాపూర్**



ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం జిల్లా కేంద్రాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా, నేరుగా మండల స్థాయిలోనే అధికారులను కలిసేలా ప్రభుత్వం వినూత్న చర్యలు చేపట్టింది. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సోమవారం తిమ్మాపూర్ మండల తహసీల్దార్ కార్యాలయంలో వివిధ శాఖల సమన్వయంతో 'ప్రజావాణి' కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ కర్ర శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రజల సమయం, దూర భారం తగ్గించడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ప్రజావాణిలో స్వీకరించిన ప్రతి దరఖాస్తును ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నామని, సంబంధిత అధికారులతో మాట్లాడి కేవలం వారం రోజుల్లోనే పరిష్కారం చూపేలా చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు.ముఖ్యంగా ధరణి సమస్యలు, రెవెన్యూ వివాదాలు, పింఛన్లు, రేషన్ కార్డులు మరియు స్థానిక ప్రజా సమస్యలపై వచ్చిన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించనున్నట్లు తెలిపారు.ప్రజలు జిల్లా కార్యాలయాల వరకు వెళ్లి ఇబ్బంది పడకుండా, తమ విన్నపాలను నేరుగా మండల స్థాయి అధికారుల దృష్టికి తీసుకురావాలని ఆయన కోరారు. ఏ ఒక్క అర్జీ కూడా పెండింగ్‌లో లేకుండా సత్వర పరిష్కారం చూపుతామని తహసీల్దార్ భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాజీవ్ మల్హోత్రా, మండల వ్యవసాయ అధికారి సురేందర్, ఎంఈఓ శ్రీనివాసరెడ్డి, హెడ్ కానిస్టేబుల్ ఎల్లయ్య గౌడ్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ పరిరక్షణకై యువత నడుం బిగించాలి
- నాగుల సత్యనారాయణ గౌడ్

**సూర్య, సిరిసిల్ల టౌన్**
నేటి యువత దేశ నిర్మాణంలో భాగస్వాములై రాజ్యాంగ పరిరక్షణ కోసం నడుం బిగించాలని జిల్లా గ్రంథాలయ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్ అన్నారు.కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో జరుగుతున్న వికసిత భారత్ కార్యక్రమాన్ని సోమవారం సిరిసిల్లలో ప్రారంభించారు.సిరిసిల్ల వికాస్ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో వికసిత్ భారత్ యూత్ పార్లమెంటరీ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా వివిధ కళాశాల నుండి హాజరైన విద్యార్థులు దేశ నిర్మాణంలో యువత పాత్రపై ఉపన్యాసాలు ఇచ్చారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా గ్రంథాలయ చైర్మన్ నాలుగు సత్యనారాయణ గౌడ్ హాజరై మాట్లాడుతూ భవిష్యత్ భారత దేశ నిర్మాతలు యువత పైన ఉన్నదని,యువత ఆలోచన విధానం దానికి అనుగుణంగానే కేంద్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాన్ని అమలు చేస్తూ ముందుకు సాగుతుందని అన్నారు.వికసిత్త భారత్ యూత్ పార్లమెంటరీ ప్రోగ్రాంలో సిరిసిల్ల జిల్లా నుండి అత్యధిక మంది విద్యార్థులు ఎంపిక జిల్లా ఖ్యాతిని పెంపొందింపజేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ ఇ.మనోహర్,కరీంనగర్ డిస్ట్రిక్ట్ యూత్ ఆఫీసర్ రాంబాబు,జూలీ మెంబర్స్ విజయ్ కుమార్,ఎలిజబెత్ రాణి,శకుంతల దేవి, మార్కెట్ కమిటీ చైర్మన్ వెలుముల స్వరూప రెడ్డి,వికాస్ డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపల్ గుగ్గిళ్ల జగన్ గౌడ్ పాల్గొన్నారు.

# రుద్రంగి పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన డీఎస్పీ

**సూర్య, రుద్రంగి**
ప్రజలకు అందుబాటులో ఉంటూ సత్వర న్యాయం జరిగేలా చూడాలని వేములవాడ డీఎస్పీ శ్రీనివాసులు రుద్రంగి పోలీసులకు సూచించారు. సోమవారం రుద్రంగి మండల కేంద్రంలోని పోలీస్ స్టేషను వేములవాడ డీఎస్పీ శ్రీనివాసులు సందర్శించారు. అనంతరం పోలీస్ స్టేషన్ సిబ్బంది పని తీరు, స్టేషన్లో నమోదు అవుతున్న కేసుల వివరాలు, పెండింగ్ కేసుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విజిబుల్ పోలీసింగ్లో భాగంగా విలేజ్ పోలీస్ అధికారులు తరుచు గ్రామాలు పర్యటిస్తూ ప్రజలతో మమేకం అవుతూ ప్రజలకు సైబర్ నేరాలు, ట్రాఫిక్ నియమాలు, బెట్టింగ్ యాప్స్ వంటి అంశాలపై అవగాహన కల్పించాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతీ రోజు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఐ వెంకటేశ్వర్లు, ఎస్ఐ మోతిరాం, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# ఘనంగా మల్లికార్జున స్వామి జాతర

**- సల్లంగా సూడో మల్లన్న స్వామి అంటూ భక్తుల ప్రత్యేక పూజలు**

**- ఆలయ అభివృద్ధికి కృషి చేస్తామన్న మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి**

**సూర్య చిగురుమామిడి**

మండలంలోని కొండాపూర్ గ్రామంలో సోమవారం మల్లికార్జున స్వామి జాతరను ఆలయ కమిటీ చైర్మన్ చీకుట్ల రాజు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిర్వహించారు.మొక్కిన మొక్కులు వెంటనే తీర్చే స్వామివారిగా పేరుగాంచిన కొండాపూర్ మల్లికార్జున స్వామి ఆలయంలో చుట్టుపక్కల గ్రామాల నుండి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి సల్లంగా సూడో మల్లన్న స్వామి అంటూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. మల్లన్న స్వామి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని వర్షాలు సమృద్ధి కురిసి పంటలు బాగా పండాలని కొబ్బరికాయలు కొట్టి మొక్కులు చెల్లించుకున్నారు.మహిళలు ఆలయం వద్ద స్వామివారికి నైవేద్యం వండి కోరికలు నెరవేర్చాలంటూ



మొక్కులు చెల్లించారు.హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు మార్క రాజ్ కుమార్ గౌడ్,ఉపసర్పంచ్ బింగి రాజేంద్ర ప్రసాద్,జొన్నగడ్డల మహేందర్,సబ్బాని రమేష్, రమేష్‌లు సుందరగిరి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు ఎనగందల లక్ష్మణ్,యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు గట్టు ప్రశాంత్‌లు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామంలో నుండి ఆలయం వద్దకు సిసి రోడ్డు, ఆలయ ఆవరణలో సిసి నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయాలని వారు చైర్మన్ తిరుపతి రెడ్డిని కోరారు. ప్రతి సంవత్సరం మల్లికార్జున స్వామి జాతరకు సహకరిస్తున్న భక్తులకు యాదవులు వారు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ చీకుట్ల రాజు యాదవ్,యాదవ సంఘం అధ్యక్షుడు చీకుట్ల కొమురయ్య, ఉపాధ్యక్షులు పోతరవేణి సంపత్,పోతరవేణి కొమురవెల్లి, పోతరవేని ఒదయ్య,కొమురయ్య,ముత్యాల శ్రీనివాస్,మంతుర్తి రవి,ఐలయ్య, పోతరవేని రవి,చీకుట్ల లస్మయ్య, పడిపెల్లి సంతోష్,పులవేణి గణేష్, బైరి మల్లేశం,తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఘనంగా అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ భగత్‌నగర్ వార్షికోత్సవం

**సూర్య కరీంనగర్**

కరీంనగర్ వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ స్కూల్ ఆఫ్ జెన్ నెక్స్ట్ మైదానంలో అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ భగత్‌నగర్ శాఖ వార్షికోత్సవ వేడుకలు "కళాకృతి" పేరుతో ఘనంగా నిర్వహించారు. ఈ




కార్యక్రమానికి చొప్పదండి ఎమ్మెల్యే డా. మేడిపల్లి సత్యం, అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా. వి. నరేందర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వేడుకల ప్రారంభంలో సరస్వతి మాతకు పూజలు నిర్వహించి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని జీవితంలో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని సూచించారు. మొబైల్ ఫోన్లకు దూరంగా ఉండాలని తల్లిదండ్రులకు సూచించారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. వార్షిక పోటీల్లో



ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అతిథులు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అనాధలకు ఆసరాగా స్పందన అనాధ ఆశ్రమం...

**- వృద్ధురాలిని చేరదీసిన "స్పందన" మంచి కట్ల శ్రీనివాస్..**

**సూర్య రామడుగు**



బోయిన్పల్లి మండలం మల్లాపూర్ గ్రామానికి చెందిన సులోచన అనే వృద్ధురాలకు 70 నా అనేవారు ఎవరూ లేకపోవడంతో రామడుగు మండలం వెలిచాల గ్రామంలోని స్పందన నిర్వాహకులు మంచికట్ల శ్రీనివాస్ చేరదీసి వృద్ధాశ్రమంలో చేర్చారు. ఉండడానికి ఇల్లు కూడా లేక అక్క బిడ్డల దగ్గర బంధువుల దగ్గర జీవనాన్ని గడిపినప్పటికీ ఇప్పుడు ఆరోగ్యం సహకరించక ఆశ్రమానికి వచ్చింది.కరీంనగర్ జిల్లాతమ బంధువులు పెగడపల్లి మండలం ఐతుపల్లి లో ఉంటే అక్కడికి వెళ్ళగా ఇరుగుపొరుగువారు స్పందన ఆశ్రమం గురించి చెప్పగా ఇక్కడికి వచ్చింది.ఇలాంటి ఎంతోమంది అనాధలకు అభాగ్యులకు అండగా ఉంటున్న స్పందన అనాధ వృద్ధుల ఆశ్రమానికి మీరందరూ సహాయ సహకారాలు అందించాలని నిర్వాహకులు మంచికట్ల శ్రీనివాస్ కోరారు. వివరాలకు సంప్రదించండి. సెల్. 9440421366

## నామాపూర్‌లో వార్డు సభ్యుల ప్రమాణ స్వీకారం

**సూర్య పెగడపల్లి**



మండలంలోని రామాపూర్ గ్రామంలో సోమవారం గ్రామ పంచాయతీలో నూతనంగా ఎన్నికైన వార్డు సభ్యుల ప్రమాణ స్వీకారం, గ్రామ సర్పంచ్ చిర్రా రజిత రమణాకర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ సభ్యులు గుమ్మడి స్వప్న, పోతుగంటి అర్చన ఆడేపు శ్రీనివాస్, నాగుల రజిత, జాగిరి సంతోష్, బొజ్జలత,తో ప్రమాణ స్వీకారం చేయించారు. ప్రమాణం స్వీకారం చేసిన సభ్యులు తమ గ్రామ అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం భాగంగా పలువురు మహిళలకు శాలువాలతో సన్మానం చేశారు.

## ప్రజా పాలన విజయవంతం కోసం 5కె రన్

**సూర్య,రాయికల్**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం విజయవంతం చేయాలని కోరుతూ రాయికల్ మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో పట్టణంలో యువకులతో 5కె రన్ నిర్వహించారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ కట్కం రవీందర్ జెండా ఊపి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో పచ్చదనం పరిశుభ్రత పాటించేలా ప్రజలందరూ అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని తెలిపారు. అదనపు కూలీలను తీసుకొని ఒకటో వార్డులోని మురికి కాలువలను శుభ్రం చేసి,చెత్తా చెదారంను తొలగించారు.అలాగే వార్డులో ప్రజలకు పచ్చదనం పరిశుభ్రత పట్ల అవగా హన కల్పించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కీర్తి నాగరాజు, కౌన్సిలర్లు రాకేష్ నాయక్, పుర్రె శ్రీధర్,పల్లికొండ గంగాధర్, తోపారపు ప్రశాంతి పట్టణ వాకర్స్,మెప్మా ఆర్పీలు,అంగన్వాడి టీచర్లు,యువకులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ పాఠశాలలో పరీక్ష ప్యాడ్లు పంపిణీ

**సూర్య, సెంటినరీ కాలనీ**

కమాన్ పూర్ ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు విశ్వ తేజస్ ఎన్జిఓ వ్యవస్థాపక అధ్యక్షుడు బాదే రవితేజ, సభ్యులు నవీన్, దిలీప్, రాకేష్‌ల ఆధ్వర్యంలో పరీక్ష ప్యాడ్లు పంపిణీ చేయడం జరిగింది. దీనికి ముఖ్య అతిధిగా కమాన్ పూర్ గ్రామ సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్ హాజరై విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కమాన్ పూర్ ఏఎంసీ చైర్మన్ వైనాల రాజు, ఎస్వోటు జీఎం మాలోత్ రాముడు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పిన్ రెడ్డి కిషన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి సయ్యద్ ఇక్బాల్ అహ్మద్, పెద్దపల్లి జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ యూసుఫ్, లల్లూ, ఉప సర్పంచ్ రఫిక్ సోయిల్,వార్డు సభ్యులు పంజా సాయిరాం గౌడ్, తూటి రాజు, వెంకట్రావుపల్లి మాజీ ఎంపీటీసీ బత్తిని శీను, నవీన్, కమాన్ పూర్ ప్రభుత్వ పాఠశాల ఇంచార్జి ప్రధాన ఉపాధ్యాయాలు రజిని, వందన, భరత్ కుమార్, రమేష్, మల్లేశరావు, తదితరులు పాల్గొన్నారు.



## హెచ్ పి వి టీకా పై అవగాహన

**సూర్య - కథలాపూర్**



హ్యూమన్ పాపిలోమా వైరస్ తో (హెచ్ పి వి)వచ్చే క్యాన్సర్ నుండి బాలికలను ఎలా రక్షించాలి అనే దానిపై మండల వైద్యాధికారులు సిందూజ, రచనలు అవగాహన కల్పించారు. సోమవారం మండలంలోని రైతు వేదికలో గ్రామ పంచాయతీ వార్డు సభ్యుల ఒరియంటేషన్ శిక్షణా కార్యక్రమంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక హెల్త్ మిషన్ 100లో భాగంగా పాల్గొని మాట్లాడారు. ఈ నెల 12న కథలాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో, వచ్చే నెల ఏప్రిల్‌లో 4న అంబారీ పేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించు వైద్యారోగ్య శిబిరంలో 14 సంవత్సరాలు నిండిన బాలికలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ శంకర్, ఎంపివో రాజ శేఖర్,సిహెచ్ఓ వేణుగోపాల్, సుగుణ, హెచ్ఈఓ టి.శ్రీధర్, ఎఎన్ఎం శిరీష, ఆశాకార్యకర్తలు దివ్య, దేవిక పాల్గొన్నారు.

## బీర్పూర్ మండలంలో క్రీడా పాఠశాల ఎంపిక

**సూర్య బీర్పూర్**

జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలంలో క్రీడ పాఠశాలల్లో ప్రవేశం కోసం విద్యార్థుల సురక్షన్స్ నిర్వహిస్తున్నట్టు ఎంఈఓ నాగభూషణం తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రీడా పాఠశాల 2026-2027 సంవత్సరంలో ప్రవేశం కోసం సోమవారం రోజున జెడ్ పి హెచ్ ఎస్ బీర్పూర్ పాఠశాలలో నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ పోటీలలో పాల్గొనేవారు ముందుగా రిజిస్ట్రేషన్ చేసుకున్న విద్యార్థిని విద్యార్థులు 3వ తరగతి చదువుతు ఉండాలి. సెప్టెంబర్ 2027,ఆగస్టు 31 తేదీ 2018 మధ్య జన్మించి ఉండాలి అని తెలిపారు. పోటీలో పాల్గొనే వారు 30 మీటర్లు స్ప్రింట్,ఫ్లెక్సిబిలిటి టెస్టు, స్టాండింగ్ బ్రడ్జంప్,సెటిల్ రన్,వర్టికల్ జంప్ ఎస్త్ర. మెడిసిన్ బాల్త్రో, 800 మీటర్లు పరుగు, హైట్ వెయిట్‌లలో పోటీలు నిర్వహించి ఎంపిక నిర్వహించబడినది తెలిపారు. పాల్గొనేవారు వారి వెంట తీసుకురావలసిన పత్రాలు: ఆన్లైన్ చేసిన కాపీలు ఆధార్ కార్డ్,పాఠశాల స్టడీసర్టిఫికెట్,జనన ధృ వీకరణ పత్రం,3వ తరగతి ప్రోగ్రెస్ రిపోర్ట్,కుల ధృవీకరణ పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు 5 తీసుకొని రావాలని తెలిపారు. ఈ పోటీల గురించి పూర్తి వివరములకు లక్ష్మణ్ పిడి-9866991606, మంజుల ధరణి పిడి-95733 85169లను సంప్రదించవలసిందిగా సూచించారు.

## వెధిరలో రోడ్డు ప్రమాదం

**- బస్సు టీవీఎస్ ఎక్సెల్ డీ - ప్రయాణికునికి తీవ్ర గాయాలు**

**సూర్య రామడుగు**

రామడుగు మండలం వెదిర గ్రామంలో కరీంనగర్ జగిత్యాల ప్రధాన రహదారి వసుధ ఫంక్షన్ హాల్ ముందు సోమవారం రాత్రి ఆర్టీసీకి చెందిన ఓ ఎలక్ట్రికల్ బస్సు నిజామాబాద్ నుండి కరీంనగర్ వైపు వెళుతుంది. ఈ క్రమంలో కరీంనగర్ నుండి గంగాధర వైపు బోయినపల్లి మండలం తడగొండ గ్రామానికి చెందిన ఓ వ్యక్తి టీవీఎస్ ఎక్సెల్ బండిపై వెళుతున్నాడు. ఈ క్రమంలో బస్సు టీవీఎస్ ఎక్సెల్ రెండు ఢీకొనగా బండిపై ప్రయాణిస్తున్న ప్రయాణికునికి తీవ్ర గాయాలై కాలు విరిగినట్లు తెలిసింది. బోయినపల్లి మండలం తడగొండ గ్రామానికి చెందిన వ్యక్తి అని తెలిసింది. ప్రమాదానికి గురైన వ్యక్తి బోయిన్పల్లి మండలం తడగొండ గ్రామానికి చెందిన వారుగా తెలిసింది

## నీటి ఎద్దడి నివారణకు బోర్ వెల్ కు మోటర్ల ఏర్పాటు

**- సర్పంచ్ పల్లె ప్రతిమపివీరావు**

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం రత్నాపూర్ గ్రామంలోని పల్లె మీద నీటి ఎద్దడి నివారణకు నూతన బోర్ మోటార్‌లను సోమవారం సర్పంచ్ పల్లె ప్రతిమ పివిరావు ప్రారంభించారు.ఈ ప్రాంతంలో నీటి ఎద్దడి ఉందని గ్రామస్తుల అభ్యర్థన మేరకు నూతన మోటార్‌ను ఏర్పాటు చేసినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ భాద్రపు ప్రవళిక-ప్రశాంత్, సెక్రటరీ గంగుల సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## పారిశుధ్యంకు ప్రాధాన్యత

**- సర్పంచ్ పల్లె ప్రతిమపివీరావు**

**సూర్య, సెంటినరీ కాలనీ**



గ్రామంలో పారిశుధ్యంకు ప్రాధాన్యత ఇస్తున్నామని సర్పంచ్ పల్లె ప్రతిమ పివీరావు అన్నారు. రామగిరి మండలం రత్నాపూర్ గ్రామంలో పల్లె మీద మురికి కాలువలలో డీ-షీల్టింగ్ పనులను పరిశీలించడం జరిగింది. గత కొన్ని రోజులుగా గ్రామంలో మురికి కాలువలో డీ-షీల్టింగ్ పనులు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ భాద్రపు ప్రవళిక-ప్రశాంత్, సెక్రటరీ గంగుల సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

